
నాగమల్లికలు



# నాగమల్లికలు

(తరుణ మాసపత్రిక సీరియల్ నవల)

రచన :
మాదిరెడ్డి సులోచన

ప్రథమ ముద్రణ :
సెప్టెంబర్ '73

ప్రచురణ :
నవభారత్ బుక్ హౌస్
ఏలూరు రోడ్డు - విజయవాడ-2.

శ్రీకృష్ణా ప్రింటింగు వర్క్సు,
విజయవాడ-2



నవభారత్ బుక్ హౌస్
ఏలూరు రోడ్డు • విజయవాడ-2

వెల అయిదు రూపాయలు

# నాగమల్లికలు

ఉషస్సు ముదిరింది. వెలుతురు విశ్వమంతటా వ్యాపించినా, పదమూడో వీధిలో పదకొండవ యింటిలో, మేడపై గదిలో మాత్రం వ్యాపించనట్లు ఉంది. డిసెంబరు చలికి తట్టుకోలేక దుప్పటి దానిపై బ్లాంకెట్లు కప్పుకుని నిదురబోతున్నారు, నాగార్జునసాగర్ లో ఇంజనీరుగా పనిచేసే ఎస్.ఎస్. రావుగారి ప్రియ తనయులు.

ఎస్. ఎస్. రావుగారి పూర్తి పేరు సోల సన్యాసిరావు. అతనికి తన తల్లిదండ్రులంటే విపరీతమైన కోపం. ఇంటిపేరు ఎలాగైనా చావనీ. తన పేరయినా చక్కనిది చూడకూడదూ? ఆ రోజులలో సునిల్ దత్తులు, మనోజ్ కుమార్లు లేకపోయినా, సురేంద్ర, చంద్రమోహన్, అశోక్ కుమార్లుండేవారే. ఇక ఏం చెయ్యలేక ఎస్. ఎస్. రావు అని మార్చుకున్నాడు.

అందుకే తన ప్రియ పుత్రికలకు ఏరి, కోరి అందమైన పేర్లు పెట్టుకున్నాడు. పెద్దమ్మాయి పేరు రజని, రెండో అమ్మాయి పేరు సాధన. వారిద్దరి మధ్యవాడు కిశోర్ కుమార్. వారు ముగ్గురు—తండ్రి కష్టపడి, (ఎవడు తృణము పణ

మిచ్చినా వద్దనకుండా) నిర్మించిన మేడ పై భాగంలో ఉండి చదువుతున్నారు. వారికి సేవలు చేయుటకో విధవ మేనత్త కూతుర్ని సంపాదించారు ఎస్. ఎస్. రావుగారు. ఆమె పేరు సుందరమ్మ. నిజంగా సార్థక నామధేయురాలు. ఆమెకో పద్నాలుగుఏళ్ళ కూతురుంది. ఆ అమ్మాయి నాగరత్నంకూడా ఎస్.ఎస్. రావుగారి పోషణలోనే ఉంది. నైవేద్యం లేనిదే ఆ భగవంతుడు కూడా పలుకడుకదా. ఎస్.ఎస్. రావుగారి ఉదారతకు ఏవో రంగులు పూస్తారు లోకులు. సుందరమ్మ లేచి కాఫీ కాచింది. అయిదోసారి హైదరాబాద్ సిస్టర్స్ తలుపులు తట్టింది. జవాబు రాలేదు.

"ఏం పిల్లలో దేముడా? అర్థరాత్రివరకు వికవికలు పకపకలూ. ఇప్పుడు సూర్యుడు నడినెత్తికి వచ్చినా లేవరు. ఈ ఆదివారం నా చావుకు వచ్చినట్టుందిరా తండ్రీ. అమ్మాయ్ రజనీ.... సాధనా!" పిలిచింది.

"ఏమిటమ్మా గావుకేకలు. వారికి మెలుకువ వచ్చినప్పుడు లేస్తారు. కాఫీ వెచ్చబెట్టి త్రాగొచ్చులే" నాగరత్నం విసుక్కుంది.

"బోడి ఎస్. ఎస్.సి. చదువుకే ఇంత మిడిసిపాటయితే బాగానే ఉద్ధరిస్తావు" గొణుక్కుంటూ వెళ్ళింది సుందరమ్మ.

"ఓయ్ రత్నా! రత్నా ఇలారా నీకో తమాషా చూపిస్తాను" కిశోర్ వరండాలోంచి అరిచాడు.

"ఏమిటో అది...." విసుక్కుంటూ వరండాలోకి వెళ్ళింది. ఇస్త్రీ బల్లపైనుండి, చుక్కల ఆర్లిన్ చీర మడ పెడుతున్నాడు.



"ఏమిటయ్యా బాబూ నీ తమాషా?"

"ఇదిగో ఈచీర చూడు ఎంత బాగా మడతవచ్చింది. ఒక్క ముడుత లేదు" తన్మయత్వముతో దానివంక చూచాడు. విశ్వకవి తనకొచ్చిన బహుమతులవంక కూడా అలా చూచి ఉండడు.

"సిగ్గులేకపోతేసరి, చీరలు ఇస్త్రీ చేస్తావు!" అసహ్యంగా చూచింది.

"మరేం చెయ్యాలి? అక్కయ్యా, సాధనా మ్యాటినీకి వెళ్తారట కదా"

"వారి వెనకాల నువ్వూ వెళ్ళు. గాజులు వేయిస్తాను, నా పరికిణీ కట్టుకో ఏం?" అంది వెటకారంగా.

"ఇస్త్రీ చేసేవారంతా పరికిణీలు కట్టుకుంటారా? స్టార్ లాండ్రీలో డ్రెస్ చేసేవారంతా మొగవారే తెల్సిందా?"

"ఆ తెల్సింది. అక్కా, చెల్లెలు చెప్పిన పనులు చేస్తే చాకలి కొట్టు పెట్టుకోవడానికికూడా పనికిరావులే."

"నీదంతా చాదస్తం" అతనికి ఎక్కడలేని విసుగు వచ్చింది. తన పనితనాన్ని మెచ్చుకుంటుందని పిలిస్తే వంకలు పెట్టి, తననే దెప్పుతుంది. "అసలు రత్నకేం తెలియదు" అనుకున్నాడు. కిశోర్‌కు పద్దెనిమిది దాటుతున్నా పసి లక్షణాలు వదలలేదు. తెలివిలేని వాడందామా, క్లాసులో ఫస్టుమార్కులు వస్తాయి. ఇంజనీర్లంటే బోలెడు ఆరాధన. అతని తాతలెప్పుడో నెల్లూరు నివాసులట. నెల్లూరు వారు ఎవరు కన్పించినా, దేవుడు కన్పించినంత సరదా. తన పనిని మెచ్చిన వారికినిలువు దోపిడి ఇమ్మన్నా ఇస్తాడు. ఏకధాటిగా ఉపన్యాసం ఇచ్చేవారు

కన్ని స్తోత్రాలు, కళ్ళు వెళ్ళబెట్టి వింటాడు. ఇతర మతాలను తిట్టుతూ హిందూమతాన్ని పొగడేవారంటే చచ్చే యిష్టం. అతని తల్లంటే అతనికి అమితమైన భక్తి. తండ్రిని అనుకరించే కంటే ఆమెనే అనుకరిస్తాడు. అందుకే అతనికి కొన్ని ఆడంగి మాటలు చేష్టలూ అబ్బాయి.

అపురూపంగా ఆ చీరను ప్రక్క టేబుల్ మీద పెట్టి, మరో చీర తీసుకున్నాడు. తనకు శక్తే ఉంటే భస్మంచేయాలన్నంత కోపం వచ్చింది రత్నకు. విసురుగా అక్కడి నుండి లేచి వెళ్ళిపోయింది.

"రత్నమ్మా....ఓయ్....నా పేస్టు బ్రష్ ఇవ్వవే...." సాధన నైట్ గౌను సవరించుకుంటూ వచ్చింది.

"మారాణీ! ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్! చెలికత్తెలు యెవరూ లేరు. ఈ దారి బాత్‌రూమ్‌కేసి తిన్నగా వెడుతుంది" రత్న చేయి బారుగా చాపింది.

"షటప్!" అక్కడే స్టూలుమీద కూర్చుంది. "ఒరేయ్ అన్నయ్యా! కాస్త ఇలా రారా!" రాగం తీసింది సాధన. కిషోర్ పేస్టు, బ్రష్షు, చెంబుతో నీళ్ళు తెచ్చాడు. చెల్లెలి ముందు పెట్టాడు.

"ఆ చేత్తోనే పళ్ళు తోమరాదూ. బేసిన్ పట్టరాదూ."

"ఏయ్ రత్నం! నీకు పొగరుగా ఉందేమిటి! వాడు నా అన్న. అపురూపంగా చూచుకుంటే నీకేం?"

"ఆఁ యబ్బ అపురూపమట. ఆడంగి ముత్తయ్య...." వంకరగా నవ్వింది రత్నం.



"పిన్నీ! రత్న చూడు"

"దాంతో చస్తున్నాను నాయనా. ఆమహారాజుతో పోయినా పీడాపోను. రాకాసి పిల్ల" సుందరమ్మ బుడిబుడి దీర్ఘం వినిపించింది.

"ఏమిటి పిన్నీ! అలా అనకు. నాకు కంటనీరు వస్తుంది" కిషోర్ అమాయకంగా అన్నాడు.

"అయ్యోపాపం. ఇందరుమాలు" అక్కడే తాడుమీద ఆరవేసిన రుమాలు అందించింది రత్న. కిషోర్ బుగ్గలు నొక్కుకున్నాడు.

"ఛ. ఆ చేతులు తియ్యి." అసహ్యంగా చూచి, తలుపు చప్పుడయితే వెళ్ళి తలుపు తీసింది. ఎస్. ఎస్. రావు నిలబడి వున్నాడు.

"మీరా పెద్ద నాన్నా రండి." అతను వచ్చాడు.

"అంతా కులాసేనా?" అందరిని ఒకమారు చూచి వంటయింటి వైపు కదిలాడు.

"సుందరం! అంతా బావున్నారా? పిల్లలు యెలా చదువుతున్నారు?"

"బాగోకేం? రెండుపూట్లా తిండీ, ఇష్టమైనన్ని పూటలు కాఫీలు త్రాగుతూ, వారానికి నాల్గు సినిమాలు చూస్తూ చక్కగా వున్నారు. జ్యేష్ఠ పుత్రిక శయనమందిరము వదిలి రానేలేదు" కోపంగా చెప్పబోయి సుతారంగా నవ్వింది.

"అంతేకదా! నీకు తెలియదు సుందరం. ఆదివారం యెంత స్వతంత్రంగా గడిపే దినమో. హోటలువాడు టిఫిన్

పెట్టకని భయంతో లేచేవారము. లేకపోతే పన్నెండు అయినా ముసుగులు తొలగేవా?"

"ఆ ముక్కే పిల్లలకు చెప్పండి బాగుపడిపోతారు" నవ్వుతూ కాఫీ అందించింది.

"సుందరం! నీచేతి కాఫీ దేవతలు రుచి చూడలేదు. చూస్తే అమృతం వదిలి కాఫీకై ఏడేడు సముద్రాలు మధించేవారు సుమా?"

"అక్కయ్య ఎలా ఉంది?"

"విశేషంగా ఉంది. లక్ష్మీపూజతో పాటు నాకు చీవాట్ల పూజచేస్తూ" కాఫీగ్లాసు క్రింద పెట్టి, కూతుర్ల శయనాగారం ప్రవేశించాడు. రజని నిద్రోతుంది.

"అమ్మడూ! రజనీ...." తట్టి లేపాడు.

"మీరా పాపా!" చిరునవ్వుతో లేచింది. గౌను సవరించుకుని త్వరగా బయటికి వెళ్ళింది. ముఖం కడగకుండా తండ్రితో మాట్లాడటం ఇష్టంలేదు. అందరూ కల్సి సరదాగా ఫలహారాలు చేశారు.

"కిషోర్! టిమిడ్ ఫెలో! ఎలా చదువుతున్నావురా?"

"బాగా చదువుతున్నాను నాన్నగారు."

"పి. యు. సి. అయితే, దేంట్లో చేరుతావురా? మెడిసనా? అగ్రికల్చర్ కాలేజీలోనా?"

"నాకేం తెలుసు నాన్నా?"

"పెద్దనాన్నా! హాయిగా ఓ హోటల్ పెట్టించు" రత్న కిసుక్కున నవ్వింది.



"ముది నాపసానిలా నిన్నవడు పిలిచాడే" సుందరమ్మ వురిమిచూచింది.

"అమ్మాయినెందుకు కసురుతావు! ఏరా యింకా ఆడంగి పనులు చేస్తునే ఉన్నావా?"

"అక్క, చెల్లి బట్టలు మడత వేస్తె తప్పా నాన్నా?"

"ఛ. వెధవ! ఇదిగో రజనీ, సాధనా! వాడిని మీరే పాడుచేస్తున్నారు."

"షేమ్! పాపా! వాడేం చిన్నకుర్రాడా! అలా అంటే నేను హాస్టల్లో ఉంటాను" గారాలు పోయింది సాధన.

"మరేమిటమ్మా. అన్నయ్యతో అలాంటి పనులు చేయించవచ్చా!" మందలింపుగా చూచాడు. ఇంతలో రజని స్నేహితురాండ్రు రావటముతో ఆయన బయటికి వెళ్ళిపోయారు. వాళ్ళిద్దరూ రజనితో పాటు బి. ఎస్. సి. చదువుతున్నారు.

"హల్లో చంద్రా, నీరూ!" రజని చిరునవ్వుతో యెదురేగింది.

"హల్లో....ఇప్పుడేనా తమరు లేవటం?" నవ్వుతూ వచ్చింది చంద్ర. నీరజ ఆశ్చర్యంగా కిషోర్ వంక చూస్తుంది. అతను మళ్లా ఇస్త్రీ పెట్టెతో కుస్తీ పడుతున్నాడు.

"నీరూ రావే" రజని పిలిచింది.

"ఆఁ....ఆఁ వస్తున్నాను. యు ఆర్ లక్కీ."

"ఎందుకు?" రజని అడిగింది. చంద్ర కన్ను గీటింది. రజని చిన్న విషయమైనా విపరీతమైన బాధ పడుతుంది. తను

మాట్లాడించే రైటు. తన పంతమే నెగ్గాలి. తను చేసిన ప్రతి పనిని అందరూ మెచ్చుకోవాలి అనే స్వభావం గలది. విమర్శను యెదిరించే శక్తి అసలు లేదు. అయినా అపారమైన దయ, జాలి ఆమె సొత్తు. అందుకే అందరూ దూరంపోయినా చంద్ర, నీరద దగ్గరగా వచ్చారు.

"ఏం లేదబ్బా! పదిదాకా పడుకోవచ్చు. మా అమ్మ కోడితో పాటు కూతలు పెడుతుంది."

"అలాగా!" నవ్వింది. "ఈరోజు 'ఆరాధన' ఉంది వెడదామా?" రజని ప్రస్తావించింది.

"నీ రికార్డు తీసుకుందామని వచ్చానే. మొన్ననే చూచాను. నాన్నగారు అంగీకరించరు." చంద్ర చెప్పింది.

"అన్నీ వేషాలు. యెందుకు వద్దంటారు?"

"నీలాగే అందరూ అనుకోకబ్బా!" నీరద అడ్డు వచ్చింది.

"నాలాగే అందరూనూ. మీదంతా పోజులే" తీవ్రంగా ఖండించింది రజని.

"బావుంది పోజులెందుకు? సినిమా చూడడానికేం? తీపరమా! ఆరాధన చూడనబ్బా! ఆ హీరోను చూచి చూచి బోరు యెత్తింది" నీరద ముఖం చిట్లించింది.

"ఏమిటేమిటీ! మళ్ళీ అను. నా ఇరవై ఒక్కేడు జీవితంలో అతన్ని విమర్శించిన వారులేరు. నువ్వే పుట్టావు...."

"పోనిద్దూ. అసలు నీరదకేం తెలువదు. అది సరేగాని, సోమర్ సెట్ మామ్ కథలు చదివావా. చాలా బావున్నాయి."



"ఆవిడ కథలంటే నాకసలు గిట్టవు" రజని ముఖం చిట్లించింది.

"ఛ, ఆవిడెవరే. అతను మొగాడయితేను. మన టెక్స్టు బుక్కులో కూడా అతను రాసిన వ్యాసముంది." చంద్ర తెల్లబోయింది.

"అతను వేరే. 'ఆల్ఫా ఆఫ్ ప్లో'..."

"అదతని పెన్ నేమంటారే"

"యెవరే అనేది, నాకు బాగా తెలుసు. సోమర్ సెట్ మామ్ స్త్రీ. ఆమె యెక్కువ చైనాలో పెరిగింది."

"ఆవిడ పరల్ బక్ తల్లీ" నీరద అన్నది.

"నీ ముఖం ఊరుకో" రజని కసిరింది.

"అవును. మా టీచరు చెప్పినట్టు గుర్తు. మామ్ ఆడమ్మాయే" సాధన అన్నది. నీరద ఏమో అనబోయింది. చంద్ర తలాడించింది.

"అయితే మ్యాటనీకి రావన్నమాట."

"నీరు రావచ్చు. నేను రానే. అమ్మ అసలే కోపంగా ఉంది, ఒక్కపని చెయ్యటం లేదని."

"అది అత్తవారింట్లో కీర్తి పొందాలని, ఇప్పటినుంచే తాపత్రయ పడుతుందే." నీరద అన్నది.

"మనమలాంటి తాపత్రయం ఏం పడం బాబూ. హాయిగా చదువుకున్నాం. ఉద్యోగం చేస్తాం."

"వంట.......?" యింకేదో అనబోయి ఆగిపోయింది చంద్ర.

"ఆగిపోయావేం? వంట అది యెవరు చేస్తారనా? పని వాళ్ళను పెట్టుకుంటాము. ఈ రోజులలో స్త్రీ పని చెయ్యటం చాలా అవసరము,"

"అవునులే. మా అక్క ఇంటర్ వరకు చదివింది. ఇంట్లో కూర్చుంది. పాపం బావ ఒక్కడూ యెంతో శ్రమ పడుతున్నాడు" నిట్టూర్చింది చంద్ర.

"అందుకే అంటాను స్త్రీకి ఉద్యోగం అవసరమని...."

"అక్కయ్యా! ప్రస్తుతము తమరు స్నానవాటిక ప్రవేశించడం చాలా అవసరం. ఆనక్క చల్లని నీరు భరించలేరు. మళ్లీ బాయిలర్ లో బొగ్గులు వెయ్యటానికి నీ అనుంగు సోదరుడు లేడు. మార్కెట్టుకు వెళ్ళాడు. అక్కడ నెల్లూరి జిల్లా వాడెవడు దొరికినా ఈ పూట ఇంటికిరాడు. నీ యిష్టం!" రత్న అనౌన్స్ చేసింది.

"అసలీ పిల్లది చాలా కల్లుబోతుతనము. ఎవరయినా కూర్చుని సరదాగ మాట్లాడితే చూడలేదు" విసుక్కుంటూ లేచింది.

"అయితే మేం వెళ్తామబ్బా...." నీరద లేచింది.

"కూర్చోండి అబ్బాయిగారూ. అమ్మ టీ చేస్తుంది" రత్న అడ్డు వచ్చింది.

"ఏమిటే నీ పొగరు...." ఎర్రగా చూచింది రజని.

"నాకీపొగరా! అక్కయ్యా అరగంటలో మామ్ అంతటి మొగాయన్ని ఆడదాన్ని చేసిన నీదా పొగరు! చాలెంజ్....మామ్ మొగాడు" గబగబా టేబిల్ మీదున్న ఓపుస్తకం తీసి అతని పరిచయం చూపింది.



"అయితే అప్పటినుండి వున్న మౌనవ్రతం అర్థంఇదా!" ఢీలాపడిపోయింది.

"సారీ!....నీరు, చంద్రా! ఈ మధ్య చాలా పుస్తకాలు చదివాను. తికమక పడ్డాను" గబ గబా బాత్ రూమ్ కేసి వెళ్ళింది. రత్న వచ్చే నవ్వు బిగబట్టుకుని వెళ్ళి టీ తెచ్చి పెట్టింది అందరికి.

"ఇంతోద్దబ్బా...." నీరద కప్పులవంక చూసింది.

"ఏం నాజూకో అబ్బా! ఒంటరిగా ఉంటే అలాంటి యెన్ని కప్పులు మాయం అవుతాయో!"

"రత్నా!....పిన్ని దీన్ని పిలువు" సాధన అరిచింది.

"వెళతానులే" రత్న వంటింటివైపు వెళ్ళిపోయింది.

"ఏమనుకోకండి" సాధన అక్క తరఫున క్షమార్పణ చెప్పింది. ఎస్. ఎస్. రావుగారు పిల్లలను సంతోషంగా సినిమాకి వెళ్ళడానికి అనుమతించారు. అందులో ఆయన స్వార్థం కూడా ఉంది.

రజని అంతా మాచింగ్ ....వేసుకుని వచ్చింది. సాధన అంతే. రత్న మామూలుగా తయారయింది.

"ఒసేయ్ రత్నా! ఆ పాత జార్జెట్టు చీర తప్పితే బట్టలే లేవుటే!" కసిరింది రజని.

"దీని కేం! చక్కగా ఉంటేను,"

"నీ ముఖంలా ఉంది. నా నైలెక్స చీర కట్టుకో."

"అక్కరలేదు."

"చూడు పిన్నీ. అక్కడ మాక్లాసుమేట్లు కన్పిస్తే ఏమంటారు?"

"అక్కయ్యా! నాకిలాగే ఫ్రీగా ఉంటుందే నీకు దండం పెడతాను. నీస్నేహితులకు పని పిల్లనని చెప్పు" అన్నది.

"ఛీ పాడుబుద్ధి"

"పెద్దది అంతగా చెబుతుంటే నీకేం పొయ్యేకాలమే." తల్లి కసరటంతో రత్న బట్టలు మార్చుకోక తప్పలేదు. అందరు హాలు చేరారు. రజని, సాధన తమ అలంకారము, అందరితో పోల్చుకుని తృప్తి పడుతున్నారు. "హల్లో నాగరత్నం!" రత్న ఉలికిపడి తన ఆలోచనలు ప్రక్కకు పెట్టి, తలెత్తింది. యెదురుగా లెక్కల మాస్టారు శ్రీసాయి నిల్చున్నారు.

"మీరా! సినిమాకు వచ్చారా?"

"అవును. ఇంకా బాగా చదువుతున్నావనుకుంటే సినిమా కొచ్చేవా?" అతను ఆమెను ఏడ్పించాలని అన్నాడు. అందరిది ఒకదారయితే, ఆమె ఒక్కర్తిది ఒక దారి. ఎప్పుడు ఏదో చదువుతూ ఉంటుంది.

"ఏదో రిలాక్సేషన్ కోసం" నవ్వింది. అతను నవ్వి వెళ్ళిపోయాడు.

"యెవరే అతను?" రజని అనుమానంగా చూచింది.

"మా మాథ్స్ టీచరక్కా" అన్నది క్లుప్తంగా.

"అంత చనువేమిటే! అసలు మొగాళ్ళతో మాట్లాడటమంటే నాకు గిట్టదు."

"నేను మాట్లాడానా! అతను విష్ చేస్తే నేను చేశాను. తప్పా?"



"తప్పో, ఒప్పో నాకు తెలియదు. అంత చనువు కూడదు" అన్నది కఠినంగా, తరువాత పరీక్షగా చూచింది.

"ఊ....ప్రతిది నేను చెప్పాల్సిందే. ఆ గాజులు తప్ప వేరే ఏం దొరకలేదా?" తీవ్రంగా అడిగింది.

"నాకివే బావున్నాయి" మొండిగా జవాబు యిచ్చింది. సినిమాచూస్తున్నా రత్న మనసు యెటో తిరుగుతోంది. కళ్ళు మూసుకుని వెనక్కు వాలిపోయింది.

"తీసుకోవే ఈ డ్రింకు...." సాధన మోచేత్తో పొడవటంతో కళ్ళు విప్పి తీసుకుంది.

"హీరో యాక్టింగ్ మార్వలెస్‌గా లేదూ?"

"అవును" అన్నది. ఆమె సినిమా చూస్తేగా. ఇంటికి వచ్చారు సినిమా పూర్తి అయ్యాక. అందరు ఉత్సాహంగా వుంటే రత్న యెందుకో గంభీరంగావుంది.

అర్ధరాత్రి మెలకువ వచ్చింది. తనొంటరిగా ఉండడం చూచి యెక్కడలేని చికాకు వేసిందామెకు. దిండులో తల దూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది. అరణ్య రోదనలా అయిందామె పని. తను యెందుకు పుట్టింది? తన ఉనికికి సంతోషపడేవారెవరు? యెన్నో అర్థంలేని ప్రశ్నలు ఆమెను వేధించసాగాయి.

## 2

తలుపులు దబ, దబా బాదుతున్నారు. యెవరయి వుంటారబ్బా అనుకున్నాడు రంగారావు. చేతిలో పుస్తకం కింద పెట్టి లేచాడు. తలుపు తీశాడు. యెదురుగా యెవరో అపరిచితుడు నిలబడి వున్నాడు.

"చక్రపాణి ఇల్లు యిదేనాండి?"

"మూడో తలుపు తట్టండి వున్నాడో. లేడో?"

"తప్పకుండా వుండి వుంటారు. నన్ను రమ్మన్నారండీ"

"అలాగా...." అన్నాడు రంగారావు. అతని భ్రుకుటి ముడిపడింది. ఆగంతకుడు చక్రపాణి యింటికి తాళం చూచి బయటకు వచ్చాడు. రంగారావుకు జాలేసింది.

"ఈ సమయంలో అతను పనికి వెళ్తాడు. బహుశ మరచిపోయి చెప్పివుంటాడు లెండి. వుదయము ఏడింటి లోపల వస్తేనే అతను మీకు దొరికేది. అసలు ఏం పనో తెలుసుకోవచ్చా?"

"రహస్యమేం లేదండి. మా అబ్బాయికి పరీక్షఫీజు కట్టాలి. డబ్బు అందలేదు. మొన్న కాలేజీకి వెడితే డేట్ అయిపోయిందన్నారు. దేవుడికిమల్లే చక్రపాణిగారు కన్పించారు. ప్రిన్సిపాల్ తనకు తెలిసిన వారట. వారితో చెప్పి ఫీజు కట్టిస్తానన్నారు" అన్నాడు.

"తమరేం పని చేస్తారు?"

"జిల్లా పరిషత్తు ఆఫీసులో యు. డి. సి. నండీ" వినయంగా చెప్పాడు. రంగారావు ముఖాన చిరునవ్వు వెలిసింది.



"డేట్ ఎక్స్పైర్ అయ్యాక కట్టడానికి వీలుంటుందో లేదో. అయినా ఆలస్యం అయిందనే నా అనుమానం?"

"అది నిజమేనండీ. రాబడి తక్కువ. ఖర్చులుయెక్కువ నలుగురు పిల్లలు. ఇల్లాలు రోగాలతో తీసుకుంటుంది పోయిన సంవత్సరం చెల్లెలు పెళ్ళికి చేసిన అప్పు అలాగే వుంది. ఏమిటో ఈ జీవితాలు."

"అయితే కూర్చోండి! తనగదిలోకి ఆహ్వానించాడు రంగారావు. ఇక్కడ రంగారావు, అతని స్నేహితుడు చక్రపాణిని గూర్చి చెప్పాలి. చక్రపాణి ఎమ్.ఎస్.సి. రాయల్ క్లాసులో పాసయి వుపన్యాసకుడుగా వుండ అనర్హుడని తేల్చినాక, హైయ్యరు సెకండరీ స్కూల్ లో పని చేస్తున్నాడు. అతను పనిచేసే బడి జిల్లాపరిషత్ వారి ఆధీనంలో వుంది. గిరీశం పరంపర. రంగారావు విశాఖపట్నంలో ఎల్.ఇ.ఎమ్ పూర్తి చేసి హైద్రాబాద్‌లో వుద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగం దొరికినంత సులభంగా ఇల్లు దొరుకుతుందా! ఇంటికోసమైనా పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్న తరుణంలో చక్రపాణితో పరిచయం జరిగింది. చక్రపాణికి రావు ప్రాబ్లమ్ అంత పెద్దదిగా కన్పించలేదు.

"రేపు వుదయము నాగదికిరా. ఇంటాయనతో నువ్వేం మాట్లాడకు. నేను అంతా సెటిల్ చేస్తాను." తన అడ్రసు ఇచ్చాడు చక్రపాణి. గది వెతుక్కుంటూ చిలకలగూడ వెళ్ళాడు రావు. చక్రపాణి అయిదడుగుల మూడంగుళాల విగ్రహం. నలుపు తెలుపు కాని రంగు. చిన్నకళ్ళు. చిత్తయిన జుట్టు. అదో తరహాగా ఉంటాడు.

"రావోయ్ రావు....రా" అని సరాసరి ఇంటియజమాని దగ్గరకు తీసుకు వెళ్ళాడు. రంగారావు నమస్కరించాడు. అతను చేతులు జోడించాడు.

"ఇతను నా స్నేహితుడు రావు....వీరు మా యింటి యజమాని, వీర్ని గూర్చి ఏం చెప్పినా ముఖస్తుతి అవుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ధర్మరాజు. రావుకూడా చాలా మంచి వాడండీ, అతనికి నా స్థితే పాపం" సిగ్గుపడుతూ చెప్పాడు.

"అలాగా....ఎన్నోమాసం బాబూ మీ ఆవిడకి?"

"అయిదులెండి. అతను తెగ సిగ్గుపడతాడు. మరో ఆరు మాసాలయినా పడతాయి. ఆవిడవచ్చేవరకు, ఇక్కడే మన రెండు గదులలో ఉంటాడు. ఆవిడ వచ్చాకనైనా ఇల్లు సరిపోతుంది. అద్దె అవన్నీ చెప్పాను."

"సరే, అతనికి ఇల్లు ఇష్టమైతే చేరమను." ఇంటాయన తాళాలు తెచ్చి యిచ్చాడు. ఇల్లు అనేకంటే సత్రం అంటే బావుంటుంది. చుట్టూగదులు మధ్య ఖాళీస్థలం ఉంది. ఒకే గది ముందు పంచ. పంచలో మరో మనిషి తేలికగా పట్టే గది. నలభై రూపాయలకు దొరకటం అదృష్టమేకాని రంగారావుకు మాత్రం ఏదో నాటకం చూచినట్టుంది.

"చక్రపాణిగారూ!"

"గారెలు, బూరెలు తరువాత. గది చూద్దాం రండి" రావు మాటలు మధ్యలోనే త్రుంచివేసి, ముందుకు సాగాడు.

అచ్చు చక్రపాణి వాటాలాంటిదే. చూడాల్సిన అవసరం ఏం లేదు.



"చూడండి. మా ఆడవారు వచ్చేసరికి బాత్ రూమ్ వేరుగా కట్టించాలి. ఊర్కే కాదనుకోండి అద్దె పెంచండి" ఇంటాయనతో చెప్పాడు. అడ్వాన్సు యిచ్చి చక్రపాణి గది లోకి వచ్చి తలుపులు మూశాడు రావు.

"యెంతపని చేశారండీ...."

"అంతపని చెయ్యకపోతే నీకూ నాకు గదులు దొరకవు. అక్కడికి పెళ్ళాలున్నవారు బహు సౌఖ్యాలు, ప్రవరాఖ్యులయినట్టు. ప్రపంచం ఉంది. చూశావూ....పాడుదిరా బాబూ. అలా చూస్తావేం సత్యహరిశ్చంద్రుడి పరంపరా?" చక్రపాణి ఏకధాటిగా అంటుంటే రావు కూజా మూతికేసుకోవటం తప్పితే ఏం చెయ్యలేక పోయాడు.

"నాకు పెళ్ళి కాందే."

"అయ్యో అమాయకుడా, నాకుమాత్రం అయిందా?"

"మరెలా?"

"నువ్వూరుకో. మన సౌందర్యవతులు, దేవతా స్త్రీలయిన పెళ్ళాల ఆరా అడిగితే నేను జవాబు చెబుతాను." చక్రపాణి భరోసాపైన రావు ఆ ఇంట్లో చేరాడు. చేరాక అతనిగురించి చాలా విషయాలు తెలుసుకున్నాడు. అద్దె ప్రతి నెలా ఫస్టుకు ముడుతుందనేమో, యజమాని వీళ్ళ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రశ్నలు యెన్నడూ వెయ్యలేదు.

"మళ్ళీ వస్తానండీ" ఆగంతకుడి మాటలతో తన ఆలోచనలు కట్టిపెట్టి ఈ లోకంలోకి వచ్చాడు.

"ఆ....అలాగే అతను ట్యూషన్లు పూర్తి చేసుకుని ఏ అర్థరాత్రికో వస్తాడు"

వచ్చినాయన వెళ్ళిపోయాడు. రావు కారియర్ విప్పి భోజనము చేసి మళ్ళీ చదువుతున్న పుస్తకం తీశాడు. పది గంటల ప్రాంతములో బయట సైకిల్ అలికిడి అయింది. చక్రపాణే అని తెలిశాక తలుపులు తీశాడు రావు.

"ఏరా! ఈరోజు మేలుకునే వున్నావు?"

"ఏదో చదువుతున్నాను" అన్నాడు. అతని వెనకాలే గదిలోకి నడిచాడు. అతను బట్టలు మారుస్తుంటే మంచము పైన కూర్చున్నాడు.

"ఒరేయ్ చక్రీ! ఎందుకురా లేనిపోని లంపటాలు నెత్తిన వేసుకుంటావు? నీకు ఏ కాలేజి ప్రిన్సిపాల్ తెలుసురా?"

"తెలుసు అని నేను ఎప్పుడన్నానురా బాబూ!"

"అబద్ధాలకు తోడు మతిమరుపు. జిల్లా పరిషత్తు ఆఫీసుకు వెళ్ళావా లేదా?"

"వెళ్ళాను. అక్కడికి ఆడుకోవటానికేం వెళ్ళలేదు. నా అరియర్స్ రావాలి. బిల్ ఫార్వర్డ్ చేయించాల్సి వెళ్ళాను"

"యు.డి.సి. తో ఏం కోశావు."

"వాడేం సొరకాయలు, వంకాయలు పెట్టుకోలేదురా కొయ్యటానికి?"



"ఛ. వాడికి ఏం చెప్పావు. డేట్ అయిపోయినా ఫీజు కట్టిస్తానని చెప్పలేదా?" చక్రపాణి కళ్ళు చికిలించి బుర్ర గోక్కున్నాడు.

"అతను వచ్చాడేమిటి?"

"ఆఁ ఆశతో....ఎంత ఆశతో వచ్చాడు."

"రేపు నేను మాట్లాడుతానులే!" అంతే చక్రపాణి పంపుదగ్గరకు వెళ్ళాడు.

మర్నాడుదయమే బ్రష్షు తీసుకుని వెడుతున్నాడు రావు. చక్రపాణి గదిలోనుండి మాటలు వినిపిస్తున్నాయి.

"నామాట నమ్మండి. నేను ఎవరితోను చెప్పలేదు."

"సీతాపతిగారూ! మీకు దురుద్దేశం ఉండికాదు. ఏదో చిన్న విషయమన్నట్టు చెప్పారు. నాస్నేహితుడితో చెప్పినట్టు, ఎందరితో చెప్పారో! రాత్రి నేను ఇంటికి వచ్చేసరికి, ఇంటిముందు పెద్దక్యూ—ఫలానా సీతాపతికి సహాయము చేసినప్పుడు మాకు చెయ్యండంటూ—లేదుబాబో, నేను ఎవరి పిల్లాడికి ఫీజు కట్టిస్తానని మాటయివ్వలేదు అంటే వింటేనా? ఈ రోజు మీకు సహాయంచేస్తే రేపందరూ నాపీక పట్టుకుంటారు. నా స్నేహితుని తమ్ముడే ఉన్నాడు. అందుకే మీకు చెప్పాను ఎవరితో చెప్పొద్దని. ఇకనైనా రహస్యాలు ఎవరితో చెప్పొద్దు" అన్నాడు.

"మిమ్మల్ని నమ్ముకుని వచ్చాను."

"మీరు నాబిల్ విషయములో చూపినశ్రద్ధకు, ప్రతిగా

మీపని చేద్దామని నాకు ఆశగానే వుంది. కాని యెందరికో నిష్ఠూరం కావాలి చెప్పండి!"

పాపం మానవుడు మారు మాటాడక వెళ్ళిపోయాడు. రావుకు చెప్పలేనంత కోపం వచ్చింది. చక్రపాణిని ఏం చెయలేనని తెలుసు. పళ్ళు కొరుకుతూ కామన్ బాత్‌రూమ్‌వై వెళ్ళాడు.

రెండు రోజులు రావు ముభావంగా ఉన్నాడు. మూడ రోజు ఓ ఇరవై ఏళ్ళ అబ్బాయిని వెంటబెట్టుకుని వచ్చా పాణి.

"ఒరేయ్ రావూ! నలభై అద్దె అంటూ ఏడుస్తా నీ అద్దె తగ్గించనట్రా?"

"ఏం యింటాయనతో ఏమన్నా కోశావుట్రా?"

"ఒరేయ్! కోతలంటే తంతాను. ఆయనతో నాకే పనిరా. వెంకటరమణా! ఇలాంటి వెర్రిబాగుల స్నేహితు నిచ్చావేమయ్యా....పోనీలే అన్నీ మనమేలుకే జరుగుతాయి ఈ అబ్బాయి ఇంజనీరింగు థర్డియరు చదువుతున్నాడ హాస్టల్లో నిరంకుశత్వము భరించలేక వచ్చాడు. నా గదిలో కంటే, నీ గదిలో అయితే యెక్కువగా అతనికి మేలు జరు తుందని అంటున్నాను. అద్దె చెరిసగం భరించుకోవచ్చు...."

"మన రెండో వైపు పోర్షన్ ఖాళీగానే ఉందిగా...."

"ఆ విషయం నాకు తెలుసులే. నీకిష్టం లేదా చెప్పు ఆ అబ్బాయి బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు.



"ఆలోచిద్దాం" రావుకు ప్రతినెలా ఇంటికి డబ్బు పంపాల్సిన అవసరం వుంది.

"సరే. చూడవోయ్ గోపాల్, మావాడు ఆలోచించే లోపల నీవు సామాన్లు తెచ్చుకో. మావాడు నీ సామాన్లు మాత్రం బయట పడవేయడులే" మరో మాటకు అవకాశము ఇవ్వకనే వెళ్ళిపోయాడు పాణి. మర్నాడుదయమే, రిక్షాలో సామాను తీసుకొని దిగాడు గోపాల్. రావుకు పెద్ద అభ్యంతరమేమీ కన్పించలేదు. డబ్బు కల్సి వస్తుంటే చేదా? రెండు మూడు రోజులలోనే ఇద్దరి అభిప్రాయాలు ఏ ఒక్క విషయంలోను కలువవని తేలిపోయింది.

"ఈ కాఫీ కారంగా ఉందేం?"

"అరే! దాని రుచి మీకు తెలియదు. అల్లము, శొంఠి ఆరోగ్యానికి చాలా మంచివి. మా నాయనమ్మ పొడుము చేసి ఇచ్చింది. రోజూ చిటికెడు కాఫీలో వేస్తాను" గోపాల్ సంబరంగా చెప్పాడు.

"రోడ్డుమీద వెళ్ళే అమ్మాయిలను నాయనమ్మే చూడమందా?" అని అడగాలనుకుని నీళ్ళుమింగాడు. కారంగా ఉన్న కాఫి త్రాగుతుంటే వెక్కిళ్ళు వస్తున్నాయి.

"ఇదిగో గోపాల్, నీకోసము నువ్వు ప్రత్యేకంగా చేసుకో. నాకు పాలు వుంచెయి"

"అలాగేలెండి" అన్నాడు. మర్నాడు కాఫి కాచుకుందామని చూస్తె గ్లాసు అడుగు తేలింది. దానికి కారణం అడిగితే విలీనమైన పాలు మిగిలాయి. కోపంగా వెళ్ళి చక్రపాణితో చెప్పాడు.

"ఇప్పుడేం కొంప మునిగిందిరా! అతని తండ్రి ఈ చుట్టు ప్రక్కల ద్రాక్షతోటలన్నీ గుత్తాలు పట్టాడురా బాబూ. అ నికి అప్పిచ్చి చక్రం తిప్పేవాడు కోటీశ్వరుడు. ఎప్పుడైనా అవసరమైనా రావచ్చు?" చక్రపాణి వాదంలో రావుకు నిజ కన్పించక పోలేదు. ఓ వేడి నిట్టూర్పు వదిలి వెళ్ళిపోయాడు గోపాల్ తండ్రి కొంత జమీందార్ల మేనేజరు కూడాను.

"జి. పాల్ యెక్కడ?" ఓ యువకుడు గదిముంద నిల్చుని అడుగుతున్నాడు.

"పాల్ యెవరూ ఇక్కడ లేరండి! రావు సమాధాన చెబుతూ ఆ యువకుని వంక చూచాడు. పాతికేళ్ళుంటాయి క్రౌర్యంగా వున్న కళ్ళు, ఒత్తయిన జుట్టు ముఖాన పడుతుంది నిర్లక్ష్యంగా కన్పించాడు. ఖరీదయిన బట్టలే అయినా నలి ఉన్నాయి.

"ఓ మీరా శివరామ్‌గారూ, పాల్ యిక్కడేఉన్నాడు రండి కూర్చుందాం" చక్రపాణి బయటికి వచ్చి వినయంగా ఆహ్వానించాడు.

"అలా చూస్తావేంరా! వీరితండ్రిదగ్గరే మనగోపాల్ నాన్నగారు పనిచేసేది. సిటీకిదగ్గరే 'విడకుడ' అనే ఊరుందిగా ఆ ఊళ్ళో భూములన్నీ వీరివే" చక్రపాణి పరిచయం చేశా రావు చేతులు జోడించాడు. అందరూ చక్రపాణి గదిలో కూర్చున్నారు. శివరామ్ సిగరెట్టు వెలిగించాడు. వీరికే,విడకు దొరలని పేరు అనుకున్నాడు రావు. నిర్లక్ష్యంగా అగ్గిపు దూరం గిరాటు వేశాడు.



"పాల్ యెప్పుడు వస్తాడంటారు?"

"ఇప్పుడో, ఇంకాసేపటికో వచ్చేస్తాడు కాఫీ....టీ!"

"ఆ కషాయాలు యెవరికి కావాలయ్యా...." అతను నిర్లక్ష్యంగా నవ్వాడు.

"పాల్ సూట్ కేసులో ఏమన్నావుందేమో చూస్తాను" చక్రపాణి రావుగదిలోకి వెళ్ళాడు. పాలంటే యెవరో అప్పుడర్థం అయింది రావుకి. అతనికి ఆశ్చర్యం వేసిన మరో సంఘటన ఈగిల్ బ్రాండ్ బీర్ పట్టుకుని వచ్చాడు చక్రపాణి.

"ఇదెక్కడిదిరా?"

"ఇక్కడిదే....మావాడు వర్తి నాసికంఅండి. అడుక్కుతినే మంచితనం బోలెడుంది" మూత తీసి గ్లాసులలోకి ఒంపాడు.

"ఏరా తీసుకుంటావా?"

"వద్దు...."

"బీర్‌ను వద్దనే మానవులుంటారని ఈనాడే తెల్సింది." శివరామ్ పకా, పకా నవ్వాడు.

"మదిరా, మదవతి నిషిద్ధం. ప్రాతివ్రత్యం, శీలం అంటూ భారతీయులు పాడయి పోతున్నారు, ఏనీ హౌ గోపాల్ ఉషారయిన కుర్రాడు" శివరామ్ మాట పూర్తి అవకముందే గోపాల్ వచ్చాడు.

"నమస్కారం....ఇల్లు తెలుసుకు వచ్చాను."

"గుడ్"

"చాలా గడుసురకం అంట."

"అన్నీ వదులుతాయి మనల్ని చూస్తే" అతను వ్యంగ్యంగా నవ్వాడు. వారిద్దరూ వెళ్ళిపోయారు.

"ఒరేయ్ చక్రీ! భార్యాభర్తల్లో నాగేశ్వరరావు పోజు కొట్టే వీడెవడురా?"

"ఒరేయ్ లెంపలేసుకో....ముందేసుకోరా అంటే!"

"యెందుకు?"

"యెవడ్రా వీడు....అంత మనిషిని వాడు, వీడు అంటావ్రా. ఒరేయ్ మన జీవితాలన్నీ తూస్తే ఆయన కారుకు సరిపోవురా. రోజుకో కన్యా, విదేశీ సారాయి, జీవితం అంటే ఆయనదేరా బాబూ"

రావు కంతా అయోమయంగా వుంది. వింటూ కూర్చునాడు.

## 3

అందరి పరీక్షలు అయ్యాయి. నాగార్జునసాగర్ వెళ్లాలని ప్రయాణం అవుతున్నారు. రత్నకు యెక్కడికీ వెళ్ళాలని లేదు. చచ్చిపోవాలని వుంది. తెలియని కసి, కోపం, వున్నాయి. యెవరిమీద అంటే ఆమె జవాబు చెప్పలేదేమో. విధవలు పనికిరాని వారని తేల్చిన సంఘమ్మీద. ఉదారత్వం పేరున



వున్న దూడ్చిపెట్టి చనిపోయిన తండ్రిపైన — ఇంకా చాలా—

"రజనీ! రత్నం వెళ్ళి కూరగాయలు పండ్లు పట్టుకు రండి తల్లీ" సుందరమ్మ కేక వేసింది.

"పిన్నీ, ఇప్పుడు రష్‌గా ఉంటుంది. అలా వున్నప్పుడు వెళ్ళాలంటే పరమ చికాకు" రజని ముఖం చిట్లించింది.

"మహారాణి వస్తుందని రోడ్లన్నీ క్లియర్ చేస్తారు. ఊహూ" మూతి తిప్పింది రత్న.

"చూడు పిన్నీ—"

"ఆ....ఆ....రత్న వెక్కిరిస్తుందీ...." దీర్ఘం తీసింది.

"వుండు నీ పొగరేమిటో...." రజని లేచింది. రత్న పరుగెత్తింది. ఇద్దరూ మేడంతా తిరిగారు.

"కింద అద్దెలవాళ్ళు వున్నార్రా—ఓయ్ రత్నమ్మ తల్లీ—రజనీ—" సుందరమ్మ తలబాదుకుంది.

"వెధవగోల యెప్పుడూ నిద్రబోనివ్వరు." విసుక్కుంటూ లేచింది సాధన. ఇంట్లో వాళ్ళకుతోడు ఈ సూర్య భగవాన్లకూ తొందరే అనుకుంది, కళ్ళు నులుముకొంటూ.

"పిన్నీ! నేను రత్న వెళ్తాంలే!" కిషోర్ వచ్చి బ్యాగులు సర్దుతూ కూర్చున్నాడు.

"మా నాయనే. నువ్వు ఆడపిల్లవంటి హృదయం కలవాడవురా."

"అమ్మా! పెద్ద నాన్నకు చెప్పి దాన్ని మార్పించాలి. అన్నయ్యా, కాస్త కులుకుతూ నడవకు. రోడ్డుమీద ఆడ

జనాభా కేం తక్కువలేదు. కాస్త మొగాడిలా నడువు" ఇద్దరి
బయలు దేరారు.

"ఈ చుక్కల చీరలో నువ్వు చాలా బాగుంటావు
రత్నా—" ఆరాధన పూర్వకంగా చూస్తూ అన్నాడు.

"నీకు కట్టినా బావుంటుంది" అన్నది. వారి ప్రక్కగా
ఒక ఫియట్ కారు నెమ్మదిగా వెళ్ళటం గమనించనేలేదు.

"వెళ్ళేటప్పుడు నడిచి వెళ్ళాము. వచ్చేటప్పుడు సామా
న్లుంటాయిగా. రిక్షా చేసుకుని వద్దాము."

"అలాగే రత్నా."

"ఒరేయ్ అన్నయ్యా! కాస్త తలొంచుకు నడవకురా
హాయిగా తలెత్తు అదిగో ఆడపిల్లలు చూడు. ప్యాంటు వేసు
కుని యెంత ధీమాగా నడుస్తున్నారో."

"మరీ బరి తెగించారు." అన్నాడు కాస్త మెడవిరిచి
నడుస్తూ.

మొజంజాహి మార్కెట్టుకు వెళ్ళారు గుట్టలు, గుట్ట
లుగా ఉన్న పళ్ళ దుకాణాలు వారిని ఆహ్వానించాయి.

"అమ్మకు రసాలంటే చాలా ఇష్టం."

"ఈ నెలలో వచ్చేవి పుల్లగా ఉంటాయి." రత్న
ముఖం చిట్లించింది. కిషోర్ మరేం మాట్లాడలేదు ఏం పిల్లా
డబ్బా, కాస్త జబర్దస్తీ గా అవే కొంటానంటేనేం? పళ్ళు
బుట్టల్లో పెట్టించుకుని, దూరంగా కన్పించిన కూరలబండివైపు
వెళ్ళింది రత్న. అతను వాటికి కాపలా నిల్చున్నాడు. రత్న
కూరల సంచులు నింపుకొని వచ్చేసరికి కిషోర్ పళ్ళబుట్టలు కారు
డిక్కీలో పెడుతున్నాడు.



"అన్నయ్యా! యెవర్రా?" అరిచినట్లే అడిగింది.

"వీరు—వీరు విజయుడ జమీందారులే. వారేమో. శివ
రామ్‌గారు అతని స్నేహితుడు గోపాలు...." చిరునవ్వుతో
చెప్పాడు.

"అయితే..."

"అయితే ఏమిటి? వారు నెల్లూరులో వుండి వచ్చా
రటే. కిరస్తానీ వారంటే భలేమంట...."

"ఏమిటి సోది. రిక్షానుపిలువు వెళ్దాం." రత్న విసు
క్కుంది కిషోర్‌పైన. పీకలదాకా కోపం వచ్చింది శివరామ్‌కు.
తను కలుగ జేసుకోకపోతే పిట్టయెగిరిపోతుందని తెలుసు.

"అబ్బే. ఏంలేదండీ, కిషోర్‌గారు తెలుసు. బజారులో
కన్పించారుకదా, ఇంట్లోవదిలిపెట్టి వస్తామని అన్నాము అంతే.
ఆ సంచులుపెట్టి మీరు కూర్చుంటే—" వినయంగా పలి
కాడు.

"అబ్బే యెందుకండీ ఇబ్బంది...."

"అదేం లేదు. మాసంగతి మీకింకా తెలియదు. స్నేహి
తులంటే ప్రాణం పెడతాం." 'గడ్డిపెట్టరూ' అనుకుంది విసుగ్గా.
విసురుగావచ్చి వెనుకసీట్లో కూర్చుంది. కిషోర్ ఆమెప్రక్కన
కూర్చున్నాడు. కారు కదిలింది. అయిదునిముషాలు
గడిచాయి.

"అన్నయ్యా! కారు ఇంటివైపు వెళ్ళటం లేదురా."

"వుష్ ఏమిటా తొందర. ఆయనకు దారిలో యెన్ని
పనులని. ఇతనికి పురాణాలన్నీ తెలుసే...."

"యెందుకేమిటి నిన్ను శిఖండి అన్నారా?" ముందు సీట్లోవాళ్ళు ఫక్కున నవ్వటంతో ఇద్దరూ వులిక్కి పడ్డారు. కారు హోటలు ముందు ఆగింది.

"కాఫీ తీసుకుని వెళ్దాం." అందరూ దిగి ఫ్యామిలీరూమ్ లోకి వెళ్లారు. వెనకాలవస్తున్న కిషోర్, గోపాల్ మాయం అయ్యారు. రత్న బేలగా చూచింది. శివరామ్ సిగరెట్టు వెల్గించి స్టైయిల్‌గా పొగవదిలాడు.

"వీళ్ళు యెక్కడ?"

"మన ఏకాంతానికి అంతరాయం కల్గించరాదని వెళ్లారేమో యెటన్నా...."

"ఏమిటి నీ వుద్దేశం?" కోపంగా అడిగింది.

"సదుద్దేశమే. నిన్ను చూడగానే నాదాన్నిగా చేసుకోవాలనిపించింది. అంతే ఇక్కడికి రప్పించాము." పొగ ఆమె ముఖానికి వదులుతూ అన్నాడు.

"ఛీ. సిగ్గులేకపోతే సరి. ఏం నేను బజారు ఆడపిల్ల ననుకున్నావా? మీ బ్రతుకులు బయట పెట్టగలను...." హూంకరిస్తూ ముందుకు సాగింది. అతనువచ్చి ఆమె జబ్బ పట్టుకున్నాడు.

"ఊహు... వదులు" పురుగును విదిలించినట్టు విదిలించింది. అతనికిలాంటి చర్యలు కొత్తవి కావు. ముందుకువంగి ఆమె చెంప చుంబించాడు. అతని చెంప చెళ్ళుమంది.

"పశువుకంటె హీనంగా ప్రవర్తించే నీవు ఒక మొగాడివా. నీముఖానికి ఆడవాళ్ళుకూడా కావాలా? ఏ దొంగల



ముఠాలోనో చేరి బ్రతకరాదూ?" హూంకరించింది. అతనికి చీమ కుట్టినట్టు అయినా లేదు.

"నీలాంటి నెఱజాణలని చాలా చూచాను."

"నీలాంటి మొగధీరులని చూచాను." చ్రున బయటికి వచ్చింది. సరాసరి మేనేజరు వున్న వైపు వెళ్ళింది.

"ఏమిటయ్యా! ఇది హోటలా సానికొంపా? అన్నంలో సున్నం కలుపుతున్నారు, నూనెలేని కూరలు వండుతున్నారు, అడ్డమైనగడ్డి ప్రజలముఖాన కొడుతున్నారు. ఇంకా ధనదాహం తీరలేదా? ఈ పనులుకూడానా?"

"ఏమిటమ్మా? ఏం జరిగింది?"

"నీముఖానికి చెప్పినా అర్థంకాదులే" చరచరా బయటికి వచ్చింది. అక్కడ అందరూ తననే చూడటం గమనించింది. అల్లరిపడటం అంతమంచిదికాదని టాక్సీని పిలిచి ఎక్కేసింది. ఈ విషయము అమ్మకేం చెప్పాలి అనే ఆలోచన వచ్చింది. ఏమీ తోచలేదు. నిజం చెబితే ఆవిడ నానా హైరాన పడిపోతుంది. టాక్సీవాడికి డబ్బులు ఇచ్చి, పైకి వెళ్ళింది.

"కిషోర్ యెక్కడ?"

"యెవడో కారున్న ఫ్రెండు కన్పించాడు. వాడి వెనకాల పరుగెత్తాడు. వస్తాడులే" విసురుగా అంది.

"ఇద్దరు కలిసి రాకపోయారేటే?"

"వద్దామనే అనుకున్నాను. మన వెర్రిబాగుల ముఖానికి

కారున్న ఫ్రెండు దొరికాడంటే వాడెంత దుర్మార్గుడో తెలుస్తుంది...."

"ఏం పిల్లమ్మా, మాటలుచూడు...."

"మాటలు చూడరు వింటారు"

"ఓయ్ రత్నమా! అంత భయముదేనికే? మనము మంచివారమైతే ఏ మగాడు ఏం చెయ్యలేడు. వెకిలి వేశాలు వేస్తేనే గొడవ" అంటూ జడ అల్లుకుంటూ రజని వచ్చింది.

"అక్కయ్యా! నీవు వెకిలి వేశాలు వెయ్యవు, కులకవు. మహా మంచిదానివిగాని, నీ పాతచింతకాయపచ్చడి భావాలు మా ముఖాలకు రుద్దకు."

"ఇదేం ఖర్మ, పౌడరుకాదే రుద్దటానికీ" వారు మాట్లాడుతుండగానే సాధన వచ్చింది. సాధనకు సంగీతము, నాట్యమంటే తగనిపిచ్చి. అవన్నీ అరవవాళ్ళ సొత్తు. మనకు సొత్తు కుదరదని వాళ్ళమ్మ నేర్పించలేదు. అయినా అధైర్యపడక తనకు తోచినట్టు పాడుకుంటుంది. బడిలో జరిగే గ్రూప్ డాన్సులలో పాల్గొంటుంది. సాధన 'రాబోకు.... రాబోకురా....' అంటూ పాడుతుంది.

"ఓ సాధనా, నీకెన్నిసార్లు చెప్పానే శృతిలేనిది పాడవద్దని" రజని కంయిమని లేచింది.

"అపర త్యాగరాజు వచ్చిందబ్బా శృతినేర్పడానికి, శృతి అంటే ఏమిటే?"

"నోరుమూసుకో; త్యాగరాజును కాకపోయినా అపశృతి పాడను."



"అయ్యోరామ. ఏ సినిమా పాటలో నాల్గుసార్లు విని అలాగే పాడటం శృతి అంటారా ఏం?"

"సాధనా! కాస్త ఊర్కోవే తల్లి. శబ్ద తరంగాలు ఒక యానకము ద్వారా పయనిస్తాయని రాయటానికే చచ్చి బ్రతికాం. ఈ శృతులు గీతులు దేనికే. అక్కయ్యా! నువ్వు చెప్పింది వేదవాక్కు. నీవు అపశృతి పాడవు; అంగీకరిస్తాం. కాని మమ్మల్ని బాత్ రూమ్ సాంగ్సుకూడా శృతిపెట్టి పాడమంటే ఎలాగే?" రత్న అడిగింది.

"ఇది ఎంతపెద్ద లెక్చరిచ్చిందో, పిన్నీ! ఓ గ్లాసుడు నీళ్ళుపట్రా గొంతు ఎండుకుపోయి వుంటుంది." రజని అరిచింది.

"భయం భక్తి లేని పిల్లలు. ఈ ఈడుకు నేను కాపరానికి వెళ్ళాను. మా రజనమ్మ ఈడుకు అన్నీ చాలించుకుని పుట్టిల్లు చేరాను...."

"నీకు పుణ్యముంటుందిగాని మమ్మల్ని అలా కమ్మనకు...."

"అప్రాచ్యపు పిల్లా, నోరు మూసుకో" కసిరికొట్టింది. పంచులన్నీ మోస్తూ, ఆయాసపడుతూ వచ్చాడు కిషోర్.

"రత్నా! ఇంటిదగ్గర కొంపలంటుకుపోయే పనులేమిటే? అలా వచ్చేశావు?"

"నోరుముయ్యి. ఆ దరిద్రులు ఎక్కడ దొరికారు నీకు?"

"ఎంతమాటంటే అంతమాట అంటుందేమమ్మా...." బుగ్గలు నొక్కుకోబోయి మానేశాడు. సుందరమ్మ కేకలు

వెయ్యటంతో అందరూ సిద్ధమయ్యారు. ఎస్. ఎస్. రావుగా
పంపిన జీపువచ్చింది. అందరిని మోసుకుని నాగార్జున సాగ
వైపు వెళ్ళింది. కిషోర్ సుందరమ్మతో గుసగుసలు మొదల
పెట్టాడు.

మర్నాడు అందరూ బడలిక తీర్చుకున్నారు. లక్ష
అత్తింటివైపు బంధువు లెవరో ఉన్నారంటే అక్కడకు వెళ్ళి
సుందరమ్మ. రత్నను రమ్మని బలవంతం చేసింది. ఆమెకు ఇష్ట
లేదు. వాళ్ళు ఎన్నో ప్రశ్నలువేసి, ఏమేమో అంటా
కిషోరు వెళ్ళాడు. ధనలక్ష్మికి అతిశయం ఎక్కువ. చు
ప్రక్కల వారికి తనగొప్ప చాటుకోవాలని తాపత్రయప
తుంది.

"రావదినా! మాపిల్లలు వచ్చారు." అంటూ పక్కిం
విడను పిలిచింది. ఆవిడ మోయలేని నగలతో వచ్చింది.

"బాగున్నారాతల్లీ?" ప్రేమగా అడిగింది. అందరిని ఎ
దిగా చూచింది. బరువైన కాయాన్ని సోఫాలో చేర వేసింది.

"మీ అమ్మాయిలు పెళ్ళిడుకు వచ్చారు ధనమ్మా."

"ఇక చూడాలి ఒకరి తరువాత ఒకరు ము
రున్నారు."

"సుందరమ్మ కూతురికి మీరే చెయ్యాలా?"

"తప్పేది ఏముంది? మేం చేసినా చేసుకునేవా
ఉండొద్దూ. ఏమిటో కడుపు చించుకుంటే కాళ్ళమీద ప
తుందని నేను ఊరుకుంటానుగాని అందరూ కళ్ళు మూ
కున్నారటమ్మా?" అన్నది ధనమ్మ.

"అందరూ అనుకుంటారమ్మా. ఏదో నమ్మలేక పో



దాన్ని. మనిషి. అన్నాక అభిమానముండాలమ్మా. అభిమా
నము. మా పింతల్లికి ఆరోఏటపెళ్ళి ఏడో ఏట వైధవ్యము
ప్రాప్తించాయి, ప్చ్! ఏంచేస్తుంది. నిప్పులా బ్రతికిందమ్మా"
అన్నది.

"ఏంచేస్తాం. మాకొచ్చింది. కట్నాలు, కానుకలుయిచ్చి
అందరిని సాగనంపేసరికి. వాడికి ఏం మిగలవు. వాడసలే అమా
యకపువెధవ."

"ఏదో మామూలు సంబంధంచూచే మీ అమ్మాయి
పెళ్ళిలో అయిందనిపిస్తే పోలా? ఈ కాలంలో మెట్రిక్ చది
విన పెళ్ళికొడుకు వేలమీదే ఉన్నాడమ్మ."

"ఇంకానయం. మా ఆయన నాగరత్నాన్ని డాక్టరీ
చదివిస్తారట. ఎలా వుంది?"

"నువ్వు పూరుకుంటే ఇల్లురాసిచ్చి జమీందార్లకే
ఇస్తారేమో ఆయన. ఎన్ని చేసినా సుఖపడేరాత ఉండొద్దూ
ఆ ఇంటివారయినా ఎద్దేవాచెయ్యరూ?" ఆవిడ చేతులుతిప్పింది
నాగరత్నము అంతా వింటుంది. మనసు కుతకుత లాడుతుంది.
లేచి ఆవిడ వున్నదగ్గరకు వచ్చింది.

"చూడండి అత్తయ్యగారూ! నాగురించి అంత బాధపడు
తున్నారు. మీ అబ్బాయికే చేసుకో రాదుటండీ. నాతప్పు
లన్నీ మన్నించవచ్చు" అన్నది అతి మృదువుగా.

"నీకేం పొయ్యేకాలమే నాగీ. అంతమనిషిని పట్టుకుని
అలా అడుగుతావు?" ధనలక్ష్మి కేకవేసింది.

"ఇదిగో పెద్దమ్మా, మా అమ్మ, వంటలక్క, తిండి
పెడుతున్నారు. నేనంటూ సంపాదిస్తే, నా చదువుకు పెట్టిన

ఖర్చు అణా పైసలతో ఇచ్చేస్తాను. నా కోసం అన్నయ్యకు చెప్పు. దొప్పు చేతికేంరావద్దు. నా పెళ్లికి మీరు దమ్మిడీ ఖర్చు పెట్టవద్దు పూర్తి చేసుకునేవాడెవడయినా దొరికితే చేసుకుంటాను తెల్సిందా?"

"తెల్సింది. తెల్సింది. అడుక్కుతినేవాడుకూడా పూర్తి చేసుకోడే మా అమ్మ. బి. ఏలు చదివిన వారికే వుద్యోగాలు లేక అలమటిస్తున్నారు, నీకు వుద్యోగం వస్తుంది. దాంట్లో మాకిస్తావు. ఏంలేకపోయినా అతిశయము చూడు" అన్నది.

"దానిది అతిశయమంటావు నీగోల ఏమిటమ్మా. ఎందుకు ప్రతివారితో చెబుతావు. ఆరుస్తారా, తీరుస్తారా?" రజని కసురుకుంది. రత్నను బాగా యెరుగును. తిక్క రేగిందంటే తల్లిని తీసుకుని వేరుగాపోయినా పోతుంది. ఏ వంటవాడయినా సుందరమ్మ పిన్ని అంత బాగా చేస్తాడా! వచ్చినావిడ రుసరుసలాడుతూ లేచిపోయింది. కోపంగా లేవబోయి కూలబడి మళ్లీ లేచిపోయింది. సాధన కిసుక్కున నవ్వింది.

"ఏం పిల్లలో సావాస దోషం అని ఊర్కే అంటారా" ధనలక్ష్మి విసుక్కుంది.

"ఈ ఇల్లాలి సావాసదోషంతో నేనా పెద్దమ్మ....నన్నెందుకు కొరగాకుండా చేశావు?" కోపం అణచుకుని, ముఖానికి నవ్వుపులుముకుని అడిగింది రత్న.

"చిన్ననోరు పెద్దమాటలు. ఏమో మేం ఎరగం తల్లీ" ఆవిడ విసుక్కుని వెళ్ళిపోయిందక్కడనుండి.

"అక్కా! నానోరు చిన్నదా?" రజనిని అడిగింది.



"ఓయమ్మో! నీనోటికి యెవరుసాటే! నిన్ను చేసుకునే వాడికి పదిగుండెలు ఉండాలే" రజని బుగ్గలు నొక్కుకుంది.

"ఏం నిజం చెప్పావక్కా. అరటిపండు చేతిలో ఒలిచి పెట్టినట్టు...."

"చాలుగాని ఆచీరకు ఆ బ్లౌజు యెక్కడ దొరికిందే!"

"అక్కా! సగంకాలము మాచింగులకు, షాపింగులకు వృథా చెయ్యకపో తేఏవో నాల్గు గ్రంథాలు చదువవే...."

"నువ్వు చదివి వెధవ చెత్తంతా వాగుడు నేర్చుకున్నావుగా చాలుతల్లీ."

"దానిమాటలు చెత్త అంటావేం అక్కా! ఏ సినిమా డైరక్టరో వింటే అమాంతం దీన్ని కవిత్వము రాయమనడూ" సాధన నవ్వింది.

"ఒసేయ్ సాధనా! నీకు చేతకాదే బోధనా! నా వరాలతల్లీ, కవికి, రచయితకి బేధం తెలియదుకదే" వెక్కిరించింది రత్న. ముగ్గురు నవ్వుకున్నారు. ఆ నవ్వు తాత్కాలికమైనదే.

రత్న మనసులో సుడిగుండాలలా ఆలోచనలు తిరుగుతున్నాయి. ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి. తన జన్మ తనకే అసహ్యంగాఉంది, 'ఓ భగవంతుడా మరో జన్మంటూ వుంటే, ఏమివ్వకపోయినా, నాకు తండ్రిని ఇవ్వు అని రోజుకో సారయినా ప్రార్థించేది. అందరూ తిరగడానికి వెళ్ళితే తనూ వెళ్ళేది. అందరూ నవ్వితే తనూ నవ్వేది. భవిష్యత్తు ఏమిటా అన్న ప్రశ్న ఆమె ముందు పర్వతంలాఉంది. సుందరమ్మను

మాత్రము నిశ్చింతగానేఉంది. ఎస్. ఎస్. రావుగారి మంచి తనముపై నమ్మకంఉంది. అన్నీ జరిగినట్లే నాగరత్నం పెళ్ళి జరుగుతుందని అనుకుంటుంది.

మెట్రిక్ రిజల్ట్సువచ్చాయి. రత్న ఫస్టుక్లాసులో, సాధన సెకెండ్ క్లాసులో పాసయ్యారు. కిషోర్ సంబర పడిపో యాడు.

"ఏమే!....నిన్నే రత్నా స్వీటు ఇవ్వాలేవ్!" అన్నాడు.

"స్వీట్, హాటు, సూటు గీటు అన్నీ యిస్తానుగాని నన్ను ఒసేయ్, ఏమేవ్ అంటూ సంబోధించకు బాబూ.... చచ్చి నీకడుపున పుడతాను" అంది.

"అంటే తప్పేమిటమ్మా ?" అమాయకంగా అడిగాడు. ఈలోగా ఎస్.ఎస్. రావుగారు వచ్చారు.

"నాకు తెలుసు మీరిద్దరూ పాసవుతారని. ఏం చదువు తారమ్మా?"

"నాన్నా! సైన్సు గ్రూప్‌తో పి. యు. సిచేస్తాం. వీలున్నవారు ఎం. బికి వెడతారు" అన్నది సాధన.

"అలాగే రెడ్డి కాలేజియా, ఉమెన్స్ కాలేజియా.... అదేం రత్నం అలా వున్నావు?" అన్నారాయన ఆదుర్దాగా.

"ఎలా వున్నాను?" అని అక్కడినుండి వెళ్ళిపోయింది. అతను ఒంటరిగా ఉన్నప్పుడు వెళ్ళింది.

"ఏం రత్నా?"

"నాకు చదవాలని లేదు పెదనాన్నా. నాకేదయినా వుద్యోగం చూచిపెట్టు." అన్నది బొటనవేలుతో నేలను రాస్తూ.



"అంతఖర్మ ఏం పట్టిందమ్మా?" మీ పెద్దమ్మ ఏమైనా అన్నదా?"

"యెవ్వరూ ఏమీ అనలేదు. నాకే వుద్యోగం చెయ్యాల ని వుంది."

"ఫస్టుక్లాసులో పాసయ్యావు. నీకెందుకు. నువ్వు చదు వుకో. యెంతవరకు చదవగలిగితే అంతా చదువు."

"నాకు చదవాలని లేదు పెద్దనాన్నా" ఆమె అక్కడి నుండి వచ్చింది. అతని సహాయంతో చదువరాదనుకుని అతని సహాయంతో వుద్యోగం దేనికని నిట్టూర్చింది. తనే అప్లయి చెయాలి. వాంటెడ్ కాలమ్స్ చూడాలి అనుకుంది.

అందరూ హైదరాబాద్ వచ్చారు. ఆ సాయంత్రం ఎస్.ఎస్. రావుగారు తెచ్చిన వార్తవిని ధనలక్ష్మి, సుంద రమ్మ మూర్చపోయినంత పనిచేశారు. తెప్పరిల్లమని చేరో గ్లాసుడు మంచినీళ్ళు తెచ్చిపెట్టాడు కిషోర్.

"అక్క....సాధన ఏది? నువ్వేం చేస్తున్నావ్?" రావు అడిగాడు కొడుకుని.

"వాళ్ళంతా వాక్‌కు వెళ్లారు నాన్నా. నేను స్టోరుగది దులుపుతున్నాను. పాపం రేపు పిన్ని ఒక్కత్తే కష్టపడు తుంది."

"ఏడ్చావు....!"

"యెప్పుడూ?"

"ఖర్మరా, ఖర్మ వెళ్లు యిక్కడినుండి....చెప్పిందంతా విన్నారుగా ఏమంటారు. మన నాగరత్నం అదృష్టం ఏమిటో? ఒహో!"

"మీ ఊహాలు చాలించండీ. అంతటివారు తమంతట తాము పిల్లనిమ్మని అడిగారంటే దీని వెనకాల ఏదో వుండి. మన నాగరత్నం కంటే అందమైనది, అర్హతలున్నది లేదనికాదు. ఇంతకీ యెవరు మిమ్మల్ని కదిపింది?" ధనలక్ష్మి అడిగింది.

"అతనికి ప్రాణస్నేహితుడే. చక్రపాణి అని భలే యువకుడు."

"ఏమో ఆ అబ్బాయిని గూర్చి వాకబు చెయ్యండి."

"అవును బావగారు. వేలు కుమ్మరించినా యెవరూ ముందుకురాని ఈ రోజులలో ఇలా రావడం ఆశ్చర్యంగా వుంది." సుందరమ్మకూడా సందేహించింది.

"పిన్నీ... అతను నాకు తెలుసు. యెంతమంచివాడని తెలివైనవాడు. భలే స్టైయిలుగా సిగరెట్టు కాలుస్తాడు, బీర్ త్రాగుతుంటే అచ్చు ఇంగ్లీషు సినిమా హీరోలాగా వుంటాడు. నెల్లూరిలో వుండివచ్చాడట. కిరస్తానివాళ్ళైనా, తురకవాళ్ళైనా చచ్చేకోపం...."

"అవురా! అతను నీకెలా తెలుసు?"

"అతని స్నేహితుడు గోపాల్ అని వున్నాడు నాన్నా, అతనిద్వారా తెలుసు. మనరత్నం చూచింది కూడాను."

"గోపాల్‌ను ఒకసారి పిలువు" అన్నాడు. అమాయకంగా, కిషోర్ చెప్పినలక్షణాలు యెవరికీ నచ్చలేదు. అయినా యెవరి ఆలోచనల్లో వారున్నారు.

# 4

"శివరామ్‌గారూ! మీరు లక్కీ-ఫెలో" నవ్వుతూ వచ్చాడు చక్రపాణి.

"నేను లక్కీ అయినా కాకపోయినా, ఆ అమ్మాయి మాత్రం అన్‌లక్కీ" వంకరగా నవ్వాడు శివరామ్.

'నా కెప్పుడో తెలుసు. తండ్రి ఆస్తిలేను, రాజా లాంటి వరుడు పెళ్ళాడుతానంటే వద్దంటారా? ఎస్. ఎస్. రావు ఖర్చు తప్పిందని సంతోషించి ఉంటాడు.' గోపాల్ అన్నాడు. తనూ సిగరెట్టు అందుకుంటూ చక్రపాణి కోపంగా చూచాడు.

"ఎస్. ఎస్. రావుకు గాని, మరెవ్వరికిగాని శివరామ్‌కు ఆ అమ్మాయినివ్వటం ఇష్టంలేదు. ఆ అమ్మాయి స్వయంగా అంగీకరించింది. తనకీ పెళ్ళి ఎంతో ఇష్టం అందట...."

'దీని భావమేమి తిరుమలేశ?'

"విటామిన్ ఎమ్... డబ్బు, డబ్బోయ్ గోపాలుడూ."
చక్రపాణి కనుబొమ్మలు యెగురవేశాడు.

'నాగరత్నమనే నారీరత్నం నన్ను స్వయంగా వరించిందా?.... అవునా?'

"అవునండీ. అందుకు సందేహంలేదు. డాక్టరీ చెప్పిస్తాను. నీ కిష్టమైన వరుణ్ణి చూస్తాను అని వాళ్ళ పెదనాన్న యెంతచెప్పినా వినందే, నాకు అతడే నాథుడు ఏమేమో అందట."

"అవునోయ్! ఆడవారి మాటలకు అర్థాలే వేరుకదా. ఆరోజు తిరస్కారము ఇష్టముతోనే చేసిందేమో." గోపాల్ అన్నాడు.

"అంతే అయివుంటుంది. ఇక మీవాళ్ళకుచెప్పిఏర్పాట్లు చేయించటమే."

"మా వాళ్ళు లక్షరూపాయల కట్నంతో మరో దొరల సంబంధం చూస్తున్నారు."

'మరి....' నీళ్ళుమింగాడు చక్రపాణి. అతని కండ్లు సాధన పైపడ్డాయి. నాగరత్నం శివరామ్‌కు ఇల్లాలయితే తను కోటలో పాగ వెయ్యొచ్చు.

"మరి.... తెలివైనవాడవు ఆమాత్రం వూహించ లేవుటయ్యా. ఈ అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకుంటున్నా నేమిటి? నాచెంపదెబ్బకు దెబ్బ." అతని పళ్ళుబిగుసు కున్నాయి. "తరువాత అమ్మ, నాన్నచూచిన అమ్మాయిని శాస్త్రోక్తంగా పెళ్లిచేసుకుంటాను." అన్నాడు. చక్రపాణి గోపాల్ నీళ్ళనుకుని పక్క టీపాయిమీద పెట్టిన బీర్ గడగడ తాగేశారు.

"ఆ నాగరత్నం గతో?" ఇరువురూ ఒకేసారి అన్నారు.

"అధోగతి...." శివరామ్ మాట పూర్తికాకమునుపే తలుపు త్రోసుకుని రావు వచ్చాడు.

"మిష్టర్ రంగా! బీర్ తాగని వారి సభ్యత్వం అంగీక రించము."

"శివరామ్‌గారూ! మనవాడు చెబితే వినేరకమే.



ఈరోజు తాగుతాడు" చక్రపాణి హామీ ఇచ్చాడు. 'రారా,' రావును లాగి కుర్చీలో కూలేసి బీర్ గ్లాస్ చేతికిచ్చాడు.

'తప్పదా?'

'ఏమోయ్ సోక్రటీస్ విషంకూడా ఇంత ముఖావంగా తాగలేదు. అమృతమిస్తుంటే చేదా?' మరో మూడుగ్లాసులు నింపాడు. చీర్స్ అంటూ అందరూ గ్లాసులు యెత్తారు. అనుస రించక తప్పలేదు రావుకి. 'టు ది హెల్త్ ఆఫ్ శివరామ్' అంటూ తాగారు. బాటిల్స్ ఖాళీ అవుతూనే ఉన్నాయి. విస్కీ-బాటిల్ తీశారు. రావుకితప్ప మిగతా ముగ్గురికి అలవాటే. రావు శరీరం తేలికగా మారసాగింది. మానసం ఆనందంతో గంతులు వేస్తుంది.

"యెలా ఉంది గురూ?" గోపాల్ అడిగాడు.

"స్వర్గం .. అమృతం, హాయ్యి....ఇంకా స్త హాయ్యిరా చక్రీ. అయ్యా శివరామ్‌గారూ! మీరు మీపరున్న కలకాలం వర్థిల్లండి."

'హిప్పిప్‌హుర్రే ... గురుడు దారిలో పడ్డాడు.' గోపాల్ ఈలవేశాడు.

'రావోయ్....రంగా! డాన్స్ నేర్పుతాను.' శివరాం, రావు డాన్స్ చెయ్యటం ప్రారంభించారు.

'శివరాంగారూ! ఈ ఇంటాయనకు పాముచెవులు. పిల్లి కళ్ళు. మనగదిలో మనము గల్లంతుచేసినా వాడికి కడుపు మంటే. ఫ్యామిలీవారమనిచెప్పి ఇల్లు తీసుకున్నాముగా. ఫ్యామిలీ లేదని తెలిసి మండిపడుతున్నాడు. పోనీ ఇంట్లో ఆడ కూతుర్లు ఉన్నారా అంటే అదిలేదు.' చక్రపాణి అడ్డువచ్చాడు.

'ఆతని పెళ్ళాం ఆడదికాదూ?' రావు మొగిరిపడ్డాడు.

"యాభై దాటినా వనితారత్నాన్ని ప్రేమించే సన్యా లెవరురా?" గోపాల్ కలుగజేసుకున్నాడు.

'ఉష్!' శివరామ్ అందరిని వారించాడు. 'నాదృష్టిలో స్త్రీకి వయసుతో నిమిత్తం లేదు బ్రదర్స్. అనుభవ యో మైన వస్తువు అమరమైనది. ఆ పాడు మానవుడు జాగ్రత్త ప వల్సిందే.' ఈసారి బాటిల్ తీసి మూతికేసుకున్నాడు. నాలు చప్పరిస్తూ రావు ముందుకుపోయాడు.

"ఒరేయ్ గొర్రెపిల్ల కొండను ఢీకొన్న చందము ఆయనతో నీకు పోటీయేమిట్రా. పద" రావు తూలుతూ అతన్ని బయటికి తీసుకువచ్చి గదిలో త్రోసి తలుపు పెట్టాడు.

వెనుకాలే వచ్చిన గోపాల్ పకా, పకా నవ్వాడు.

"గురున్ని శోభనము పెళ్ళికూతుర్ని చేశావేమిటయ్ పాణీ!"

"అర్ధరాత్రి కావస్తున్నా ఏమిటా పక పకలు, వికలు. అందుకే బ్రహ్మచారిగాళ్ళకు ఇవ్వవద్దు అనుకున్నాను ఇంటాయన సింహంలా గర్జించబోయి కోపంచే గొంతు బోయి పిల్లిలా అరిచేశాడు.

"గాళ్ళట.... గాళ్ళు. వీడికి ఇల్లరికపుటల్లుళ్ళల్ల మా ఏం గోపాల్ ముందుకు సాకబోయాడు.

"గదిలోకి పోరా పక్షీ. ఇప్పుడు పోట్లాడితే నష్టపోయే మనము." చక్రపాణి గదిలోకిపోయి ఆ సాయంత్రము కొ తెచ్చుకున్న వీసెడు వంకాయలు బుట్టలోకి పోసుకుని ఇంటా యన తలుపు తట్టాడు.



"ఏమిటయ్యా?" విసుగ్గా తలుపు తీశాడు.

"ఏంలేదు బాబాయిగారూ. మాఊరునుండి, చిన్ననాటి స్నేహితులు వచ్చారు." స్వరం తగ్గించి, "వాళ్ళు పల్లెటూరివాళ్ళు. కాస్త బిగ్గరగా మాట్లాడుతారు. ఇదిగో మా యింటినుండి వచ్చిన వంకాయలు." అని అతనికిచ్చాడు. అతని ముఖం వికసించింది. అతనిభార్య వంకాయలపేరు వింటూనే మంచంమీదనుండి, తన వంద ఇరవై కిలోల కాయాన్ని జంప్ చేయించినది. ఆవిడ వంకాయలు చూస్తూనే ముక్కు విరిచింది.

"మీఊర్లో వంకాయలు ఇంత దరిద్రంగా ఉంటాయా?"

"మంచివి ఉంటాయి. ఈ వ్యవసాయదారులున్నారు చూశారు. పరమ దరిద్రులు. వారుపండించినవే, వారు తిననోచుకోలేదు. మంచివన్నీ ఏరి, కోరి గంపలకెత్తి మార్కెట్టుకు పంపి పుచ్చురకాలు, చచ్చురకాలు ఇంట్లోవాళ్ళకు ఉంచేస్తారు. పిన్నిగారూ! మీరంతలా తీసిపోయారేమిటి. ఆరోగ్యం బావుండలేదా?" అన్నాడు. ఆవిడ అయిస్ అయిపోయింది.

"మా నాయనే. నీకెంత ఆరా బాబూ. మీ బాబాయిగారేమో నా బరువు పెరుగుతుందంటారు. నిన్ను చేసుకున్నది సుఖపడుద్ది." ఆమె మాటలు వింటుంటే ఇటు ఇంటాయనకు అటు చక్రపాణికి గుండెల్లో రైళ్ళుపరుగెత్తాయి. ఆవిడ అప్పుడే వదలదు.

"పో. బాబూ రేపు ఆదివారమే అయినా మెన్ని పనులు." ఆయన ధబాలున తలుపు మూశాడు.

“కుళ్ళుగుణం కాకపోతే అబ్బాయి నాతో మాట్లాడి
మీ కేం నష్టము....” ఆవిడ గొంతు వినిపిస్తూనే ఉంది.

“చక్రపాణీ, నీవు నాకు పర్సనల్ సెక్రటరీగా ఉండద
వాడవోయ్. మరి నేను వెళ్ళిరానా.” శివరామ్ వెళ్ళిపోయా
ఇంకా ఏమన్నా మిగిలిందేమోనని గోపాల్ బాటిల్స్ అ
తిరగదోశాడు. అన్నీ ఖాళీగానే ఉన్నాయి.

“ఈయన కడుపు గండిపేట చెరువురా నాయనా.”

“ఒరేయ్ తండ్రీ ఆయనఖర్చుతో ఆయన తాగితే
కడుపెందుకురా వుబ్బుతుంది?” బాటిల్స్ సర్ది పడుకున్నా
చక్రపాణి. అక్కడే నేలమీద ఒరిగిపోయాడు గోపాల్.

“ఇక్కడెందుకురా?”

“గురుడుకి మొదటిడోసు. నన్ను తన ప్రియురా
కుంటే?”

“ఆ పిరికి సన్యాసికి ప్రియురాండ్రు కూడానా. ఏమ
కామాటే చెప్పుకోవాలిరా. నీఅంత బరితెగించిన వాడెవ
లేడు.” చక్రపాణి మాటలకు గోపాల్ జవాబు యివ్వలే
విననట్టే కళ్ళుమూసుకుని పడుకున్నాడు.

మర్నాడు రావు లేవలేకపోయాడు. దిమ్ముగా
కంగావుంది. తలారా స్నానము చేశాడు అయినా దిమ
వదలలేదు.

“తల ఇలా ఉందేవిట్రా?”

“మొదట్లో అలాగే ఉంటుంది. ఈపూట నేను స్పె
ల్ గా వంటచేస్తాను. చక్రపాణికికూడా చెప్పాను. దిమ
దిమ్ము వదలిపోవాలి.”



“అలాగా?” రావు కాఫీ తాగి పడుకున్నాడు. గోపాల్
వంటలో లీనమయ్యాడు.

“లేవు గురూ. చక్రపాణి వచ్చాడు” గోపాల్ లేపాడు.
లేచి కళ్ళుకడుక్కొని వచ్చాడు.

“ప్లేట్లు, గ్లాసులు ఏవిరా?”

“ఇంకానయము. అన్నము నమిలి నోట్లో పెట్టమన్నావు
కాదు. వంట అంటే ఏదో చేశాను. అన్నీ నేనే చేయాలా?”

“వద్దురా జి. పాల్ వద్దు. మేం పెట్టుకుంటాం.” చక్ర
పాణి కంచాలు వాల్చాడు, రావు గ్లాసులు పెట్టాడు. మూత
పెట్టివున్న పదార్థాలు, ఊరించాయి. రాత్రి తాగిన మదిరవల్ల
ఆకలి, నకనకలాడుతుంది. మూతలు తీశారు.

“ఇదేమిట్రా? గిన్నెలో నిండుగావుంది.” అదిచూస్తూ
అడిగాడు రావు. మనవాడు గంజివంచి మూతపెట్టాడులావుంది.
తెలియటంలేదు.” చక్రపాణి మరోగిన్నె ముందుకు లాగాడు.

“ఒరేయ్! ఇంతకష్టపడి వండిన అన్నాన్ని గంజి అంటా
రుటా? మీజోకు సంతకెళ్ళా.” గోపాల్ ముఖం మాడ్చాడు.

“ఇది అన్నమా?” ఇరువురూ ఒకేసారి అడిగి గుడ్లు
తేలేశారు. స్నేహితుని ముఖకవళికలు గమనించి, అదే అమృ
తముగా భావించి, అన్నముతీసే హస్తం పెట్టాడు. ఆ హస్తానికి
అన్నం లొంగదే. గరిటబెట్టి తలా ఓ గరిటెడు వడ్డించాడు
పాణి. మరుక్షణమే కంచమంతా ప్రాకింది అన్నము. మరోగిన్నె
మూతతీసి చూశాడు, ఆకులు ఉల్లిపాయలు కన్పించాయి.

‘ఇదేమిట్రా?’

'పెద్ద, పెద్ద పార్టీలు అటెండ్ అయ్యానని పోజు
కొడతావు. అదేమిటో తెలియదా? సలెడ్ అంటారురా!'

'అదలా నైవేద్యంపెట్టి ఆవులకేస్తారా?' రావు
గాడు.

"నా తాతల పిండ తర్పణానికి వేస్తారు. విటామిన్
దేంట్లో ఉన్నాయో తెలిస్తేగా?" గోపాల్ మండిపడ్డాడు.

'యెంత విటామిన్లయినా పచ్చికూర లేవిట్రా?'

"తెలియని ముఖాలకు ఏంచెప్పినా లాభం లేదు. ప
కూరల్లో యెంత బలముంటుందో, మీకేం తెలుసురా? జట్కా
లను లాగుతుంది. గుర్రము ఏమి తింటుంది. ఏన్గు..."

"గాడిద, యెద్దు, అనరా బాబూ అను." రావు కల
జేసుకున్నాడు. ఈలోగా చక్రపాణి ఒక పిడకలాంటి పదా
బయటకు తీశాడు. తీసినంత వేగంగాను క్రింద పడేశాడు.

"ఏమిట్రా నీ తెలివి! పిడకలు, కట్టెలు, బొగ్గు
కూట్లో పెట్టుకుంటారుట్రా" ముఖం ఆముదంతాగిన
పెట్టాడు.

"అయ్యా చక్రపాణీ! రాత్రి తాగిన నిషా వదలలే
లండీ. అది గోధుమ రొట్టె. పెళ్ళిళ్లు కాకముందే బొజ్జ
వచ్చేస్తున్నాయి. ఏదో స్మార్ట్‌గా ఉంచుదామని నా ప్ర
త్రయము."

"నీ కృషిని అభినందిస్తున్నాము మధ్యలోవున్న
పదార్థాలు ఏవిట్రా?"

"అమాత్రం తెలియదా? ఒంటికి బలమని అప్పడమ్మ



పిండి కాస్త బరకగా పట్టించమన్నాను, పిండి మెత్తగా పట్టిస్తే
ప్రేవులకు అంటుకుపోతుందిరా తండ్రీ."

'అలా అయినప్పుడు పిండి విసిరించటం దేనికి? గోధు
మలే తింటే పోలా? గుర్రాలు, ఎడ్లు దానా తిన్నట్టు' రొట్టె
అవతల పారేశాడు. గోపాల్‌కు అభిమానము ముంచుకు
వచ్చింది. యెంతో రుచిగా ఉన్నట్లు ఆరొట్టెను ప్రీతిగా నము
లాడు. మిషనుకూడా విసరలేని రాయి ఒకటి అతని పళ్ళక్రింద
పడబోయింది.

'ఆ!!' అంటూ దవడ చేత్తో పుచ్చుకున్నాడు.

"రాయి వేగలేదుట్రా!"

"పోనియ్యి చక్రీ. వాడేదో కష్టపడ్డాడు. ఈ అన్నమే
అమృతం అనుకుని తోసేద్దాం అధరువుకోసం వెతుకుదాం."
గిన్నెలు మూతతీశారు. ఒకగిన్నెలో బాయిల్ చేసిన బంగాళా
దుంపలున్నాయి. వాటిపై ఉప్పు, కారం చల్లి ఉంది.

"దుంపల పొట్టు తీసుకోరుట్రా?"

"ప్రతిదీ విటామిన్సని నాశనంచేసి తిందామంటాడు.
ఇదిగో రసము." రసము చూడగానే ప్రాణాలు లేచివచ్చాయి.
రసము కలిపి అయినా అన్నం తినలేకపోయినా తాగొచ్చని.
అది చేత్తో జరిగే పనికాదని మూడు టీ స్పూన్లు పట్టుకు
వచ్చాడు రావు. ఒక చెమ్చాడు నోట్లో పెట్టుకుని, 'అబ్బ!'
అన్నాడు.

"ఏమిటి రావు, ఏమయింది?"

"ఏమిలేదు. మనవాడు సైంటిఫిక్‌గా వంటచేశాడుగా.
సిట్రిక్ ఆసిడ్ ఒంటిలోని ఫ్యాట్‌ను కరిగిస్తుంది." గోపాల్

వంక కొరకొరచూచి లేచి చెయ్యి కడిగేసుకుని గదిలో
వెళ్ళిపోయాడు. చక్రపాణికి ముద్ద నోట్లో పెట్టుకోవాలని పి
లేదు. ఇంకో గిన్నె మూత తియ్యబడి ఉంటే దాని పై మూ
తీశాడు. అందులో పాలలాంటి పదార్థం కన్పించింది.

"మజ్జిగట్రా?"

"కాదు పాయసం." నింపాదిగా జవాబుయిస్తూ
దుంపలమీది పొట్టు ఒలిచేసి తింటున్నాడు గోపాల్.

"రావు, పాయసం త్రాగుదువురా."

"నాకేంవద్దు. గోపాల్! నా బల్లసొరుగులో బిస్
పొట్లం ఉండాలి ఏమయిందిరా?"

"రెండు బిస్కట్లుమాత్రం మా యునివర్శిటీ స్టూడెం
వస్తే పెట్టాను."

"మిగిలినవి సొరుగు కాజేసిందా? అయ్యాపంపే డబ్బం
త్రాగుడుకు, అమ్మాయిలకోసము పాడుచెయ్యకపోతే తిన
నికి కొనుక్కోరాదూ?"

"రావ్! అంత అన్యాయంగా మాట్లాడకురా. త్రా
డుకు వాడు చిల్లుపెంకు కూడా ఖర్చుచెయ్యడు. అంతా
పుణ్యాత్ముడు శివరామ్ పోస్తాడు, అమ్మాయిలు కూ
ఉమ్మడిగా ..."

"షటప్! అంతా ప్రవరాఖ్యులయినట్టు" మండిపడ్డా

"ఏరోయ్! బహువచనము ప్రయోగించకపోతే మా
మర్యాద మంటకలిపే తీర్లేవిట్రోయ్. గది వెతుక్కుంట
వచ్చి, మాకు మొగుడు వయ్యావే" చక్రపాణి అడిగాడు.



"కావాలంటే రేపే వెళ్తానులే." చక్రపాణి గుండెలో రాయిపడింది. శివరామ్ స్నేహము ఓ అపూర్వమైన వరము. గోపాల్ను ప్రసన్నుడిని చేసుకోవాలి.

"పాయసములో ఫర్ ఫెక్టువిరా. ఎరుపు, బ్రౌనుగా ఏమిటివి జీడిపప్పులా?" ముకిసిపోతూ పాయసం గ్లాసులో పోసుకున్నాడు. నోటిదగ్గర పెట్టుకు తీశాడు.

"ఏమిటీ? బాగుండలేదా? పంచదారే వేశాను. ఉప్పు కాదు."

"పంచదారే వేశావు. బైది బై, మీనాన్నకు ఫ్రీగా వస్తుందేవిట్రా?"

"తియ్యగా వుంటుందని మరికాస్త వేశాను."

"ఏడ్చావ్" అనబోయి ఊరుకున్నాడు. పాయసం త్రాగుతూ పంటికి తగిలిన ఘనపదార్థము ప్రీతిగా కొరికాడు. ఘాటుగా అన్పించింది.

"పాయసంలోని ముక్క లేమిట్రా?"

"అల్లం."

"మిరపకాయలు, కరివేపాకులు వేస్తే రుచిగా ఉండేవి." కసిగా అని లేచి చెయ్యి కడిగేసుకున్నాడు.

"హోటల్ కెళ్దాం పదరా....ఒరేయ్ జి. పాల్ నువ్వు వస్తావుట్రా?"

"నాదగ్గర నోట్లు మూల్గి ఏడవటంలేదు." కోపంగా అన్నాడు. ఇద్దరూ దగ్గరలోఉన్న హోటల్ కెళ్ళి భోజనముచేసి

వచ్చారు. దారిలో కిల్లీకొట్లో ఖారాకిల్లి కట్టించుకుని న
లుతూ వచ్చారు. గోపాల్ గడియ బిగించుకున్నాడు.

"వాడు మూడ్సులో లేడురా. నా గదిలో కూ
దాము." ఇరువురూ చక్రపాణి గదిలోకి వెళ్ళారు.

"చక్రీ! శివరామ్ చేయుపని అన్యాయము కాదు

"అన్యాయమే మరి. మనకెందుకు పోనిద్దూ."

"పాపం. ఆ అమ్మాయి జీవితం నాశనమవుతుం
ఇరువురికీ గోపాల్ గదిలోంచి కిలకిలలు వినిపించాయి.

"యెవరో అమ్మాయిలా వుందిరా."

"వాడిఏడ్పు వాడు ఏడ్వని. మరి పెళ్ళెప్పుడురా?"

"నాన్నగారు ఉత్తరాలు రాస్తున్నారు. వెళ్ళిరావా

"త్వరగా కానిచ్చెయి. ఈ తిండితిప్పలు తప్పుతుంది

"నీ సంగతి?"

"నాది కాంప్లికేటెడ్ రా."

"అదేం?"

"అదంతే. నన్ను ప్రేమించినవారు యెందరో,
ప్రేమించినవారు ఒక్కరూ—తమ పిల్లల నిస్తామనే దా
బోలెడు. యెవర్ని చేసుకోవాలో తెలియటంలేదురా."

"కొయ్యకురా."

"కోతలు కావురా. మా ఊర్లోనే ఇద్దరు ము
భూస్వాములున్నారు. లక్షన్నరదాకా పలుకుతున్నారు. క
తీసుకోవటం మన ఆదర్శం కాదనుకో."

"ఏం మొనగాడివిరా." అనుకున్నాడు రావు. బ



గల్లంతు వినిపిస్తే వచ్చిచూచారు. ఇంటావిడ యింతనోరు
చేసుకుని అరుస్తుంది.

"ఇదిగో చూడండి. నాకు పొడుగాటి జడవున్నా తీసు
కుని జడలో అమర్చుకుందును. మొగాడిని, నాకెందుకండీ మీ
పూలు." అంటున్నాడు గోపాల్. అంతకంటే పెద్దగొంతుకతో.

"అదంతా నాకు తెలియదు. మా యింటిముందునుండి
నువ్వు వెళ్ళగా చూచాను. మరెవ్వరూ రాలేదు. కలవల్లా,
ఇంతేసిపూలు. కొయ్యటానికి మనసు ఒప్పక చెట్టుమీదుం
చాను. కోసినవారిచేతులు పడిపోనూ." ఆవిడ గోపాల్ వంక
చూచి తిడుతుంది. రావు విసుగ్గా వెనుతిరిగి తన వుమ్మడిగదికి
వచ్చాడు. గదిలోకి తొంగిచూడగానే గులాబీలు ఏమ
య్యాయో అతనికి అర్థం అయింది.

"ఒరేయ్ చక్రీ! ఇలారా" గట్టిగా కేకేశాడు.

"ఏమిటీ?" చక్రపాణివచ్చి రావ్ చూచేదిక్కు చూచాడు.
వాడిన మల్లెలదండ ఓమూల పడివుంది. అందమైన జేబు
రుమాలు మంచముపై వున్నది. బల్లపై సగం సగం వదిలిన
వడలు, కాజాలున్నాయి.

"రావ్! మనవాడిని మెచ్చుకోవాలిరా. తన గర్ల్
ఫ్రెండ్ కి తనేదో యిప్పించేదిపోయి, వారే వీడికోసం అన్నీ
తెస్తారు. లక్కీ ఫెల్లో."

"వాడి అదృష్టాన్ని తరువాత పొగుడుదువుగాని, రోజస్
కోసింది వీడే. ఇంటావిడంత అమాయకురాలేంకాదు. ఖర్మ. గది
ఖాళీ చెయ్యమన్నా అంటుంది."

"అవునురోయ్. గుట్టంతా బజారున పడుతుంది. యెంత

యినా మన ఫ్రెండు. రక్షించాలి." చక్రపాణి బయటికి పరుగెత్తాడు.

"ఏమిటీ పిన్నిగారూ?"

"నా శ్రాద్ధం, మీ స్నేహితుడు గులాబీలు కోశాడు."

"మీరు చూచారా?"

"ప్లీడరులా అడుగుతావేం! ఇటె నిలా రావటం చూశాను."

"పొరపడుతున్నారు పిన్నిగారూ, వాడెందుకు వచ్చాడే, పరధ్యానపు పీనుగ. మధ్యాహ్నము, యెవరికో బాబాయిగారు కోసి ఇస్తుండగా చూచాను. నేను, రావ్ హోటల్ నుండి వస్తూ చూచాం. నేను అన్నానుకూడా. పిన్ని చిక్కిపోవటానికి బాబాయి ప్రవర్తనే అని. మేం చెప్పినట్లు చెప్పకండేం!" అన్నాడు గుసగుసగా. ఆవిడ ముఖం పండు మిరపకాయ రంగుకు మారింది. పళ్ళు బిగుసుకున్నాయి. విసురుగా వెళ్ళి తలుపు వేసుకుంది. మిగిలిన వాటాలవారు వెళ్ళిపోయారు. గోపాల్‌కు మూర్ఛ వచ్చింది.

"ఒకేయ్ దొంగ రోమియో; ఫస్టు షో సినిమా చూపించాలిరా, లేకపోతే రాత్రికి పిన్ని, బాబాయితో జరిగే యుద్ధం చూడాలి. సాక్ష్యం వెళ్ళాలి."

"అవునురోయ్ అదీ పాయింటే."

"పాయింట్లు తగలడా! జేబులో పావలా డబ్బులు లేవుట్రా. నీ ప్రియురాలికి పూలు కొనిపెట్టటానికి?" హూంకరించాడు చక్రపాణి. తనవల్ల పొరపాటు అయినప్పుడు గోపాల్ నోరు మూసుకుంటాడు. అందరూ కలిసి మొదటి ఆటకి



వెళ్ళారు. అది ఆరోజే విడుదల అయింది. అక్కడ సాధన తన వారితో కన్పించగానే చక్రపాణి ముఖం వికసించింది. స్నేహితులను వదిలి వారిని చేరాడు.

"చూడు రావ్! తను పత్తిత్తులా మాట్లాడుతాడు." గోపాల్ చక్రపాణివైపు చూస్తూ అన్నాడు.

"ఏంటయ్యా చూచేది? దొందూ దొందే. ఎప్పుడు పీకలమీదికి వస్తుందోనని హడలి చస్తున్నాను." రావ్ కసురుకోవటంతో గోపాల్ నోరు మూసుకుని చక్రపాణిని చూడసాగేడు. అతను ఆడపిల్లలకు అతి ప్రేమగా, మర్యాదగా సేవలొనరించుటకు సిద్ధంగా ఉన్నాడు.

"మీకు టిక్కెట్లు దొరికాయా, లేకపోతే చెప్పండి. మేనేజర్ మనవాడే తెప్పిస్తాను."

"అఘోరించాడు. ఇక్కడ మనకు దొరక్కపోవాలి గాని అప్పుడు తెలుస్తుంది" గోపాల్ మండిపడ్డాడు.

"నో థాంక్స్. మేం రిజర్వ్ చేయించుకున్నాము" ముక్తసరిగా రజని జవాబు ఇచ్చింది.

"కూల్ డ్రింక్స్ ఏమైనా కావాలా? వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్తారు. ఇంటివరకు సాయం రావాలా? మొహమాటం వద్దండీ. మీరు మా బంధుకోటిలోనివారు కనుక. మొన్నోరోజు నేనూ మా స్నేహితుడూ సరదాగా వాక్ కని వెళ్లాం. గంట తొమ్మిదే. హిందీ సినిమా కెళ్ళిందికాబోలు ఓ యంగ్ గర్ల్. పాపం! రిక్షా వాడే ఆపి అమ్మాయిని నానా గల్లంతు చేస్తున్నాడు. అప్పుడు మేం కలుగజేసుకున్నా మనుకోండి. అందుకోసం చెప్తున్నాను." మధ్య మధ్య సాధన వంక

చూస్తున్నాడు. ఆమె తన మాటలు వింటుందా లేదా అని. ఆమె విస్ఫారిత నేత్రాలతో వింటుంటే అతని ఛాతి వెడల్పు అయింది. కిలన్‌ను చంపిన రాజకుమారుడిలా నిల్చున్నాడు. ఇంకా వారితో మాట్లాడేవాడే, మ్యాటినీ వదలటంతో జనము వచ్చిపడ్డారు.

"వీడు ఏం కోస్తున్నాడురా. లేత లేత సొరకాయలు" అనుకున్నారు అతని స్నేహితులు. అతను సాధన రూపు స్మరించుకుంటూ స్నేహితులను చేరాడు.

## 5

ఎంత తండ్రి లేనిదయినా, పెళ్ళి ఇలా జరగడం సుందరమ్మకు ఏమాత్రము నచ్చలేదు. ఎవరిని ఏమనగలదు? తను నోరు విడిచి అడిగితే అత్తవారివైపు బంధువులు ఇంతో, అంతో సాయం చెయ్యకపోరు. అదంతా అటుండగా ఎస్.ఎస్. రావుమాత్రం తక్కువా? ఆయన వైభవంగా చేస్తానంటే, ఈ మొండిపిల్ల నాగరత్నం వినదే? కళ్ళు వత్తుకుంది. ధనలక్ష్మి హారతి తయారుచేస్తుంది. రెండు కార్లల్లోనూ రిజిష్టరీ ఆఫీసుకు, పెళ్ళికి తరలి వెళ్ళారు. వధూవరుల కార్లో ఎస్.ఎస్. రావు వెళ్ళాడు. ఇంటిదగ్గర వధువువైపు బంధువులు వేచియున్నారు. మంగళసూత్ర ధారణ చేయించటానికి పురోహితుడు రడీగా కూర్చున్నాడు.



పదకొండు గంటలకు వధూవరులు గృహప్రవేశము చేశారు. వరుని తరఫున స్నేహితులుతప్ప మరెవరూ లేరు. ఎస్. ఎస్. రావు పిలిచిన ఫొటోగ్రాఫరు ఫొటో తీయడానికి సిద్ధమయ్యాడు.

"నాకు ఫొటోలు, తతంగాలు అంటే గిట్టవు. కావాలనుకుంటే మేం తీసుకుంటాము" వారించాడు శివరామ్. ఈ నిర్లక్ష్యపు పెళ్ళి ఏమిటా అని అందరు ఆశ్చర్యపోకుండా, వధువుకు మంచివి రెండు చీరలు నెక్లేసు తెచ్చాడు శివరామ్. ఎస్. ఎస్. రావు తనశక్తికి మించకుండా అన్ని ఏర్పాట్లు చేశాడు.

"ఇదిగో ఈ మంటపంలోకి రా బాబూ! మా తృప్తి కోసం మంగళసూత్ర ధారణ చేద్దువుగాని."

"మీరా పిచ్చిగానండీ ఈ మంగళసూత్రము నేను వదలి పెట్టదలచినప్పుడు రక్షిస్తుందా!"

"శుభమా అంటూ వివాహము జరుగుతుంటే అవేం మాటలు !" ఓ పెద్దమనిషి కలుగజేసుకున్నాడు.

"శివరాంగారూ! ఎవరి తాపత్రయము వారిది. కానివ్వండి." చక్రపాణి తొందరపెట్టాడు. విధిగా లేచి మంగళసూత్రము ముడివేశాడు. ఉన్న నల్గురు పెద్దలు అక్షింతలు వేశారు.

"ఏమిటోనండీ, ఇక మీదే భారము. అమ్మగారు, నాన్నగారు వస్తే ఎంతో నిండుగా ఉండేది. వాళ్లు కోడలిని ఆహ్వానిస్తారో లేదో !"

"లేకపోతే తిన్నగా మీయింటికే వస్తుందిలెండి." ఎస్. ఎస్. రావుగారి మాటలు మధ్యలో త్రుంచివేశాడు శివరాం.

"ఆయన మాటలే అంత లెండి." పాణి సర్ది చెప్పాడు. అందరు భోజనాలకు కూర్చున్నారు. చక్రపాణి కళ్లు సాధననే వెంటాడుతున్నాయి.

"మీరు తీసుకోరేమండీ?" తియ్యగా వినిపించింది సాధన గొంతు.

"మీరు వడ్డించనిదే?"

"బలేనండీ. ఎవరికి వారే వడ్డించుకోవాలి."

"అలాగా!" స్వరం తగ్గించి "మీతో ఒంటరిగా మాట్లాడాలి."

"త్వరగా భోజనము ముగించి క్రిందకు రండి" గుసగుసలాడింది. పాణి పొంగిపోయాడు. త్వరగా భోజనము ముగించి క్రింది గదిలోకి మాయం అయ్యాడు. శివరాం అంతా గమనిస్తూనే ఉన్నాడు.

వధువును తీసుకుని ఆ రాత్రే వెళ్లిపోతానని పట్టుపట్టాడు పిల్లజమీందారు. మూడు నిద్రలు కావాలని యెవరు చెప్పినా వినలేదు. రత్న తల్లిని వంటయింటిలో కలుసుకుంది.

"అమ్మా! నాదో కోరిక."

"చెప్పు తల్లీ! ఏమిటో నాకంతా అయోమయంగా ఉంది."



"ఏం భయం లేదమ్మా. తేరగా వచ్చే డబ్బు. తాగుతారు. ఆ జబ్బు నేను వదలిస్తానుగా. ఇక నువ్వు ఈ యింట ఉండకమ్మా. మనూరు వెళ్లిపో. నేను కొంత డబ్బు పంపుతాను, అక్కడే మన ఊర్లో కృష్ణా, రామా అనుకుంటూ కాలక్షేపం చెయ్యి."

"రత్నా!"

"అవునమ్మా. ఇంతకంటే నా కెలా చెప్పాలో తెలియడం లేదు."

"నువ్వేం చెప్పొద్దు....వద్దు. రత్నా! నన్ను అసహ్యించుకోకు." ఆ క్షణంలో తల్లే కూతురు, కూతురే తల్లిగా మారారు

"లేదమ్మా, నా జన్మను అసహ్యించుకుంటాను. నేనంటూ లేకపోతే. నీ కీ బాధ లుండేవికావు" వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఏమిటే సుందరం, దాన్ని ఏడ్పిస్తున్నావు?" ధనలక్ష్మి వచ్చింది. "రావే రత్నం అవతల అబ్బాయి తొందర చేస్తున్నాడు." అప్పటికే రజని, సాధన, చంద్ర, నీరదలకళ్ళు ఉబ్బిపోయాయి నిబ్బరంగా పెద్దలందరకు పాదాభివందనముచేసింది. ఎస్.ఎస్ రావు కళ్లు చమర్చాయి.

"ఉండురత్నా! నీతలలో మల్లెచెండు పడిపోతున్నది" దాన్ని చక్కగా సర్దాడు కిషోర్. రత్నను విపరీతమైన జాలి, బాధ వేశాయి.

"ఈ ప్రపంచములో ఎలా బ్రతుకుతావురా అన్నయ్యా?" అని, అతని చేతులలో ముఖం దాచుకుని ఏడ్చింది.

"నాకేమిటే....చక్కగా ఉంటేను" ఆ అమాయకుడికి అంతకంటే ఏం మాట్లాడాలో తెలియలేదు. అందరికి మరోసారి నమస్కరించి, వెళ్ళి కార్లో కూర్చుంది.

కారు వెళ్ళి విడికుడలో ఆగినప్పుడుగాని రత్న తలెత్తి పరిసరాలను గమనించలేదు. దేవిడిలా వున్న భవనముముందు ఆగింది కారు.

"ఊఁ....దిగు. దొరసానిగార్ని ఆహ్వానించ డానికి దాసీలెవరు రారు." కర్కశంగా పలికాడు శివరామ్. వులిక్కిపడి దిగింది.

"పువ్వులాంటి పిల్లను ఏంచేస్తాడో ఈ రాక్షసుడు గురూ?" గోపాల్ రావ్ చెవిలో గొణిగాడు.

'సంగనాచిలా మీాకెందరా మధ్యవర్తిత్వం వహించింది." రావ్ కసిరాడు.

"వుష్! వినగలడు మనము నిమిత్త మాత్రులమురా. ఆ పిల్లకు అలా రాసిపెట్టివుంది. జరిగింది" నెమ్మదిగా వేదాంతం వల్లించాడు పాణి. రత్నకు ఆ యింట్లో యెటువంటి మర్యాదలు జరుగలేదు. యెవరు యెదురు రాలేదు. పనివారు అక్కడ అక్కడ తిరుగుతున్నారు.

"చిన్నదొర కొత్తపిట్టను పట్టుకొచ్చాడే అప్పలమ్మా" అని యెవరో సన్నగా నవ్వటం రత్నం చెవుల్లో జొరపడింది. స్నేహబృందమంతా బయటిహాల్లో దిగబడిపోయారు. శివరామ్ వెనకాల రత్న ఇంకా లోపలికి వెళ్ళింది. చావిడిలావున్న ఒక చోట వెనకకు తిరిగి చూచాడు అతను.



"నువ్విక్కడే ఆగు." అని చరాచరా లోపలికి వెళ్ళాడు. అక్కడున్న బల్లను ఆసరాగా చేసుకుని నిల్చుంది. లోపలినుండి శివరామ్ తల్లి కేకలు వినిపిస్తున్నాయి.

"నీ ఖర్మరా బాబూ, అన్నయ్యచూడు యెంత లక్షణంగా వున్నారో. దొరలు కాకపోయినా, మనకు సాటి అయిన సంబంధం చేసుకోరా అంటే...."

"ఏమిటమ్మా నీగోల. చేసుకోనని యెప్పుడన్నాను."

"మరి ఈపెళ్ళి ఏమిటి?"

"ఒక పెంకిపిల్ల అంతస్తులు మరిచి నాపై చేయిచేసుకున్నందుకు బుద్ధి చెప్పటానికి. అదో దరిద్రురాలు. పొట్టకోసం దానితల్లి బావగారి పంచన చేరింది. మనల్ని యెదిరించేవారు యెవరమ్మా?"

రత్నకు కోపం, దుఃఖం, ఆవేశం కల్గినా అసహాయంగా వుండిపోయింది. ఆమె క్రిందిపెదవులు కొరుకుతూ ఆలోచిస్తూ నిలబడిపోయింది. కాళ్లు లాగుతుంటే దగ్గరేవున్న సోఫాలో కూర్చుని కర్తవ్యం ఆలోచించసాగింది. గదిలో తల్లికొడుకుల మంతనాలు సాగుతూనే వున్నాయి. వింటూ కూర్చోవటం తప్ప ఏం చెయ్యలేదు.

"ఏయ్!" శివరామ్ హూంకరింపు విని తలయెత్తింది. యెదురుగా ముఖం చిట్లించుకుని నిలబడిన యాభై సంవత్సరాల స్త్రీ కన్పించింది. గద్వాల చీర, కంచిపట్టు రవికె, రత్నకు పేర్లు తెలియని నగలు వేసుకుంది.

"అలా గుడ్లు అప్పగించి చూస్తావేం! పెద్దలకు నమస్కారం చెయ్యాలని తెలియదా?"

"ఇప్పుడు మీరు చెప్పారుగా తెలుసుకున్నాను-
వ్యంగ్యము మేళవించి ఆమెకు పాదాభివందనము చేసింది
ఆమె అహంకారము పక్కకు పెట్టి రెండు నిమిషాలు రత్న
సౌందర్యాన్ని అభినందించకుండా ఉండలేకపోయింది. ఆమె
యువతిగా ఉండగా, పూరీయాత్రలకు వెళ్ళివస్తూ ఒక కూ
కుటుంబాన్ని కలిసింది. వాళ్ళకున్న అందమైన కూతుర్ని చూ
తనకుంటే బావుండును అనుకుంది. ఆ కోర్కె ఫలించలేదు
పోనీ, కోడళ్ళనయినా తేవాలనుకుంది. అది సాధ్యపడలేదు
అంతస్తులు చూసుకుంటే, అనాకారులు కాకపోయినా అ
సామాన్యులు లభించారు.

"అమ్మా! అలా చూస్తున్నావేమిటి?"

"ఆఁ....ఏంలేదు" ఏం చెప్పలేక వెనుతిరిగి తనగదివై
వెళ్ళిపోయింది.

"అన్నయ్యా! ఏది....మా చిన్నవదిన?" హైహీ
ఆడించుకుంటూ ఓ పద్దెనిమిదేళ్ళ అమ్మాయి వచ్చింది. ఆమె
చూస్తే రత్నకు నవ్వాగలేదు. నుదురు, కళ్ళు కప్పేసిన హే
స్టైయిలు నల్లని జీన్స్ వేసుకుంది. పైన వేసుకున్న చొ
పొట్టిగావుండి కడుపు కన్పిస్తుంది. ఎఱ్ఱని రంగు పెదవుల
పూసుకుంది.

"ఏం నవ్వుతున్నావు కంట్రీబూట్!" గట్టిగా అరిచిం

"ఓ నువ్వా సిటీ బర్డ్వి, నా మరదలవని తెలియద
యెవరో పగటివేషగాళ్ళనుకున్నాను" నిబ్బరంగా అన్న
రత్న. ఆమె హృదయముమాత్రము తావున లేదు.



"ఏయ్ మర్యాదగా మాట్లాడు." శివరామ్ కలుగజేసు
కున్నాడు.

"మర్యాదనే పదానికి అర్థం తెలుసుకున్నాక నన్ను
శాసించండి."

"ఊఁ....అప్పుడే అనుకున్నాను నువ్విలాంటిదేదో చేస్తా
వని. అయినో, హౌటు బిహేవ్ విత్ దీస్ పీపుల్." అని చర
చర వెళ్ళిపోయిందా అమ్మాయి.

"అవతల నా స్నేహితులున్నారు. లేకపోతే నీకు బుద్ధి
చెప్పి బయటికి వెళ్ళేవాడిని...." అరుస్తూ వెళ్ళిపోయాడు
శివరామ్. ఒంటరిగా మిగిలిపోయింది. అప్పుడు రత్నకు కళ్ళ
మ్మట నీరు ఊరింది. వివాహము రోజు ఇలా ఉండాలని ఏ ఆడ
పిల్లా కోరుకోదు. తన అనుభవాలు నిజాలంటే యెవరూ
నమ్మరు. అతిశయోక్తి అనుకుంటారు. పంజరములో పక్షిలా
నిలబడిపోయింది. అటుగా టీ ట్రే పట్టుకుని వెళ్తున్న పదేళ్ళ
అబ్బాయి కన్పించాడు. అతన్ని రమ్మన్నట్టు పిలిచింది.

"యెవరండీ? ఇక్కడికెలా వచ్చారు?" అతిదర్పంతో
అడిగాడు.

"మీ దొరగారు తీసుకువచ్చారు."

"ఏ దొర?"

"శివరామ్‌గారు. వారి భార్యను."

"ఆఁ...." వాడు ఆరాధనాపూర్వకంగా ఆమెవంక
చూచాడు.

"బాబుగారి గది యెక్కడో చూపించు"

"ఇప్పుడే వస్తానమ్మా. మేనేజరుగార్కి టీ ఇచ్చి

వస్తాను" కుర్రాడు వెళ్ళిపోయాడు. హాల్లో వ్రేళ్లాడతీ
ఫోటోలకేసి చూడసాగింది. పాతకాలపు పెయింటింగ్స్. తా
ముత్తాతల ఫోటోలు. నిజామ్ తండ్రితో, నిజామ్‌తో తీయిం
కున్న ఫోటోలు బోలెడున్నాయి.

"రండమ్మా" ఆ కుర్రాడు దారిచూపగా, అతని వెం
తూర్పువైపు నున్న గదులకేసి వెళ్ళింది.

"చిన్నదొర. చిన్నదొరసాని. పెద్దదొర క్రిందిభా
ములో ఉంటారు. పైన పెళ్ళి అయిన దొరలంతా ఉంటారు
వాడు చెప్పి, గది తలుపులు తీశాడు. గది అధునాతన వ
సామగ్రితో అస్తవ్యస్తంగా పడిఉంది.

"నీ పేరేమిటి?"

"రాము అంటారండీ"

"రామూ, వెళ్ళి యీ చిన్నదొరగారి కార్లో సా
సామాన్లున్నాయి పట్టుకురా" అన్నది. వాడు క్షణంలో
సామాన్లు తెచ్చాడు.

"యెవర్రా అది?" శూర్పణఖకు సోదరిలా ఉన్న స్త్రీ
వచ్చింది.

"ఉష్! మంచిగా మాట్లాడు, శివరామ్ దొరవా
భార్య."

"ఏమిటీ! భార్యే....ఇలాంటి పిట్టలు కొత్తా" గ
దూరంనుండే దానిదగ్గర కాపుసారా వాసన వేస్తున్న
తాంబూలం నమిలిన నోరు వికృతంగా కనిపిస్తున్నది.

"ఊర్కో నీకేం తెలియదు." ఆ వృద్ధస్త్రీని కసు
కుని, వెళ్లి సామాన్లు సర్దసాగేడు రాము.



"ఈ ఇంట్లో అందరికంటే మీరు చాలా బావున్నారండీ" అమాయికంగా వాడికి తోచింది చెప్పాడు.

"రామూ! ఇలా కూర్చో." తను మంచంపై కూర్చుని క్రింద స్థలం చూపించింది. కూర్చున్నాడు రాము.

"నువ్వేంపని చేస్తావు?"

"మేనేజరుగార్కి, బయటికి యెవరొచ్చినా 'చాయ్' అందిస్తాను. శివరామ్ దొర ఇంటి దగ్గరుంటే ఆయన పనులు చేస్తాను"

"ఇంకా ఉన్నారా నౌకర్లు?"

"బాబుగారేం చెప్పలేదా? చాలామంది ఉన్నారండీ"

"అలాగా? పోనీ శివరాంగారి తండ్రి యెక్కడున్నారు?"

"అదిగోనండి....ఆ తెల్లని తెర కన్పించుతోందా? అదే ఆయన గది."

"ఆయన యెలాంటివారు?"

"నాకేం తెలియదండీ. ఆ గదిలోకి పెద్దమ్మగారు తప్ప యెవరూ వెళ్ళరు. చాలా భయపడుతారు."

"పెద్దమ్మగారు మంచివారేనా?"

"అట్లాంటివి అడుగవద్దమ్మా. గది శుభ్రం చెయ్యనా?"

"ఊఁ...." ఆలోచిస్తూ కూర్చుంది. ఒక నిర్ణయానికి వచ్చింది. రాముకు సాయంచేసి గదంతా నీటుగా సర్దింది. మిగతా మేడంతా కోలాహలంగా ఉన్నది. ఈ వైపు ఇంటి యజమాని ఉంటారుగాబట్టి నిశ్శబ్దంగా ఉంది.

అప్పటికి ప్రొద్దు వాలుతున్నది.

"నేను పెద్దదొరను చూడాలి" అన్నది.

"ఏమిటమ్మా?" రాము తెలగుడ్లు పెట్టాడు.

"నేను శివరాంగారి తండ్రిని చూడాలి" అన్నది నిశ్చలంగా. ఆవిడకు పిచ్చి అనుకున్నాడేమో రాము, గబా గబా మరోదిక్కు వెళ్ళిపోయాడు. రోట్లో తల దూర్చాక రోకటి పోట్లకు భయపడితే లాభం లేదు. భుజాలనిండుగా పమిట లాక్కుంది. పరదా తొలగించి లోపల అడుగు పెట్టింది. పాత కాలపు సోఫాలు, తివాచీలు ఉన్నాయి. ఒక సోఫాలో కూర్చుని కళ్ళజోడు సవరించుకుంటూ ఏదో చదువుకుంటున్నాడో వృద్ధుడు. గాజుల గలగలలు వినిపించాయి కాబోలు తలెత్తాడు. అతను కళ్ళజోడు సవరించుకున్నాడు. రత్న తడబడే అడుగులతో అతనిముందుకు వెళ్ళి పాదాభివందనము చేసింది.

"సుఖీభవ! యెవరమ్మా నువ్వు" అతను అడిగాడు.

"మీ....మీ...." అతని విగ్రహము చూచి మాటలు ఆగిపోయాయి.

"శివరాం.... తీసుకొచ్చిన అమ్మాయివా?" ఈ సారి అతని కనుబొమ్మలు ముడుచుకున్నాయి. 'శివరాం భార్యవా' అంటే మనసు పొంగిపోయేది. 'తీసుకువచ్చిన అమ్మాయినట.' మండిపోయినా సౌమ్యంగా జవాబు చెప్పింది. "హైద్రాబాద్ రిజిస్ట్రారాఫీసులో పెళ్లి చేసుకుని తెచ్చారు." గొంతు పెగల్చుకుని చెప్పింది.

"వూఁ...." అతను కళ్ళు మూసుకుని ఆలోచనలో పడ్డాడు. మరో పది నిమిషాలు అలాగే నిలబడి వచ్చేసింది.



అతని ముఖం చూడగానే ధర్మం. న్యాయం ఆలోచించే వ్యక్తి అనిపించింది.

"కోడలమ్మగారూ! పడమటివైపు గదిలో పెద్దకోడండ్లు మిమ్మల్ని చూస్తారట; రమ్మన్నారు." అన్నది వృద్ధదాసి. వెళ్దామని రెండడుగులు వేసి, మరోరకంగా ఆలోచించింది.

"వారికి నన్ను చూడాలని వుంటే వారే వస్తారు." విసురుగా అని గదిలోకి వెళ్ళిపోయింది. ఆ ఇంట్లో విచిత్రమనిపించిన విషయమేమిటంటే, తనరాక యెంతో సంచలనాన్ని లేవదీస్తుందని భావించింది. అలాంటిదేం జరుగలేదు. శివరాం గర్ల్‌ఫ్రెండ్స్ యెప్పుడూ వస్తూ, పోతూ వుంటారని ఆమె కేం తెలుసు!

మరో అరగంటకు గది బయట నవ్వులు విన్పించాయి. చేతి కర్రతో, వెనుకా ముందూ, జీతగాళ్ళు నడుస్తుండగా బయటికి వెళ్ళే జమీందారు కన్పించారు అందుకేనా ఈ నవ్వులు అనుకుంది.

"ఓ కొత్తకోడలుగారూ! పాత కోడండ్లు నిన్ను చూడటానికి వచ్చారు." శివరాం చెల్లెలుగా పరిచయమైన సీతాకోకచిలుక లోపలికి వచ్చింది.

"చాలా సంతోషం." అన్నది వున్నచోటునుండి లేవకుండానే. ఆ వెనుకాల ఇద్దరు స్త్రీలు వచ్చారు. పాతిక, ముప్పై వయసు ఉండవచ్చు. ఆడంబరమంతా వారి అలంకరణలోనే పలికిపోతుంది. వారికి తనేం తీసిపోకూడదని,

కూర్చునే కుర్చీలు చూపింది. వారి ముఖం ఎర్రబడటం గమ
నించక పోలేదు.

"ఎన్నాళ్ళు కాపురం?" ఒకామె వ్యంగ్యంగా అడి
గింది.

"మీతో పాటే నేనూ." అన్నది నవ్వుతూ.

"వాళ్ళు లక్షలతో వచ్చారు, ఆవిషయము తెలుసా?"

"ఇన్ని నగలు అరువు ఎవరూ ఇవ్వరు. వాటినిబట్టే
తెలుస్తుంది."

"షటప్"

"అడపడుచుగారూ! మర్యాద ఇచ్చి పుచ్చుకో
మన్నారు."

"ఛ. ఈలాంటిదానికి అడపడుచునా? నీలాంటివారు
కోటలో పాగా వెయ్యాలని వచ్చినవారు వారం రోజులకే వెళ్లి
పోయారు. మిడిసిపడకు. పదండి సిస్టర్-ఇన్-లాస్." చరచ
బయటికి వెళ్ళిపోయింది. విసురుగా వాళ్ళు వెళ్ళిపోయారు. 'గ
దేనే. మా నగలు, అలంకరణ చూచే, ఆత్మన్యూనతలో
కుంచించుకుపోలేదు' అనుకుని వెళ్ళిపోయారు.

తలుపులు బిగించుకుని తలగడలో ముఖం దాచుకు
తనివితీరా ఏడ్చింది. తనీపెళ్ళి ఎందుకు చేసుకున్నట్టు!
మీద కసితోనా? 'పద్దమ్మా., ఎంత డబ్బు ఉంటేమాత్ర
నీతిలేనివాడి కిస్తామా? పసితనముతో ఆవేశపడుతున్నావ
ప్రేమగా బతిమాలే పెదనాన్న గుర్తుకు వచ్చారు. "నా
కోపం అయితే, నీ జీవితం ఎందుకే పాడుచేసుకోవటము? ఇం
కంటె రెండెద్దులున్న రైతును చేసుకుంటే సుఖపడతావు



పెద్దమ్మ మాటలు చెవుల్లో గింగురుమన్నాయి. "డబ్బు
ఒక్కటే జీవితానికి సరిపడదే పిచ్చిమొద్దా! అతని కారుచూచి
మోసపోకు." రజని హెచ్చరిక గుర్తుకొచ్చాయి. అతనితో
తిరిగే స్త్రీల సంఖ్యకు అంతులేదన్న సత్యము పుండుమీద
ఖారం రాసినట్టుగా ఉంది. భవిష్యత్తు ప్రశ్నవాచకమై ఆమె
ఎదురుగా నిల్చుంది. ప్రేమ వివాహమా, కాదు. పెద్దలంగీక
రించిందా, కాదు. మరి? ఆలోచించలేకపోయింది. రాము
తలుపు తట్టేవరకు అలా కూర్చుండిపోయింది.

శివరామ్ స్నేహితులతో చిత్తుగా తాగి పన్నెండు
గంటల రాత్రి ఇల్లుచేరాడు. అతను రత్నపై ఎలా కసి తీర్చు
కోవాలా, అని ఆలోచిస్తున్నాడు. తలుపులు వేసి తన్నాలి;
అవును ఒక్కదెబ్బకు వందదెబ్బలు బదులు కొట్టాలి. కాని
అరిస్తే! తండ్రికి వినపడుతుందేమో? అలాగాదు. మరింకెలా?
మానసికంగా హింసించాలి. ఆలోచిస్తూ గదిలో అడుగుపెట్టి,
అక్కడే ఆగిపోయాడు. మంచముపై పడుకున్న రత్న పాదాలు
అతన్ని ముగ్ధునిచేశాయి. ఎందరో స్త్రీలను చూచాడు. ఈ
అందము గంధపు పరిమళం లాంటిది. పసుపు పూసిన పాదాలు;
పండిన తమలపాకుల్లా కన్పించాయి. వెండిమట్టెలు ఆ పాదా
లకు మరింత అందాన్ని చేకూర్చాయి. నుదుటిపై వేసుకున్న
చేయి మరింత ఆకర్షణీయంగా ఉంది. ఆకుపచ్చగాజులు ఆమె
చేతిపై అందాలను పొందుపరుచుకున్నాయి. ఆ అందమంతా
తన స్వంతం అనుకునేసరికి ఎక్కడలేని ఆనందం కల్గింది.
నెమ్మదిగా వెళ్ళి ఆమె పాదాలు ముద్దుపెట్టుకున్నాడు. అప్పు
డప్పుడే నిదురపోతుందేమో, ఉలిక్కిపడి లేచింది. చెదిరిన

ముంగురులతో, మత్తుగా వాలిన కళ్ళతో రత్న అపురూప సౌందర్యవతిగా కన్పించింది. అలాచూస్తూ ఆరాధనాపూర్వకంగా ఆమె పాదాలపై మత్తుగా వ్రాలిపోయాడు.

"ఛీ....ఛీ....అదేంపని!" పాదాలు లాక్కుంది.

"రత్నా!....నాగరత్నా...." అతనలాగే పైకి లేచి ఆమెను ఆక్రమించుకున్నాడు. బలమైన అతని చేతిలో రబ్బరు బొమ్మైఅయింది.

"మాట్లాడు....మాట్లాడు రత్నా...." ఆవేశంగా ఆమె శరీరమంతా చుంబించాడు.

"నేనంటే అసహ్యముకదూ?"

"ఊహుఁ...."

"నిజం....నిజమా!" అతను స్వమము మరిచిపోయాడు. అతన్ని ఆకర్షించి తనవాడిగా చేసుకోవాలని రత్న మరింత అందంగా నవ్వింది. అతను కరిగిపోయాడు.

మర్నాడుదయము లేచి శివరామ్ తనలోని మార్పుకు ఆశ్చర్యపోయాడు. ప్రక్కన రత్న కన్పించలేదు. అతను ఆమెను సాధించటానికి తిరిగి మార్గాలు ఆలోచించసాగేడు. చక్కగా ముస్తాబై రాముతో కాఫీ ట్రే పట్టించుకుని వచ్చింది రత్న. అతను ముగ్ధుడైనా మరుక్షణమే ప్రతీకారము గుర్తుకువచ్చింది.

"ఏయ్, ఏమిటా పొగరు! నీవు తెస్తే అరిగిపోయావా! నీకో దాసుడు కావాలా?"

"మరి దొరగారిని పెళ్ళాడాక, ఆమాత్రం దర్పం లేకపోతే ఎలా? రామూ నువ్వెళ్ళు" అతన్ని పంపి తలుపులు చేరవేసింది.



"నీ తాతగారి దివాణం అనుకున్నావేమిటి?"

"కాదు, భర్తగారిది" గుంభనంగా నవ్వింది. "మీకు బెడ్ కాఫీ అలవాటుందటగా. తీసుకోండి" అని, తియ్యగా మధురంగా మందహాసము చేస్తూ కప్పు నందించింది. కాదనలేకపోయాడు. అదే మొగవాడి బలహీనత. కాఫీ త్రాగాడు. తన గదివంక ఒకసారి చూచుకుని, ఆశ్చర్యపోయాడు. 'ఈ పొగరుబోతుపిల్లకు ఇంత నేర్పుఉందా' అని ఆమె కనుమరుగవగనే ఆమెను సాధించే మార్గాలు ఆలోచించసాగేడు.

## 6

"ఈ పాడుపిల్ల పెళ్ళిచేసుకుని తను అత్తవారింటికి వెళ్తూ మాకో అత్తగారిల్లు సృష్టించి పోయింది." కాఫీ చేస్తూ పదోసారి విసుక్కుంది రజని. సుందరమ్మ వెళ్ళిపోవటం వారికి తీరని లోపంగా ఉంది.

"అక్కా! కాఫీ చెయ్యటానికి యింత ఆలస్యమా!" సాధన విసుక్కుంది.

"అయ్యోతల్లీ! చెయ్యరామా! నీలా కషాయమైతే త్వరగానే చేద్దును. అంతా ఒడిదుడుకుపని."

"అబ్బో! నీపని నీవే మెచ్చుకోవాలి."

"అయితే కాఫీ కాచుకో" రజని అన్నీ వదలేసి బయటికి వచ్చింది. రజనికో గుణం వుంది. తనెలా చేసినా అందరు మెచ్చుకోవాలని. సాధనకు మరోగుణం ఉంది. యెదుటివారు యెంత బాగా చేసినా ఆ పని అవకతవకగానే కన్పిస్తుంది. సుందరమ్మ పెద్దదిక్కుగా వుండి అన్నీ చేసుకుపోతే యేం తెలియలేదు. ఇద్దరూ మూతిముడుచుకు కూర్చున్నారని, కిషోర్ కాఫీ కలిపి ఉప్మా చేశాడు. ఇదరికీ ఇచ్చాడు. సుందరమ్మపిన్ని కడుపుచల్లగావుండ! వీడికి మంచి తర్ఫీదు ఇచ్చింది అనుకుంది రజని. ప్రతిరోజు కిషోర్ వంటపని, పడ తన నెత్తిన వేసుకున్నాడు.

"ఒకేయ్ అన్నయ్యా! చక్రపాణిగారు వస్తారట, ఉప్మా, కాఫీ చేస్తావుటా?" గోముగా అడిగింది సాధన.

"అలాగేలే" ఆ రోజు రజనిని సినిమాకు వెళ్ళనిచ్చి సాధన చక్కగా ముస్తాబై పాణికోసం యెదురుచూస్తూ నిల్చుంది. మూడుగంటలకు వచ్చాడు పాణి.

"సారీ సాధనా! ఆలస్యం అయిపోయింది. నేను ప చేసే బడిలో పిల్లలకు హెడ్‌మాష్టరుకు ఏదో తగవుల వచ్చాయి. అంత పెద్దమనిషి. ఇంటికి వచ్చి, తగవు తీర్చమంటే కాదని యెలాఅనను?" అన్నాడు. పాపం అంతవరకు ఇంటా యన్ను ప్రసన్నం చేసుకోవటానికి కాళ్ళ, వేళ్ళపడి వచ్చాడని ఆమెకేం తెలుసు?

"ఆయనే మీఇంటికి వచ్చాడా?"

"యెవడికోసం వస్తాడు? పాణిగారు డబ్బుకోసం కాదు



పరవాకోసము వుద్యోగం చేసే మనిషని అందరికీ తెలుసు. వచ్చేయి; వ్యాపారమంతా దెబ్బతింటుందని నాన్నగారు వుత్తరాలపై వుత్తరాలు రాస్తున్నారు. వ్యాపారమంటే నాకు పరమ అసహ్యము సాధనా!"

"కూర్చొని మాట్లాడండి" అన్నది కుర్చీ చూపిస్తూ.

"కూర్చోవటమా! ఇంకా నయము, చీఫ్ మినిష్టర్ గారు ఈరోజే ఇంట్లో వుంటారు. ఆయనతో చెప్పి మా బడికి లాబొరేటరీ కట్టటానికి గ్రాంటు తెచ్చుకోవాలి."

"ఈపనులన్నీ పెట్టుకుని రాకపోతేనేం?" సాధన మూతి బిగించింది.

"నీకు కోపం వచ్చిందా సాధనా!" చిరుగా నవ్వుతూ ఆమె భుజాలపై చేయివేశాడు.

"మరి! వుదయంనుండి యెదురుచూస్తుంటే?"

"సాధనా! అలా చూడకు. నీ చూపులలో మత్తు మందు వుంది. సమస్తము నీ పాదాలదగ్గర సమర్పించాలని వుంది." నెమ్మదిగా అంటూ అరమోడ్పు కన్నులతో చూస్తూ ఆమెను దగ్గరకు లాక్కున్నాడు.

"అయితే సాయంత్రమువరకు ఇక్కడే వుండండి." అక్కయ్యకూడా సినిమాకు వెళ్ళింది. నేను ఎన్నోసాలుకు చెప్పి తప్పించుకున్నాను."

"నీవు కోరితే కాదనగల శక్తి లేదు సాధనా!" ఆమె పరవశించిపోయింది. అతన్ని కుర్చీలోకి త్రోసి, ఆతని పాదాల దగ్గర తను కూర్చుంది.

"వ్హాట్ ఈజ్ దిస్! నా కిలాంటి బానిసత్వమంటే గిట్టదు. ఇలారా." ఆమెను వడిలోకి లాక్కున్నాడు.

"సాధనా! స్త్రీ అంటే పూజనీయురాలు. రెండోసారి అలా కూర్చున్నావంటే నేను రాను."

"ఇంకేమయినా అనండి. రానంటే కోపం వస్తుంది."

"అండీ. రైలుబండీ! హాయిగా చక్రీ అని పిలువు."

"అలాగే." అలా సాగే కబుర్లకు అంతూ దరీ ఉండేవి కావు. తండ్రి చేర్పించాడని పి.యు.సి.లో చేరిందికాని సాధనకు ఇరవైనాల్గు గంటలు ముస్తాబు, పాణి ధ్యాసేతప్ప పుస్తకాలు తీసిన పాపాన పోలేదు. ఇటు కిషోర్ చదువు కుంటుపడుతూనే వుంది.

"అక్కా! వడ్డించేశాను....సాధనా! త్వరగా రా; నీ కిష్టమైన కూర" ఇలా కాలం గడుస్తుంది.

"ఒరేయ్ కిషోర్! కాస్త ఈ వాయిల్ చీరకు గంజి పెట్టరా....ఒరేయ్ అన్నయ్యా! త్వరగా వెళ్ళు; స్నో, పౌడరు అయిపోయాయి." ఆర్డర్లు ఇచ్చేవారు అక్కా, చెల్లెలు. యేపని చేయదగింది, యేపని చేయతగనిదో కిషోర్‌కు అర్థంకాదు. పనంటూ చేస్తే జన్మ తరించిందని భావించే రకం. పచ్చడి రుబ్బడందగ్గరనుంచి, పంచలు ఊడ్చడంవరకు శ్రద్ధగా చేసేవాడు. చివరకు పనిమనిషికూడా అతని పనితనాన్ని గుర్తించి తన పని తగ్గించుకుంది. ఇదివరకు ఏదైనా పని చెప్పాలంటే రజని రత్నకు జడిసేది. చెయ్యడానికి కిషోర్ జడిసేవాడు. ఇప్పుడా బాదరబందీలు ఏం లేవు.

అనుకోకుండా ఎస్.ఎస్. రావుగారు, ఆ ఆదివారం ఇల్లు



చేరాడు. జ్యేష్ఠ పుత్రిక సఖియలతో తెలుగుసినిమాకు వెళ్ళింది. కనిష్ఠ పుత్రిక ప్రియుడితో ఇంగ్లీష్ సినిమా కెళ్ళింది. వంశోద్ధారకుడు లుంగీపంచె మొత్తిపట్టుకుని బట్టలు ఇస్త్రీ చేస్తున్నాడు.

"ఏరా! పనిమనిషి. యెక్కడ చచ్చింది, నువ్వు చేస్తున్నావు?"

"మీరా నాన్నగారూ! యెప్పుడు వచ్చారు?"

"ఇప్పుడే వచ్చాను. నేను అడిగిన దానికి సమాధానము చెప్పవేం?" హుంకరించాడు. ఆయన హృదయము మండిపోతుంది. తన తండ్రి కరణం గుమస్తాగా చేసినా, తను ఇంజనీరయ్యాడు. తన కొడుకు ఏదో పెద్దవాడవ్వాలనుకుంటే, వీడు అడంగి ముత్తయ్యలా తయారయ్యాడు. పి.యు.సి.లో బొటాబొటి మార్కులు తెచ్చుకుని ఫస్టుక్లాసు అన్పించాడు. ఇంజనీరింగ్‌లో సీటు రాలేదు. అయినా బాధపడలేదు. బోలెడు మంది యువకులు బి.ఇ. పట్టా పుచ్చుకొని పొట్ట లోతుకుపోగా తిరిగినవాళ్ళని చూచాడు. అందుకే బి ఎస్సీ లో చేర్పించాడు. అతని పథకాలు ఆకాశానికి నిచ్చెనలు వేస్తుంటే కుమారుడేమో, నేలపై ప్రాకుతున్నాడామె!

"అది ఇంకా మూడిళ్ళలో పనిచేయాలంట...."

"చేస్తే నీకేం? తీరిక లేకపోతే దానమ్మ మరొకత్తి."

"పనివాళ్ళు చేస్తే సాధనకు నచ్చదు."

"ఏడ్చావు. నా కడుపున చెడబుట్టావుకదరా..." అప్పటికి అంతే అని ఊరుకున్నాడు. సాయంత్రం కొడుకు కుంపట్లో బొగ్గులు వేస్తుంటే అపరదూర్వాసుడే అయ్యాడు. అతనికి

చికాకుమెత్తించిన మరోవిషయము సుందరమ్మ అనుపస్థితి.

"ఓరీ అప్రాచ్యుడా! అదేం పనిరా?"

"రోజూ చేసే పనేగా!" అతనితల తిరగసాగింది. అతను చూస్తుండగానే వంట పూర్తిచేశాడు.

"ఒరేయ్ కిషోర్!" రజని కంఠము బయటి మెట్ల హాల్లోంచి విన్పించింది. "మా నీరద, చంద్ర వచ్చారు. కాస్త టీ పెట్టించవూ?" తండ్రి లోపల వున్నాడని ఆమెకేం తెలుసు. కిషోర్ ఒబీడియెంటుగా అక్క ఆజ్ఞ అమలు జరిపాడు.

"వెళ్తామే చీకటి అయింది, అమ్మ ఎదురుచూస్తుంది." చంద్రం లేచింది. "అలాగే..." వెనుతిరిగింది రజని. స్నేహితురాండ్లు నవ్వుకోవటం విన్పించి ముఖం మలినమయింది

"ఆ అబ్బాయి కొజ్జాలరకమేమోనే నీరూ?"

"నాకూ అదే అనుమానం. నాకయితే నవ్వాగలేదు అతనివాలకంచూస్తే. రజని ఏమనుకుంటుందోనని ఊరుకున్నాను."

'రజని బి. ఎస్సీ. వెలగబెడుతుందికదా. ఆమాత్రం తెలివి లేదుటే...." భోజనాలగదిలోకి తిర్గి వచ్చింది. తన స్నేహితురాళ్ళని ఏకిపారెయ్యాలన్పిస్తుంది. తలకు చేతులు పెట్టుకుని కూర్చున్న తండ్రిని చూచి గతుక్కుమంది.

"రజనీ! ఆడపిల్లలని అపురూపంగా చూచుకుంటే బాగా గడ్డిపెట్టావు. అయ్యాయా పికార్లు! ఆ మహారాణి ఏదీ?"

"క్రొత్తగా సినిమా అయితేనూ...."

"వెళ్ళొద్దని అనలేదూ, సినిమావంకన వంట, వార్పు,



చివరకు చీరలు పుతకడం ఆ అమాయకుడికి అప్పగించి మీరు వెళ్తారా!"

"కాదు నాన్నా!...."

"నాకేం చెప్పొద్దు...." రజని కంటనీరు పెట్టుకుంటూ వంటయింటివైపు వెళ్ళింది. గిన్నెలు శబ్దం చేస్తూ తను పని చేస్తున్నానని తెలుపసాగింది.

"ఏంటక్కా! పనిలేకపోతే ఏదో చదువుకోరాదూ? వంట యిల్లు తిరగదోయ్యటం ఎందుకు?" అమాయికంగా అన్నాడు.

"ఒరేయ్, నేను ఆడపిల్లనురా; వంటిల్లు తిరగదోసినా మరగబోసినా నా యిష్టం. నువ్వెవడవు? అన్నింటికి తగుదునమ్మా అని తయారవుతావు." తండ్రికి వినిపించేలా కసురుకుంది.

"భోజనానికి లేవండి నాన్నా!"

"ఊఁ....సాధనకూడా రానీ." పన్నెండు గంటలయినా సాధన రానేలేదు. "రజనీ! మొదటి సంతానము బాధ్యత లేమిటో తెలుసా?"

"........"

"సినిమాలు చూడటం, స్నేహితులతో వాదించటం-" కిషోర్ కునికిపాట్లు పడుతూ గొణుక్కున్నాడు.

"సాధన ప్రతిరోజూ ఇలా లేటుగానే వస్తుందా?"

"ఈరోజే నాన్నా...." నీళ్ళు మింగింది.

"ప్రతి ఆదివారం చక్రపాణిగారే వచ్చి, శుబ్బరంగా మనింట్లోనే కబుర్లు చెప్పేవారు. ఈ వారమే చెల్లాయి వెళ్ళింది."

"చక్రపాణితో వెళ్ళిందా?" ఆయన రక్తం మస
సాగింది. స్వేచ్ఛగా మొగాడితో తిరిగే ధైర్యం వచ్చిందా తన
పిల్లలకు.

"రజనీ! ఈ నాటకం ఎప్పటినుండి?"

"నాకు తెలియదు నాన్నా. నేను సినిమాకు వెళ్లి
వచ్చేవారేమో."

"వచ్చేవారేమో అంటున్నావ్! సిగ్గులేదూ! నువ్వు
యింట్లో ఉండీ దండగ." అతని మనసు మాటిమాటికి సుంద
రమ్మవైపే మళ్ళింది. "సుందరిఉంటే ఇలా జరిగేదా!" బాల్క
నీలో పచార్లు చేస్తూ, బయటికి చూస్తున్నాడు. మరో అరగం
టకు టాక్సీ ఆగింది. సాధన దిగింది. నిశ్శబ్దంగా ఉన్న వాతా
వరణంలో క్రింది మాటలు స్పష్టంగా వినిపించాయి.

"ఛీరియో డార్లింగ్! రాత్రంతా నీ తలపులతోనే గడ
స్తుంది."

"నాకుమాత్రం మళ్ళీ ఆదివారంవరకు అసలు ఏ
చెయ్యబుద్ధి కాదు. మధ్యలో రాకూడదూ!"

"ఎన్ని పనులు! నిన్ను చూచిన క్షణ మెలాంటిదో
కాని అమూల్యమైన కాలమంతా నీతోనే గడుపుతున్నాను."

"ఉద్ధరిస్తున్నావ్!" కసిగా అనుకున్నాడు రావ్.

"ఓ.కే." టాక్సీ కదిలిపోయింది. సాధన విలాసంగా
పర్సుతీసి బయటినుండి తాళం తీసుకుని లోపలికి రావటంచూచి
బాల్కనీ వదిలి మెట్లదగ్గర కొచ్చాడు ఎస్.ఎస్. రావు. తండ్రి
కూతుళ్లు ఒకరినిచూచి ఒకరు నిశ్చేష్టులయ్యారు. అనుకోకుండా
నాన్న ఎందుకు వచ్చాడా అని సాధన. ఏదో తిరుగుతుంద



కుంటే వ్యవహారము చేతులుదాటిపోయిందని తెలిపే కూతురి
అవతారం చూచి తెలుసుకున్నాడు. చెదరిన ముంగురులు, నలి
గిన దుస్తులు, బుగ్గలు కందిపోయి, ఆమె తన కన్యాత్వాన్ని
కోల్పోయిందనే సత్యాన్ని చాటుతున్నాయి. అక్కడ ఒక్క
క్షణం నిలబడినా, తనను తాను నిగ్రహించుకోక, కూతుర్ని
చంపగలననే భయము పట్టుకుంది. వెంటనే గిరుక్కున తిరిగి తన
గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకున్నాడు.

సాధన భయపడింది. తండ్రి తిడితే బావుండును. అయినా
అకస్మాత్తుగా చెప్పా పెట్టకుండ ఈయన దిగుతారని తనకేం
తెలుసు. కిషోర్ తప్ప ఆ రాత్రి ఎవరూ నిద్రపోలేదు.
రావ్‌కు ఏం తోచటంలేదు. కనీసం సుందరమ్మ అయినాఉంటే
సలహా యిచ్చేది. మొదటి బస్సుకే నాగార్జునసాగర్ వెళ్లాడు.

"రెండు రోజులు క్యాంప్ అని అప్పుడే వచ్చారేం?"
తలుపు తీస్తూ అడిగింది ధనలక్ష్మి.

"ఒక సంతోషవార్త నీ చెవిన వేద్దామని. మనము
త్వరలోనే తాత, అమ్మమ్మలం కావచ్చు" అన్నాడు
వ్యంగ్యంగా.

"అదేమిటండోయ్! ఈ డొచ్చులు ఎందుకు? నాగ
రత్నంకు నెల తప్పిందా!"

"తప్పింది....మన రాతలు దారితప్పేలా ఉన్నాయి.
మన కనిష్ఠ పుత్రిక ప్రేమిస్తుందే, ప్రేమ...."

"ప్రేమకు, మనము అవ్వ, తాతల మవడానికి సంబంధం
ఏముందండీ! ఈకాలం పిల్లలకు; కాలేజీ కోర్సులో ప్రేమ
ఒక సబ్జెక్టే కదా."

"అయ్యో రాత. ఒట్టి ప్రేమకాదే, వాడితో విచ్చల... విడిగా తిరుగుతుంది."

"సతుకు చదివారు. పదాలు యెలా వాడాలో ... యకపోతే యెలా? విచ్చలవిడి అనకపోతే ఘాటుప్రేమ ... రాదూ."

"ఘాటుప్రేమో, మోటుప్రేమో నాకు తెలియ... కర్తవ్యము ఏమిటి? తల పగిలిపోతుంది."

"యెంత నంగనాచమ్మో నా మొగుడు! ఈవో... పిల్లల ముందు విచ్చలవిడిగా తిరిగి ఆ సుం...."

"చాల్లే...." మధ్యలో విసుగ్గా త్రుంచేశాడు మ...

"అంతే లెండి. తన తప్పులు ఎప్పుడూ కప్పిపు... కుంటూ, పిల్లల తప్పులు వెతకాలి. అయినా ఆ వ... అటువంటిది. ముగ్గురు మరాఠీల సినిమాలో నాగేశ్వర్రా... చూచేను. నేను అలాంటివాడినే ప్రేమించాలని అ... న్నాను....ఏమిటో జీవితం, చెంపలు నెరిసి నేను ముస... నయ్యాను. అత నింకా కుర్రాడే...." ఏదో వూహాలో కా... తేలిపోసాగింది ధనలక్ష్మి.

"ఈ ఆడవాళ్ళు అమ్మమ్మలవుతున్నా మనసుకు ... బూజు వదలదు." అనుకున్నాడు రావ్. వెంటనే ... హైద్రాబాద్ ప్రయాణం అయ్యాడు. అతను మొదటిసా... ఆడపిల్లలను కన్నందుకు బాధపడ్డాడు. మన పెద్దలు బా... వివాహాలు యెందుకు ప్రోత్సహించారో ఈనాడు తె... కున్నాడు." చక్రపాణికాళ్ళు, చేతులు పట్టుకుని, పెళ్ళికి ... చాలి. ఇవొకందుకు మంచికే వచ్చింది. కాని కట్నం లే...



పని జరిగిపోతుంది." అనుకున్నాడు. రజని ప్రశ్నవాచకంలా యెదుట నిల్చింది.

"మీరు నా మాట నమ్మటం లేదులావుంది మామగారూ, నాకు కట్నాలు కానుకలంటే అసహ్యం. కాని ఏం చెయ్యను చెప్పండి. తల్లి, తండ్రులకంటె ఏఆదర్శం గొప్ప కాదు. తండ్రిమాట నిలపటానికి శ్రీరామచంద్రు డేంచేశాడు? ఆహా! శ్రవణకుమార్ మాటేమిటి?........అలా అని మీ అమ్మాయిని కాదనను. నాన్నగారు పాతిక వేలతో సంబంధం కుదిర్చారు. నేను మీ అమ్మాయి విషయము చెబితే చూడబ్బాయి అదే పాతిక వాళ్ళిస్తే నాకేం అభ్యంతరం లేదు. అన్నాడు." అనర్గళంగా చక్రపాణి చెప్పిన ఉపన్యాసం విని రావే కాదు, రంగారావు, గోపాల్ కూడా దిమ్మరపోయారు.

"పాతిక వేలా?"

"మీలాంటి సివిలింజనీర్లు అలా మాట్లాడితే యెలాగండీ. క్యాష్ లేకపోతే....ఇల్లుందిగా...." ఈసారి రావు మరీ తెల్లబోయాడు.

"ఒరేయ్! వున్నొక్క ఇల్లు నీకిచ్చి ఆయనేం చేస్తాడురా!" రంగారావు కలుగజేసుకున్నాడు.

"ఓరీ పిచ్చిరంగా, నువ్వెందుకు పనికివస్తావురా! ఆయనకేం; ఆరు నెలలు తిరగకుండా మరొకటి కొంటాడు. అంతా ఇవ్వమనలేదుగా– సగం ఇచ్చినా చాలు." రావుగారు అయోమయంలో పడ్డారు. ప్రేమవ్యవహారము కానీ ఖర్చు లేకుండా చెళ్ళనుకుంటే ఇదేం తద్దినం! అని వాపోయాడు. సాధనను చంపాలన్నంత కోపం వచ్చింది. పరువు మర్యాదలకన్న ఇల్లేం

గొప్పది కాదు అనుకున్నాడు. రంగారావు చికాకుగా అవతల లేచిపోయాడు. తండ్రి స్వయంగా అడిగితే ఫరవాలేదు కాబోయే పెళ్ళికొడుకు ప్రేమంటూ అఘోరించి, సిగ్గు బి యము లేకుండా కట్నాల బేరం సాగించడం అతనికి సహి రాము గిట్టలేదు.

"సరే. మీనాన్నకు ఇల్లు చూపించు. పాతికవే చెయ్యకని పేచీ రావచ్చు."

"అలాంటిదేం ఉండదులెండి. నేను చెపుతాగా!" చక్రపాణి హామీ యిచ్చాడు.

"మంచిది. ముహూర్తం రజనికి వరుడు కుదిరా పెట్టుకుందాం. లోకం నోరు పట్టలేం. పెద్దమ్మాయి కేంలో మో, అందుకే పెళ్ళి కాలేదంటారు."

"అహా...." చక్రపాణి ఆలోచనలో పడ్డాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే మా రంగడిని అడగాల అతను కట్నాలు కానుకలంటూ తొందరపెట్టే మనిషికాదు చక్రపాణి మాటలు పూర్తి కాకపూర్వమే గోపాల్ ఫక్కు నవ్వాడు.

"ఏంరా?"

"ఏం లేదు. మనుష్యుల స్వభావం చూస్తున్నాను."

"ఏడ్చావ్. ఏమంటావు మామగారూ!" గోపాల్ వంక కొరకొర చూచి రావుగారిని అడిగాడు.

"చూడండి. అమ్మాయిని ఓ మాట అడుగుదాం" అని త్వరగా వాకి గడివదిలి ఇంటికి వచ్చాడు. అతని మ



సంతా గందరగోళంగా ఉంది. అతని వెనకాలే రెండో బస్సులో వచ్చిన ధనలక్ష్మి ఆదుర్దాగా యెదురు వచ్చింది.

"ఏమైందండీ!"

"యెవరికి?"

"అయ్యో రాత. సాధన పెళ్ళివిషయము."

"మనమ్మాయి ప్రేమఖరీదు పాతిక వేలు."

"తిన్నగా చెప్పి ఏడ్వకూడదూ!"

"తిన్నగా చెబుతున్నాను విను. అబ్బాయి చాలా మంచివాడుకాబట్టి పాతిక వేలు అయినా, మన సగం మేడ యిచ్చినా అమ్మాయి మెళ్ళో మంగళసూత్రం ముడివేస్తానన్నాడు. మరొకరయితే, నాతో తిరిగినట్టే మరెందరితో తిరిగిందో. వద్దు పొమ్మనేవారు...."

"యెంతాశ! ఓ ఇంజనీరుకాదు, ఓ డాక్టరుకాదు, బోడి పంతులు...."

"చాల్లే. ప్రేమించేటప్పుడు మీ అమ్మాయి ఆలోచించ కూడదూ! ఈకాలంలో డిగ్రీలతో పనిలేదు. బుర్ర ఉన్న వాడిదే రాజ్యం. ఏదీ రజనిని పిలువు" అన్నాడు. దగ్గరలోనే నిలబడి అక్కా చెల్లెళ్ళు అంతా వింటూనే ఉన్నారు.

"ఏమిటి నాన్నా?" రజని ముందుకు వచ్చింది.

"మీ ఇద్దరి పెళ్ళిళ్ళూ ఒకేసారి చెయ్యాలని ఉంది. చక్రపాణి స్నేహితుడు రావున్నాడు చూచాయగా, అతన్ని గూర్చి నీఅభిప్రాయం ఏమిటి?"

"నాకు.... నాకు యింకా చదవాలని ఉంది నాన్నా."

"నాకూ చదివించాలనే ఉండేదమ్మా, కాని పరిస్థితు
ఇలా వచ్చాయి."

"మీ యిష్టం" అన్నది.

"మరి ఈవిడకి సగం, ఆవిడకి సగం మేడిచ్చి పంచేద్దా
మని" ధనలక్ష్మి అడిగింది.

"వాడికి పెళ్ళి చేద్దాం. కట్నం ఓ ఇల్లు అడుగుదాం"
అన్నాడు వెటకారంగా. సాధనకుమాత్రం చాలా బాధగా
ఉంది.

"నువ్వు నా నట్టింట అడుగుపెడితే చాలు సాధనా
నా జన్మ ధన్యమవదూ?"

"కట్నాలకు అమ్ముడుపోయే కుర్రాళ్ళంటే నా
పరమ అసహ్యము."

"ఆదర్శాలను అమ్ముకుని బ్రతికేకంటె కూలి చే
టము మేలు" యిలా అన్న చక్రపాణి మాటలు సి
మాటలా!

రంగారావుతో రజనిపెళ్ళి స్థిరపడింది. చక్రపా
సాయం చేస్తే నేం, రావుగారి అంగీకారమైతే నేం. కులాల
గోత్రాలు సరిగ్గా కుదిరాయి.

"నాకు కట్నాలు, కానుకలు, ఆడంబరాలు గిట్ట
చాలా సింపుల్ గా చెయ్యండి" రంగారావు చెప్పాడు. రా
ఉప్పొంగిపోయాడు. పెళ్ళిపనులు చురుకుగా సాగుతున్నాయి

"నా ఫ్రెండ్స్ అందరూ, మీ మామ ఏంస్కూ
కొంటున్నాడు. అని అడుగుతున్నారండీ! సాయంత్రం ఆ
అబిడ్ సెంటరుకు వస్తారా?"



"ఊc." అన్నాడు. తప్పదుగా.

"రంగారావుకూ కోనండి. అతను అడుగలేదని ఊరుకుం
టానా!" ధనలక్ష్మి అన్నది చక్రపాణి వెళ్ళిపోయాక.

"అతను అడుగలేదని ఉదారంగా మాటుగుడ్డ దేనికమ్మా,
అదే వదులే" నిష్ఠూరంగా అంది రజని. భార్యాభర్తలు తెల్ల
బోయారు. రజని నోటిగుండా అలాంటి మాటలు రావటం
ఆశ్చర్యంగా తోచింది.

"అసలు నీ ఉద్దేశం ఏమిటే?" తల్లి అడిగింది.

"నా ఉద్దేశం ఏముంది! అతని వెనకాల తాతలు సంపా
దించిందేంలేదు. పెళ్ళి అవుతూనే, బి. ఇడి. చేస్తాను...."

"అప్పుడే అంత గతేం పట్టిందే." ధనలక్ష్మి అంది.

"అదంతేలే అమ్మా, ఆయన జీతం ఇంటద్దెలకే సరి
పోదు." కూతురు మాటలకు ధనమ్మ తెల్లబోయింది. బ్రహ్మం
గారుచెప్పిన కాల మిదేకాబోలు అనుకుని భర్తవంక
చూచింది.

"ఊc....నిజమే ధనం. ఇద్దరూ మనముకన్నపిల్లలే. అది
గారని ఒకరికి ఇల్లుయిచ్చి, రెండోవారికి మొండిచెయ్యి చూప
టం ఏం బావుండలేదు."

"అంటే మిగిలిన సగం రజనికి యిస్తారా?"

"అంతే...." అక్కడినుండి లేచిపోయాడు. సాధనకు
సంహారం, కాబోయే భర్తపట్ల విపరీతమైన నిరసన ఏర్పడింది.
అక్కనుమాత్రం తప్పు ఎలాపడుతుంది!

ఏఒక్కటీ తక్కువ కానివ్వలేదు చక్రపాణి. లౌకికంగా,
అతితెలివిగా అన్నీ జరిపించుకున్నాడు. అతనితోపాటే

రావున్నా. తల్లి దండ్రులకు బాధగావున్నా, కిషోర్‌కు చీమ కుట్టినట్టుకూడా లేదు.

"నా తండ్రే ఏం లేనివాడయ్యాడు." ధనమ్మ కన్నీరు కార్చింది.

"పరవాలేదులే అమ్మా, మీరున్నారుగా." అన్నాడు తేలికగా. ఒకరోజు ముందు రజనిపెళ్ళి రెండోరోజు సాధన పెళ్ళి జరిగింది. వివాహానికి నాగరత్నం భర్తతో వచ్చింది. సుందరమ్మ కూతుర్ని కౌగలించుకుని దుఃఖించింది.

"ఎంత చిక్కిపోయావు తల్లీ! ఆయింట్లో నీ కేం బాధలు లేవుగా?"

"నా కేం బాధలమ్మా. మనసాంప్రదాయాలు యెంత కఠినమైనవి. కన్నకూతురికి దూరంగా ఉండాలనే నియమాలు తల్చుకుని బాధపడతాను." అన్నది.

"రత్నా!" రావుగారి హృదయం అర్థమైంది.

"పెద్దనాన్నా!" అతని చేతులలో ఒదిగిపోయింది. స్వార్థపూరితంగా ప్రేమించినా, అతనిప్రేమలోనే తండ్రి ప్రేమను దర్శించిందామె.

"అమ్మా! ఆ నరకంలో యెలా వుంటున్నావు! నువ్వెళ్ళినరోజు అతని ప్రవర్తనా, ఇంటివారి ప్రవర్తనా చక్రపాణి చెప్పాడమ్మా"

"ఓ....అది తాత్కాలికమేలే పెదనాన్నా! యెవరింటి పద్ధతులు వారివి. ఒకేసారి మనము మార్చగలమా....అదిగో పెద్దమ్మ...." అతని చేతులు విడిపించుకుని ముందుకు వెళ్ళింది. ఆ యింట్లో రత్నం విపరీతంగా ప్రేమించేవ్యక్తి కిషోర్.



"రత్నా! ఉండు బొట్టు చెదిరిపోయింది." యెంతో ఓపికగా రత్న బొట్టు సరిచేశాడు. రత్నకళ్ళు నీటితో నిండిపోయాయి.

"నీలో యింకా పసితనము వదలలేదురా అన్నయ్యా."

"నీలోనూ వదలలేదే! కళ్ళల్లో నీళ్ళెందుకు? వెళ్ళిం దగ్గరనుండి యిప్పుడా రావటం?" అన్నాడు నిష్ఠూరంగా.

"నువ్వెన్నిసార్లు నన్ను చూడాలని వచ్చావు?"

"రావాలంటే......ఊఁ మరి శివరామ్‌గారేమో యెప్పుడూ బయటే ఉంటారట. నువ్వు ఏడుస్తూ ఉంటావేమోనని భయం వేసిందే."

"నీ మనసు మైనపుముద్దరా...." అన్నది కళ్ళు ఒత్తుకుంటూ. రజని, సాధన ఉన్నచోటికెళ్ళి సరసాలు సాగించింది.

"చిత్రంగా వుందికదూ. ముగ్గురము ముగ్గురు స్నేహితులను పెళ్ళాడుతున్నాము."

"ఊఁ...."

"ఏమిటే అక్కయ్యా! ప్రేమించి పెళ్ళిచేసుకుంటూ యిదింత నీరసంగా ఉందేమిటి?" రజనివంక తిరిగింది.

"దాన్నే అడగరాదూ."

యెవరు ఎంత అల్లరిచేసినా పేలవంగా నవ్వింది సాధన. ఆమెకు ఏవిషయములోనూ ఆసక్తిలేదు. లాంఛనప్రాయంగా యెవరి అత్తవారిళ్ళకు వారు వెళ్ళిపోయారు. ధనమ్మ త్వరగా ఇల్లు ఖాళీచేసింది. అల్లుళ్ళకు సామాన్లు మావేనంటే వదిలివేయాల్సిందే.

"పెదనాన్నా! ఇప్పటికైనా అన్నయ్యను కాస్త మనిషిగా బ్రతికేలా చూడు. అక్కా.. చెల్లీ అంటూ వాళ్ళదగ్గర వదిలితే అంట్లుతోమటానికే పనికివస్తాడు." "నన్నేం చెయ్యమంటావు రత్నా?" అన్నారు ఆయన. గాలితీసివేసిన బెలూన్‌లా ఉందాయన పని.

"హాస్టల్లో ఉంచు పెదనాన్నా! నల్గురినీ చూచి నేర్చుకుంటాడు."

"నా సంపాదనంతా వాడి ఫీజులు మింగేస్తున్నాయి...."

"అయితే ఏమయింది? మీరు ఇక సంపాదించేది అతనికేకదా. తెలివిలేని డబ్బు ఎందుకు? అతను మొగవానిలా బ్రతికి కూలిచేసుకున్నా సుఖపడతాడు."

"సరే అలాగే చేస్తానమ్మా" హామీ ఇచ్చారు.

"ఒరేయ్ అన్నయ్యా! వారానికోసారి రావాలిరా." కిషోర్ చేత ప్రమాణం చేయించుకుని రత్న వెళ్ళిపోయింది. అందరూ ప్రయత్నం చేసికూడా ఆమె సంసారజీవితం యెలా గడుస్తుందో తెలుసుకోలేకపోయారు.

శివరామ్ అప్తులంతా ఉలిక్కిపడ్డారు. అరునెలలు దాటినా, ఈసారి శివరామ్‌గదిలో తిష్ఠవేసిన అమ్మాయి కదలకపోవటం వారిని ఉలికిపడేలా చేసింది. అయితే అందరికంటె యెక్కువగా ఆరాటపడింది తల్లి. సమకాలికులైన దొరలెందరో తమ పిల్లలను ఇవ్వటానికిసిద్ధంగా ఉన్నారు. అలాంటివారిని ఒదిలి ఈ అనామకురాలా తనకోడలు! అదీకాక ఈ మధ్య శివరామ్ త్వరగా గూడు చేరుకుంటున్నాడంటే, అది ఆ అమ్మాయి చాతుర్యమే. ఏదో ఒకటి చేయాలి....త్వరగా



ఆమె భర్తగదిలోకి వెళ్ళింది. రాజా శ్రీపతి శివరామ్ పితృదేవులు హుక్కా పీలుస్తున్నారు.

"ఏమండీ" అన్నది ఆదుర్దాగా.

"ఏమిటి రుక్మిణీ! చాలా ఆందోళనగా ఉన్నావు. అమ్మాయికి సంబంధాలు చూడటంలేదనా?"

"అమ్మాయిసంగతి కాదండీ, చినబాబు యెవరో అమ్మాయిని తెచ్చి యింట్లో పెట్టాడు. ఇదివరకులాగే ఏ క్లాసుమేటు అమ్మాయిలో అనుకున్నాను. ఆ పిల్ల అందరిపై అధికారం చలాయిస్తుందట. ఇంట్లో ఇదో గోల అయింది." ఆమె అంటుండగానే గుమ్మము పరదా తొలగింది. "క్షమించండి" తలపైకి చెంగు లాక్కుంటూ (ఇది హైద్రాబాద్ చుట్టూ నివసించే దొరల సాంప్రదాయము) రత్న వచ్చింది గదిలోకి. దంపతులిరువురూ ఆశ్చర్యపోయారు.

"మీతో మాట్లాడాలని వచ్చాను. అభ్యంతరమా?" మామగారివంక చూచింది.

"అభ్యంతరం యెందుకుండదూ! నీ వీ యింట్లో ఉండటమే మాకు అభ్యంతరం." అన్నది రుక్మిణి.

"నాకీ యింట్లో ఉండటం అభ్యంతరమే. మనుషుల్ని మనుషులుగా చూడరు" నిర్భయంగా అంటున్న యువతిని ఈసారి తేరిపార జూసింది రుక్మిణమ్మ. అందము, ఆకర్షణలో మాత్రం లక్షలు తెచ్చిన కోడళ్ళు దిగదుడుపే అనుకోకుండా ఉండలేకపోయింది.

"అట్లయితే వెళ్ళిపోవచ్చుగా" అన్నది వెటకారంగా.

"వెళ్ళిపోవచ్చు. ఉమ్మడిగా, మామగారి హయాములో జరుగుతున్న దినచర్య ఇలాగే జరగాలని. నామూలంగా కుటుంబము వేరుకావటం ఇష్టంలేదు." నిర్భయంగానే చెప్పింది రత్న.

"ఏమిటీ! యెంత ధైర్యం నీకు....ఏమండీ వింటున్నారా! ఈ గతిలేనిదాన్ని కుటుంబసభ్యురాలుగా యెవ రంగీకరించారట!" తీవ్రంగా అంది.

"యెవరంగీకరించినా, మానినా కావల్సినవారు తీసుకు వచ్చారు."

"కావల్సి కాదు. నీకు బుద్ధి చెప్పటానికట."

"నాకు బుద్ధిచెప్పటానికి నాలో ఏంలోపం కన్పించిందట!" రత్న మామగారివైపు తిరిగింది. "మామగారూ! డబ్బు సంపాదించి యెవరిమానాన వారిని వదలివేయటం గొప్ప పనికాదు...." రత్న మాట పూర్తికాక పూర్వమే ఆమె చెంప చెళ్ళుమంది.

"యెంత పొగరే....నీకు ...." కోపంతో ఊగిపోతుంది రుక్మిణి. రత్నమాత్రము చెంప తడుముకుంటూ నిబ్బరంగా నిల్చుంది."

"రుక్మిణీ! ఇలావచ్చి కూర్చో." శ్రీపతిగారి పిలుపువిని అటు వెళ్ళింది. "చూడమ్మా! పిల్లలకు పెళ్ళిళ్ళు జరిగేటప్పుడు తల్లిదండ్రుల ప్రమేయము ఉండదా! అబ్బాయి కల్లబొల్లి మాటలకు ప్రేమమైకంలో పడిపోవటం తగునంటావా?"

"క్షమించండి. నాకు తండ్రిలేకపోయినా కట్టుదిట్టాలలోనే పెరిగాను. ప్రేమలు, షికార్లు అంటే అసహ్యము. మీ అబ్బాయిగారే మా పెదనాన్నను స్వయంగా ప్రాధేయపడి పెళ్ళి చేసుకున్నారు. ఆయనను నేను యెరుగను...."

"యెంత నంగనాచివే తల్లీ. వాడితో పోట్లాడి చెయ్యి చేసుకోలేదా? పిచ్చివాడు ఏ యెత్తులు తెలియక...." రుక్మిణమ్మ వాపోయింది.

"మీకెంతవస్తే అంత మాట్లాడటం మంచిదికాదు. యెత్తులు, యెత్తుగడలు మీ అబ్బాయివంతు. రోజుకో అమ్మాయి జీవితం నాశనంచేసి, ఖర్మమూడి అది తల్లి అయ్యే స్థితి ఏర్పడితే తప్పించుకునే యెత్తులు వేస్తారు. మార్కెట్టుకు వెళ్ళిన నన్ను వెంటాడి అమర్యాదగా ప్రవర్తిస్తే, తప్పించుకోవటంకోసం అలా చేశాను. తల్లి, తండ్రులుగా పిల్లలను దారిలో పెట్టటం మీ బాధ్యతకాదా! ఈ మేడ ఓ బంగారు పంజరము. అంతస్తులకోసము ప్రాకులాడే పెద్దలు మీ యింటికి ఆడపిల్లను కట్నాలతో యిస్తారు, దాసదాసీలతో, తమకే అర్థంకాని అహంకారం హోదాతో. ఆడంబరంగా జీవిస్తామనుకుంటారు. కూర్చుని తింటే గుట్టలుకూడా వుండవు. అవి తరిగిపోయిననాడు...." నిర్జీవంగా నవ్వింది. "గౌరవప్రదమైన యాచన మిగిలిపోతుంది....."

"ఏమండీ....అలా వింటున్నారు." ఆవేశంగా అరిచింది రుక్మిణమ్మ. లేచబోయిన ఆమెను వారించాడు.

"జీవితసత్యాలను తెలుసుకోవటంలో తప్పులేదు ..." ఆయన కళ్ళముందు నవాబ్ మహియుద్దీన్ కుటుంబం మెదిలింది. నేతివరదలు పారిన ఆ యింట్లో నేడు రెండు పైసల టీ

పోడి, నాల్గు పైసల పంచదారతో కషాయంలాంటి టీ త్రాగుతున్నారు. నవాబ్ కొడుకులలో ఒకడు గౌరవప్రదమైన యాచన చేస్తున్నాడు. రెండోవాడు పాతబట్టలు అమ్ముకుంటాడు చార్ మినార్ వద్ద. మూడోవాడు ఘరానా దొంగతనాలు చేస్తాడు. శ్రీపతిగారు శారీరకంగా నిలద్రొక్కుకున్నా మనసు ఆకులా అల్లాడసాగింది.

"వీల్లేదు...." అతని ఘీంకారము విని ఇద్దరు స్త్రీలు అదిరిపోయారు. మళ్లీ వాస్తవములోకి వచ్చారు.

"నువ్వింక వెళ్ళవచ్చు. పెద్దవారిని యెంతనోటికివస్తే అంతమాట అనెయ్యకు...." అని లేచి ఏదో పని ఉన్నట్లు డ్రాయరు సొరుగులు వెతుకసాగాడు. "క్షమించండి...." తిరిగి తన గదిలోకి వచ్చింది. కిటికీ ఊచలు పట్టుకుని అలా యెంతసేపు నిల్చుందో తెలియదు. తలుపు గట్టిగా పడేసరికి ఇటు తిరిగింది. రుద్రుడిలా శివరాం నిల్చున్నాడు.

"నాన్నగారి యెదుటికి వెళ్ళే సాహసమా!" పళ్ళు కొరుకుతూ చెయ్యియెత్తాడు. అలాగే ఆగిపోయాడు. రత్న చూపులలో ఏమంత్రముందో మరి! వెనుకకు తిరిగి, విసురుగా వెళ్ళిపోయాడు. చాలాసేపు అతనికోసము చూసింది. తిరిగి రాలేదు. ఓ వేడినిట్టూర్పు వదిలింది. వర్షం వచ్చేలా ఉంది. గదంతా ఉక్కగా వుంది. నెమ్మదిగా ప్రక్కతలుపులు తీసుకుని తోటలోకి వెళ్ళింది. ఏమిజరుగుతుందో, జరగనుందో అంతా అగమ్యగోచరంగా వుంది వెళ్ళి సిమెంటు చప్టామీద కూర్చుంది. ఉదయం చూచిన విషయమే పదేపదే గుర్తుకు వస్తుంది. ఆ విషయమే మామగారితో చెప్పాలనుకుంటే పరిస్థితులు మరో



దారి పట్టాయి. దూరంగా ఎండుటాకులు కదిలినట్లయితే అటు చూచింది. శివరామ్ పడుకుని ఉన్నాడు. మేనేజరుగారి విధవ కోడలు అతని సరసన కూర్చుని ఉంది. రత్న రక్తం ఉడికిపోతున్నది.

"వెళ్ళు.... వెళ్ళిపో సుశీలా! ఈరోజు నన్నిలా ఒంటరిగా ఉండనివ్వు."

"మీకేం తక్కువని ఇలా బాధపడతారు! అనాడు పెళ్ళి ఏమంటూ చేసుకున్నారో.... ఇలా మారిపోయారు. మీకోసం అన్ని వేళ్ళల్లో తపించే నేను వున్నానని మరిచిపోతున్నారా?"

"అబ్బబ్బ! ఏమిటిగోల! వెళ్ళమంటుంటే.... మరెప్పుడిలా రాకు." అతను విసుక్కున్నాడు.

"యెంతమాటన్నారు? మీముందే ప్రాణత్యాగం చేస్తాను...." ఇదిగా అంది సుశీల. అతను ఏం మాట్లాడటం లేదు వెంటనే వెళ్ళి సుశీలచెంప వాయగొడదామనుకుంది. తల్లి కళ్ళముందు మెదిలింది. కోపం మ్రింగుకుంది. వెధవ సమాజం. స్త్రీకో ధర్మము. పురుషుడికో ధర్మము. ఏమిటో మొగుడుచచ్చినవాళ్ళనెత్తిన లేనిపోని నియమాలు రుద్ది ఈ అవినీతిని ప్రోత్సహిస్తున్నారు. నీకు తగ్గవాడెవడన్నా దొరికితే చేసుకోమంటే పోలా" అనుకుంది.

"నేను చచ్చినా మీకు పరవాలేదన్నమాట."

"నీకు మొగుడుచచ్చినా దుఃఖం ఉందా? నేను అంతే." శివరామ్ వ్యంగ్యోక్తులు విని ఆమె చరచరా సర్వెంటు క్వార్టర్సువైపు వెళ్ళిపోయింది.

ప్రతిరోజూ సుశీల సాయంకాలం పురాణం వినడాని
వెళ్తుందని ఇంట్లో అనుకోగా రత్న వింది. ఇదే పురాణ
కాబోలు. కనుకొలకులలో నిలచిన అశ్రువులు తుడుచుకుంది.

"నువ్వెప్పుడొచ్చావ్!" యెదురుగా శివరామ్ నిల్చు
ప్రశ్నిస్తే ఆలోచనలుమాని తలెత్తింది. ఆకాశమంతా దట్టంగా
మబ్బులు పట్టాయి. చీకట్లో అతని ఆకారం అస్పష్టంగా
కన్పించింది

"ఊఁ....ఇప్పుడే" అన్నది. అతను ఆందోళన పడు
న్నాడని గ్రహించింది.

"ఇక్కడికెందుకొచ్చావు?" ఆప్రశ్న స్వాభావికంగా
లేదు.

"ఈ యిల్లు సత్రంకంటే అన్యాయంగా తయారవు
తుంటే మనసుబావుండక ఇలావచ్చాను. యెత్తినచెయ్యి దిం
నచ్చారేం! యెందుకొచ్చారు?"

"చాల్లే...." కసురుకున్నాడు. తనలోని బలహీనత
చికాకుపడ్డాడు.

"చూడండి, మీరు మొగవారు. యెటుతిరిగినా
మీతో సావాసంచేసిన ఆ దరిద్రపు స్త్రీలే చెడిపోతారు. మీ
చెల్లికూడా మీ అడుగుజాడల్లో నడిస్తే, ఆమె జీవితం ఏమవు
తుందో ఆలోచించారా?"

"విమలా!....ఏమయింది?"

"ఏమవుతుంది, ముందడుగు వేస్తుంది. మీ మేనేజ
కుమారుడు మీ ప్రాణస్నేహితుడు గోపాల్‌తో....యెల
చెప్పేది. ఈ యింట్లో మనుష్యులకు ఒకరి బాగోగులు ఒకరి



తెలుసా! అతను విమలగదిలోనుండి వెళ్ళటం చూచాను...."

"ఆఁ....రాస్కెల్. వాడికెంత పొగరు...."

"ఇందులో పొగరేముంది? మీకంటె పదిసంవత్సరాలు
పెద్దయిన గోపాల్ వదినతో మీరు సరసాలు సాగించగా
లేనిది; మీ చెల్లెలు ఈడయిన వాడినే యెన్నుకుంది. నా విచార
మల్లా ఒక్కటే. గోపాల్‌కు, మా స్నేహితురాలు చంద్రతో
వివాహం నిశ్చయమయిందని విన్నాను. మరి యెవ్వరిని నట్టేట
ముంచుతాడో తేల్చుకోండి," అని చరచర ముందుకు సాగి
పోయింది.

"రత్నా!....నామాట విను...." అతను పిలిచినా
విన్పించుకోలేదు. గదిలోకివచ్చి చాలాసేపు కూర్చుంది. పది
గంటలవేళ శివరామ్ గదిలోకివచ్చి లైటువేశాడు. అతనివంక
చూసి ఆనందంతో ఊగిపోయింది. వివాహమైనదీ మొదలు
అతన్ని త్రాగని స్థితిలో యెప్పుడూ చూడలేదు. ఈరోజు.
మాత్రం అతనికళ్ళు తెలుపుగా ఆవేదనాపూర్వకంగా కన్పిం
చాయి. అతని వెనకాలే అన్నం పళ్ళెంతో రాము వచ్చాడు.

"రత్నా! నాకు ఆకలిగా ఉంది." అంటూ అలసటగా
కూర్చున్నాడు. రాము అన్నీ బల్లపైపెట్టి వెళ్ళిపోయాడు.
బేసిన్ తెచ్చి అతనిముందు ఉంచింది. చేతులు కడుక్కొని
పళ్ళెం జరుపుకున్నాడు.

"నువ్వూ రా...." రత్న సగం మరో పళ్ళెంలోకి
తీయబోయింది. చిత్తు చిత్తు అయిన బొద్దెంక కన్పించింది
"వంటవాడికి ఏంరోగమో...."

"మరి మనవాళ్ళంతా షోమరులయినప్పుడు అంతే."
త్వరగా అలమరాలోంచి సపోటాపళ్ళు అతని ముందు
ఆ పళ్ళాలు తీసుకుని వెళ్ళిపోయింది.

"యెక్కడికి?"

"పదిహేను నిమిషాల్లో వస్తానుగా." ఆమె వెళ్ళగా
శివరామ్ అలమరాతీసి విస్కీ బాటిల్ తీశాడు. యెందుకో మూ
తీయాలనిపించ లేదు. మళ్లీ యథాస్థానంలో ఉంచేశా

వేడి అన్నం, చారు, అప్పడాలు తీసుకునివచ్చింది నా
రత్నం. అతనిముందు అమర్చి, తనూ కుర్చీలాక్కు
కూర్చుంది.

"ఇంతరాత్రి కష్టపడి వంటచేశావా?"

"ఈ ఒక్కరోజయినా ఈఅవకాశం కల్గినందుకు ఎం
ఆనందంగావుంది." దీర్ఘంగా నిట్టూర్చింది. "ప్రతి స్త్రీలా
సంసారం చేసుకోవాలని, భర్తకు వంటచేసిపెడుతూ, కబు
చెప్పుకుంటూ భోజనం చేయాలని వుంటుంది. ఇదేమంత
రూపమైనకోర్కె. అయినా తీరలేదు. విధి విపరీతం అ
కాదు....నా మాటలకేం భోజనము చెయ్యండి."

"రత్నా!" అతను బాధగా చూచాడు.

"బాధదేనికి? ఈ ఇంట్లో యెవరు యెప్పుడు భో
చేస్తారో తెలుసా! ఒకస్తారి నవ్వువస్తుంది."

"లేదు రత్నా.... రేపటినుండి నీతోపాటు భోంచేస్తా
ప్రామిస్."

"అనవసరంగా యెందుకు శ్రమపడతారు. మీకు
అనేది జ్ఞాపకం ఉంటుందా?"



"చూద్దాం." అన్నాడు నిశ్చయంగా. "నా ఒక్క
మాట నమ్ముతావా?"

"చెప్పండి."

"నాకు....నాకు దురలవాట్లులేవని అనను. ఇందాక
నువ్వు.... చూసింది పీడకలలా మరిచిపో. ఇప్పుడు సుశీలతో
ఏసంబంధం లేదు."

"మీరు స్వతంత్రులు. నాకు నచ్చచెప్పాల్సిన అవసర
మేమిటి!"

"బుద్ధి గడ్డితిని ..." అరిచాడు. అతను భోజనముచేశాక
తనూ భోజనం చేసింది.

"ఏమండీ! కోపంగా ఉందా?" అతని దగ్గరగా కూర్చుని
గోముగా అడిగింది.

"వెళ్ళు. నీ మాయమాటలకు కరిగిపోవటానికి నిషాలో
లేను." ఆమెను దూరంనెట్టాడు. లైటు ఆర్పి మంచం చివరగా
పడుకుంది. బయట ఉరుములతో, మెరుపులతో వర్షం పడు
తూంది. ఎక్కడ పిడుగుపడిందో, రత్న అరిచి, అతన్ని అదుము
కుంది.

"పెద్ద నెరజాణలా పోజులు నువ్వూను." మృదువుగా
విసుక్కుని, మరింత దగ్గరకు లాక్కున్నాడు.

"ఏమండీ...." మెల్లగా పిలిచింది.

"ఏమిటి?"

"చెప్పను బాబూ! మీకు కోపంవస్తుంది." రత్న మెల్ల
మెల్లగా అతన్ని తనప్రేమపాశంతో బంధించసాగింది.

మరురోజు వంటింట్లో చిన్నకోడలు ప్రవేశించిందన్న వార్త దివాణమంతటినీ కలకలలాడించింది.

"ఎంత మనిషికి అంతబుద్ధి. అక్కడ ఊపిరి ఆడు తుందా!" పెద్దకోడలి వ్యాఖ్యానం.

"ఆ సెగదగ్గర రెండు నిమిషాలుంటే నాకు శోష వస్తుంది. మన అత్తగారి సమర్థింపు ప్రకారం, కొడుకు ఆపిల్లను సాధించాలని తెచ్చాడటకదా! మరి వంటింట్లోకి త్రోశా డేమోలే." అన్నది రెండో కోడలు.

"అంతే...." అనుకున్నారు అంతా.

"పెద్దదొరగారినే ఎదిరించిందట. వంటవాళ్ళను ఉండ నిస్తుందా!" వృద్ధదాసి భయపడింది.

"ఆఁ, ఇక్కడ ఓక్షణం ఉండలేదు పెద్దమ్మగారుండగా మన కేంభయం" వంటవాళ్ళు సమాధానం చెప్పుకున్నారు. రత్నను ఎగాదిగా చూడసాగేరు.

"చూడండి, మీ అందరి ఉద్యోగాలు పోతాయని భయం అక్కరలేదు. ఉన్నంతవరకు అందరం తిందాము. ఏ నాడు అందరమూ తలోదారి చూసుకుందాము. అన్నంలో బొద్దెంకలు, పచ్చడిలో చీమలు, దోమలు రాకుండా చూసుకుందామని నేనువచ్చాను," అందరూ తెల్లబోయారు. ఆరోజు స్వయంగా మామగారికి వడ్డించింది.

"అబ్బాయి వచ్చాడా అమ్మా!" అతని ప్రేమపూర్వ మైన పలకరింపుకు హృదయము పులకరించింది. కళ్ళల్లో నీరూ రింది. "లేదండీ!" అన్నది.



"కనిపెట్టుకునివుండి ఆరోగ్యం పాడుచేసుకోకు."

"అలాగేనండీ." అన్నది. అతను వెళ్ళిపోయాడు. చేతి నిండా ప్యాకెట్లతో శివరామ్ వచ్చాడు.

"ఇదిగో! ఈ చీర నీకెంతో బావుంటుంది........కొత్త డిజైన్ ముత్యాలహారం...." అన్నీ రత్నముందు పరిచాడు. ఆమెమాత్రం నిర్వికారంగా ఉండిపోయింది.

"నచ్చలేదా? ఈ చీర ప్యాక్ చేయిస్తుంటే అందరూ బాగుందన్నారే....పోనీలే, ఈసారి నచ్చిందే కొందాము."

"నాకు నచ్చలేదనికాదు, నచ్చినవి కొనాలనీకాదు. తేరగావచ్చిన వస్తువులంటే నాకు పరమ అసహ్యం."

"తేరగా వచ్చాయా! డబ్బుపెట్టి తెచ్చాను."

"అవును. నాన్నగారి డబ్బేగా. మీరు శ్రమపడిందెక్కడ?"

"అంతగతేం పట్టలేదు. మాది....మాది జమీందారీ వంశం."

"అవును. కొన్నాళ్ళుపోతే మాతాతలు నేతులు త్రాగారు వాసన చూడండి అనేలా ఉన్నారు."

"ఇంతకీ నువ్వు అనేదేమిటి?"

"స్వయంగా ఏదైనా పనిచేయండి. ఊరుపైనబడి తిరిగి, తండ్రి సంపాదించింది తింటూ కూర్చుంటే ఎలా?"

"అది గతిలేనివారు చెయ్యాల్సింది." విసురుగా అన్నీ గిరాటువేశాడు.

"నీలాంటిదానికి ఇంతవిలువైన వస్తువులు తేవటం

నాదే బుద్ధితక్కువ" అంటూ చిరాకుగా కిటికీలోంచి బయటకు చూశాడు.

కళ్ళకు చలువద్దాలు పెట్టుకుని, బొడ్డుకిందికి దిగినచీర, అయిదంగుళాల మెత్తులో ఉన్న జాకెట్టు, నడినెత్తిన గుమ్మడికాయంత ముడి. భుజాలను ముద్దుపెట్టుకుని అటు ఇటు ఊగుతున్న చెవుల లోలకులు, కళ్ళపై నీలిరంగుతో దిద్దిన రేఖలతో, వికారంగా వింతగాను, టాక్సీ దిగుతున్న విమల కన్పించింది. టాక్సీలో గోపాల్ కన్పించాడు. శివరామ్ వడివడిగా సింహద్వారంవైపు వెళ్ళాడు.

"అరే వ్హాట్ వండర్! అన్నయ్య యింట్లో...." విమల పర్సు ఊపుతూ వచ్చింది.

"ఇందాక యెక్కడికి వెళ్ళావు?"

"సిటీకి....ఏం?"

"యెవరితో?"

"నా ఫ్రెండ్స్‌తో. ఏమిటి డిటెక్టివ్‌లా? ఐ ఆబ్జెక్టు."

"విమలా!" గద్దించాడు. "నువ్వింకా చిన్నపిల్లవి కాదు, షికార్లు కొట్టటానికి..." కోపంగా అరిచాడు.

"ఆమాట చెప్పడానికి నువ్వెవరు? నాయిష్టం. అదంతా పూర్ వైఫ్‌మీద చూపు. ఐ డోంట్ కేర్ ఎనీబడీ. డిడ్ యూ అండర్‌స్టాండ్!" నిర్లక్ష్యంగా అని లోపలికి పోయింది. హుంకరించుకుంటూ లోపలికి తనూ వచ్చాడు. అతనికి కసిగా, కష్టంగా ఉంది.

"చూడండి....మామగారుతప్ప యెవరూ చెప్పలే



"షటప్!" అరిచాడు. అంతవరకు అతని కళ్ళకున్న పొరలు విడిపోసాగేయి. తనూ విమలలా తిరిగినవాడే. తన మాటంటే ఆమె కెందుకు లక్ష్యం ఉంటుంది. రత్న భోజనం చెయ్యమన్నా వినకుండా చరచరా వెళ్ళిపోయాడు.

ఆమెకు ఒకటే భయంగా ఉంది, ఈ మనిషి వెళ్ళి గోపాల్‌ను ఏంచేస్తాడోనని. నిబ్బరంగా కూర్చుంది.

వారం రోజులకు దివాణం అంతా దద్దరిల్లే వార్త మరొకటి అందింది. శివరామ్ వ్యవసాయం చూస్తున్నాడని. వింతగా విచిత్రంగా ఉంది.

"ఏమండీ. వింటున్నారా.. ఇది మనఇంటికి నిప్పుపెట్టి కదిలేలా ఉంది" అరుస్తూ భర్తదగ్గరకు వెళ్ళింది రుక్మిణమ్మ.

"యెవరు....విమలా?"

"కాదండీ....అదే మన చిన్నబ్బాయి తెచ్చిన అమ్మాయి...."

"అబ్బాయి తెచ్చాడు. మనము ముద్దుగా కోడలందాము."

"బాగుంది సంబడం. దాని పొగరేమిటో చూచారా. వంటయింట్లో అందరినీ శాసిస్తుందట. కొట్టుగది తాళాలు తీసుకుందట. వాడిని వ్యవసాయం చెయ్యమని తరిమింది. నిశ్చయంగా వాడికేదో మందో మాకో పెట్టింది. లేకపోతే ఈ విపరీతం ఏమిటి! తన వాచ్ తను కట్టుకోలేనివాడు."

"చూడు రుక్మిణీ! మారే కాలంతోపాటు మనమూ మారాలన్న సత్యం ఆ అమ్మాయికి తెల్సినంతగా మనకు తెలియదు. వంటయిల్లు అమ్మాయి పర్యవేక్షిస్తే వచ్చిన నష్టం

## 9

సాధనకు, రజనికి జీవితంలో మార్పువచ్చిందికాని, చోటులోమాత్రం మార్పేమీలేదు. తండ్రి యిచ్చిన మేడలో చెరోప్రక్క ఉంటారు.

సాధనకు చక్రపాణి యిప్పుడిప్పుడే అర్థం అవుతున్నాడు. అతను పూర్తిగా అవకాశవాది యని తెలుసుకున్నారు. ఆమె వివాహానికి పూర్వమే అతనిపట్ల విముఖత ఏర్పరుచుకుంది. అతనికి ఆమె హృదయముతో పనిలేదు. డబ్బువచ్చేమార్గాలు, తనకు లాభసాటియైన మార్గాలు వెతుకుతాడు. రంగారావు యెవరో కొత్తవ్యక్తి అన్నట్లు ప్రవర్తిస్తాడు.

ఆరోజు మధ్యాహ్నము అక్కవాటాలోకి వెళ్ళింది. భార్యాభర్తలు కార్డ్సు ఆడుతుంటే తనూ కూర్చుంది.

"రామ్మా మరదలా...." రావు నవ్వుతూ ఆహ్వానించాడు.

"తీరికగా పేకాడుతున్నారేం బావగారూ, పనులేలేవా?"

"పనులకేం బోలెడు. అయినా మీ అక్కపోరు పడలేక."

"వూరుకోండీ యెవరన్నా నవ్విపోతారు, యెంత విధేయులో అనుకుని. నేను ట్రైనింగ్ చేస్తానంటే వద్దంటున్నారే మీ బావ."



"యెందుకు బావగారూ! హాయిగా ఇద్దరూ సంపాదించవచ్చుగా?"

"సంపాదించ వచ్చనుకో. ఇప్పుడు మన ప్రణాళికలు పూర్తిగా మారిపోయాయి. పురుషులను ఆడపిల్లల బడిలో, స్త్రీలను మొగపిల్లల బడిలో వేస్తున్నారు. అలా విచ్చలవిడిగా తిరగటం నాకేంబావుండలేదు."

"అదేంమాట బావగారూ! చదువుకున్నవారు మీరు యిలా మాట్లాడితే యెలా?"

"చదువుకున్నంతమాత్రాన శీలం, మర్యాద అక్కరలేదా?"

"స్త్రీలంటే అంత చంచలస్వభావులని అర్థమా బావగారూ! ఉద్యోగంచేస్తే శీలానికి వచ్చిన నష్టం ఏముంది?"

"సాధనా! నీ కింకా లోకంపోకడ అర్థంకాదు. నువ్వేమనుకున్నా సరే ఈ యునివర్సిటీలలో చదివే అమ్మాయిలంటే నాకేం సదభిప్రాయం లేదు. వారికి శీలముందంటే నేను నమ్మను." సాధన ముఖం నల్లగా మారిపోయింది. యెంత అవమానకరంగా మాట్లాడుతున్నాడు. ఇంత అమానుషంగా విమర్శించే హక్కు యెవరిచ్చారు? 'నువ్వే....నీలాంటివారే' అన్నది మనసు. అతన్ని చూడలేక త్వరగా తనగదివైపు వచ్చింది. "సాధనా!...." రజని పిలుపే వినిపించుకోలేదు. చక్రపాణి అప్పుడే వచ్చాడు యింట్లోకి.

"ఆ వాటాలో ఏంపనిఉంది?"

"అక్కతో కబుర్లుచెబుదామని."

"అక్కతోనో, బావతోనో, నాకీ విషయాలు నచ్చవు. మన హద్దులలో మనముండాలి."

"హద్దుమీరి నేను చేసిన తప్పేం ఉందో చెప్పండి."

"వివరాలు, విమర్శలు అనవసరం. నాకు నచ్చని విషయాలు వదిలివేయటం నీ విధి." అన్నాడు ఆజ్ఞాపిస్తున్నట్టుగా.

"విధులు, ధర్మాలు అన్నీ మాకే. మీకేం లేవు!" కసిగా అని పుస్తకం తీసుకుని కూర్చుంది. అతను రేడియో ముందు కూర్చున్నాడు. సాధన ఆలోచనలన్నీ చక్రపాణి, రావు చుట్టే తిరుగుతున్నాయి. ఈ సాధుపుంగవులే ఇలా ఉంటే, పాపం ఆ శివరామ్ రత్నను యెన్ని బాధలు పెడుతున్నాడో అనుకుంది. ఏడుగంటలు దాటాక వంటచేసింది.

"వడ్డించాను." అతను వచ్చి కూర్చున్నాడు. మౌనముగా భోజనము ముగిసింది.

"కూరలు లేవా?"

"ఊఁ...."

"చెప్పలేదేం?"

"మరిచిపోయాను."

"ఆమాట ఒకటి తేలికగా దొరికింది. పెళ్ళికిముందు చూపిన చలాకితనము చూచి మోసపోయాను. ఒక్కపని తెలియదు. ఒక్కసారి ప్రసన్నంగా కన్పించవు."

"అవును....మరి మీ కేంతక్కువ. ప్రేమించేటప్పుడు వల్లెవేసిన ఆదర్శాలన్నీ ఏగంగలో కలిసిపోయాయి? పెళ్ళి అనేసరికి కట్నాలు, కానుకలు గుర్తుకొచ్చాయేం?"



"నేను కట్నం తీసుకున్న ఇంట్లో ఊరేగుతున్నానా! నువ్వా అనుభవిస్తున్నావ్...."

"నా అనుభవమే చెప్పుకోవాలి." వెటకారంచేసి వెళ్ళిపోయింది సాధన. చక్రపాణి గదిలోకి వచ్చి మేనువాల్చాడు. పుస్తకం తిరగేస్తూ చాలాసేపు సాధనకోసం ఎదురుచూచాడు. ఆమె రానేలేదు. పది దాటాక లేచి ఇల్లంతా చూచాడు. అన్ని లైట్లు ఆర్పేసి ఉన్నాయి. కోపంగా బయటికి పోబోయాడు. హాల్లోవేసిన మంచంపై నిశ్చింతగా నిదురబోతుంది. అతనికి యెక్కడలేని కోపం వచ్చింది. పళ్ళుకొరుకుతూ గదిలోకి వచ్చాడు. వారంలో రెండు మూడు రాత్రులు యిలాగే గడుస్తాయి. తప్పెవరిది? ఏమో! సాధన భర్తదనుకుంటుంది. భర్త భార్యదనుకుంటాడు. చక్రపాణి నిర్లక్ష్యం చూచిన రంగారావు ఇటు రాడు.

మర్నాడు శివరామ్‌ను వెంటబెట్టుకుని హడావుడిగా వచ్చాడు చక్రపాణి.

"సాధనా! యెవరొచ్చారో చూడు...." సాధనతండ్రి అనుకుంది. త్వరగా బయటికి రాబోయి గుమ్మములోనే ఆగిపోయింది.

"నమస్కారం" పొడిగా చేతులుజోడించి వెనక్కు తిరిగింది.

"ఇదిగో! త్వరగా ఏదైనా టిఫిన్ పట్రా."

"ఇప్పుడెందుకు? నేను వెళ్ళాలి."

"అమ్మమ్మ! అలా వీలులేదు." వారించాడు.

"సరే...." చక్రపాణి అభ్యర్థన తీసివేయలేక కూర్చున్నాడు.

"మీ రీమధ్య వ్యవసాయంమీదకు దృష్టి మరల్చారేమండీ? గోపాల్ చెప్పాడు."

"ఉద్యోగం పురుషలక్షణం అన్నారు. లక్షణమైన ఉద్యోగం నాలాంటివారికి వ్యవసాయమే."

"మీ రలాఅంటే ఎలా? మీరు రాజకీయాలలో దిగాలి!"

"రాజకీయాలకు మీలాంటివారు కావాలండీ." శివరామ్ నవ్వాడు.

"మీరు దిగండి. నేను సహాయంగా ఉంటాను. దర్జాగా ఏ ఎమ్. ఎల్. ఏ. గానో ఎలక్ట్ అవ్వాలగాని...."

"అంత ఓపిక మనకు లేదులెండి" అన్నాడు. వాళ్ళలా మాట్లాడుతుండగానే సాధన లోపలినుండి కేక వేసింది. అతను లోపలికి వెళ్ళి, కాఫీ ఫలహారపు ట్రే పట్టుకునివచ్చాడు.

"మన గోపాల్ కన్పించడేం?"

"ఊరు వెళ్ళేటప్పుడు మీకు కన్పించలేదా?"

"ఏఊరు వెళ్ళాడు?"

"వాడి మేనమామల వూరండీ. తండ్రికూడా చెప్పలేదా? మీదగ్గర పనిచేస్తూ, విశ్వాసఘాతకులు లెండి. అతనికి ఈవూళ్ళో సాధన స్నేహితురాలితో వివాహం నిశ్చయము అయిందండీ. ఈలోగా మేనమామ కబురు చేశాడు. సగంవాటా యిస్తాను, నా కూతుర్ని ఉద్ధరించమని. అతని కొడుకు మతిలేనివాడు లెండి" టిఫిన్ పూర్తి అయింది.

"ఊఁ...." శివరాం ముఖంలో రంగులు మారటం



చక్రపాణి గమనించలేదు. కాసేపు ఉన్నాక అతను వెళ్ళటానికని లేచాడు.

"రజనిగారిని చూసి వెళ్తాను."

"మీ బంధుప్రేమ అమోఘమండీ! వారుమాత్రంఒక్కసారీ మిమ్మల్ని తలవరు... పదండి...." దారితీశాడు. భార్యకు మండిపోతుందని ఆ మహానుభావుడికి తెలియదు. నోటిమాట ఖర్చులేకుండా, సగంవాటా యింట్లో కొట్టేసినందుకు రావంటే కసిగా ఉంది. వారితో అయిదు నిమిషాలు మాట్లాడి ఇంటిదారి పట్టాడు. అతన్ని సాగనంపి వచ్చిన పాణి భార్యపై ఒంటికాలితో లేచాడు.

"మతి ఉందా! నీకేం బురఖా వేశానా? అంత పెద్ద మనిషి మనింటికివస్తే పొడిగా ఓ నమస్కారంపడేసి వూరుకుంటావా?"

"నిన్న మాయింట్లోనే రెండో వాటాలోకెళ్తే యెంత రాద్ధాంతం చేశారు! ఏం కథ? ఈరోజు నంగనాచిలా...."

"షటప్! యెదురు చెప్పటం మాత్రం తెలుసు. మీ నాన్నకు శివరామ్‌కు పోలికా. వీడో మామూలు మనిషి. అతను తలుచుకుంటే ఏమైనా చేయించగలడు. డిపార్టుమెంటుమార్పించుకుంటున్నాను. వాళ్ళనాన్న. విద్యాశాఖ మంత్రీ స్నేహితులట. నా ప్లానంతా పాడుచేస్తావు."

"ఇంకేం! మీకు రాని విద్యేమిటి! మంగళహారతులు పట్టకూడదూ!"

"జోడి సలహా యిమ్మని కాదు. ఆ శివరామ్ కోబలహీ

నత ఉంది. వాలు చూపుకు లొంగినంత త్వరగా దేని
లొంగదు.'

"అయితే....మీరనేది ఏమిటీ?"

"బుర్ర ఉంటేగా! ఆయన వచ్చినప్పుడు నాల్గుమాటలు మాట్లాడితే నీ పాతివ్రత్యానికి భంగంరాదు." పళ్ళు కొ
కాడు.

"ఛీ....ఛీ.... అలాంటి మాట అనటానికి సిగ్గు వెయ్యటం లేదూ!"

"సిగ్గు అనేదానికి అర్థం తెలిస్తే వివాహానికిపూర్వ నాతో అంత విచ్చలవిడిగా తిరుగుతావా?"

"అవును....సిగ్గులేనిదాన్ని, నీతిలేనిదాన్ని........ఇ
చాలా....ఏడుస్తూ గదిలోదూరి తలుపు వేసుకుంది. చాలాసేపు గొణుక్కొని బయటికి వెళ్ళిపోయాడు పాణి.

రజనికి పాణిగొంతు విన్పించింది. రావాలంటే రా
న్నాడు. అతను అలా తిరిగివస్తానని అనగానే త్వరగా చెల్లె
వాటాలోకి వచ్చింది.

"సాధనా!" తలుపుతట్టింది. అక్కని తెలియగానే తలుపు తీసింది.

"ఏమిటే అలా ఉన్నావ్?"

"ఎలా ఉన్నాను?"

"నీరసంగా, దిగులుగా."

"నా బ్రతుకే నీరసంగా ఉందక్కా. హరిశ్చంద్రుడు శ్రీరాముడు కలిసి అవతారమెత్తిన పూజ్యులగు మీ భర్తగా
రేరీ?"



"స్నేహితుల దగ్గరకు వెళ్లారు."

"అక్కా! కాస్త స్వతంత్రముగా తిరిగేవారికి నీతి నియమాలుండవని ఆలోచించే మనకు మంచిశాస్తి జరిగిందే. చాలా మంచిశాస్తి...." నవ్వుతూ అనబోయినా, ఆమె కళ్ళల్లో నీరు సుళ్లు సుళ్లుగా తిరుగుతుందీ.

"ఏమయిందే? శివరామ్ వచ్చినందుకు కోపమా!"

"అలా అయితే బాగానే ఉండేది. మనకు ఏదైనా పని జరుగుతుందనుకుంటేనే వారితో మాట్లాడాలట ఏం మనిషో!"

"పోనీలే. ఇప్పుడు వాదించి,సాధించేది ఏముంది? ఆయన చెప్పినట్టే వినరాదూ!"

"వింటాను "అన్నది కసిగా. "అక్కా! ఏదో ఊహించుకుని, కాస్త స్వేచ్ఛగా తిరిగినవారిని ఏమేమో అనేవారం. బాగాశాస్తి జరిగింది. భలేమొగాళ్ళు దొరికారు. నేను ప్రేమించి పెళ్ళిచేసుకున్నానుకదూ! అందుకే హాయిగాఉంది." అన్నది వెటకారంగా, పిచ్చిదానిలా మరోసారి.

"ఏంచేస్తాం! జీవితంతో రాజీపడాలి." నిట్టూర్చింది. "మీబావగారు ఒక్క విషయములో తప్ప, మిగతా విషయాలలో చాలా మంచివారే. స్త్రీ అంటే గుప్తంగా ఉండవలసిన వస్తువు అంటారు. ఆ ఒక్క విషయమే నన్ను క్రుంగదీసేది. అందుకే ఆయన అభిప్రాయాలతో ఏకీభవించటం నేర్చుకుంటాను."

"మంచిపని చేస్తున్నావు. నాకు అలా చాతకావటం లేదు."

"మన జీవితాలే ఇలా ఉంటే త్రాగుబోతు, వ్యభిచారి అయిన శివరామ్‌తో రత్న ఎలా కాలంగడుపుతుందో! క్షేమము కనుక్కుందామన్నా, భయమే."

"ఈసారి నా పతిదేవుడు శివరామ్‌తో మాట్లాడటానికి అనుమతి ఇచ్చాడు. అన్ని సంగతులు కనుక్కుంటానులే." క్రింద చప్పుడు అవగానే రజని తన వాటాలోకి వెళ్ళిపోయింది.

చక్రపాణికి పొయ్యిలో పిల్లి లేవలేదని తెలిసింది. వెంటనే స్టౌ వెలిగించి బియ్యం పడేశాడు. అప్పటికి భార్య లేవలేదు. ఇప్పుడు భార్యను రెచ్చగొట్టటం భావ్యంకాదు. ఆమె చిరునవ్వుతో జరిగే పనులు యెన్నోవున్నాయి.

"సాధనా!" ఆమె భుజాలుపట్టి కుదిపాడు.

"ఊఁ...." చేతులు విసిరికొట్టింది.

"కోపం వచ్చిందికదూ! అయాం సారీ. సో సారీ." ఆమె బుగ్గను చుంబించాడు.

"ఛ. నాతో మాట్లాడవద్దు."

"నీతో మాట్లాడకపోతే జీవించగలనా చెప్పు ప్రేయసీ! ...."

"యేదైనా నాటకం కంపెనీలో చేరరాదూ."

"మరి నువ్విలా కోపగించుకుంటే అంతే. లే; ప్యాలెస్‌లో మంచి పిక్చరుంది. రిజర్వేషన్ చేయించి వచ్చాను. ప్లీజ్" మొత్తానికి చక్రపాణి పాచిక పారింది. భోజనము చేసి సినిమాకు సిద్ధం అయ్యారు. తన యిష్టంతో దుస్తులు ఏరి పెట్టాడు. సాధన తయారయ్యాక ఒకసారి ఆమెను నఖశిఖ



పర్యంతం చూసి ముగ్ధుడయ్యాడు. పెసరరంగు చీర, తెల్ల చుక్కల జాకెట్టుతో మెరిసిపోతుంది. ప్యాలెస్ టాకీస్ ముందు ఆగింది రిక్షా. వాడికి డబ్బులు యిచ్చి ముందుకు సాగిపోయారు. అప్పర్ క్లాస్‌లో చాలా తక్కువమంది కూర్చున్నారు. కూల్ డ్రింక్ తెస్తానని వెళ్ళిన పాణి యెవరితోనో మాట్లాడుతూ వస్తున్నాడు.

"సాధనా! ఇతను సుధాకర్ రెడ్డిగారని ఎమ్.ఎల్.సి. గారు....నా భార్యండీ." పరస్పరం నమస్కరించుకున్నారు. అతను కూర్చున్నాడు.

"మీరు....మరీ అంత మంచివారుగా ఉంటే పనులు కావండీ" పాణి మొదలుపెట్టాడు.

"చిన్నప్పటినుండి తెలిసినవారికి మర్యాదలు, మన్ననలు యెందుకు?" రెడ్డి వాదించాడు.

"యెంతమాట. మీకు.... నేను యేవిధంగాను సాటిరాను." పాణి యింకా మాట్లాడేవాడే; సినిమా మొదలయింది. సాధన పరిసరాలనే మరిచిపోయి సినిమాలో లీనమయింది. ఇంటర్‌వెల్‌లో లైట్లు వెలిగాక ప్రక్కకు చూస్తే పాణి లేడు. టాయిలెట్ వైపు వెళ్ళాడేమో ననుకుంది. పది నిమిషాలు గడిచినా, అతను తిరిగిరాలేదు.

"కోల్డ్ కావాలా, హాటా?" మృదువుగా రెడ్డిగారు అడిగారు.

"ఏం వద్దండీ...." గాభరాగా అంది. మళ్ళీ సినిమా ప్రారంభం అయింది. పాణిమాత్రం రాలేదు. సాధనకు చెమటలు పడుతున్నాయి. కావాలనే రెడ్డిగారినీ, తననూ వదిలేసి

వెళ్ళారా! ఎలా తప్పించుకోవటం? ఆలోచిస్తూనే ఉండ-
అర్ధభాగం ఎలా పూర్తి అయ్యిందో, ఏమయిందో తెలియదు.
సినిమా వదలంగానే గాభరాగా బయటికి పోబోయింది.

"ఆగండి...." రెడ్డిగారి మాట విని ఆమె హృదయం వేగంగా కొట్టుకోసాగింది. అక్కడే ఆగిపోయింది.

"భయంలేదమ్మా. ఒంటరిగా ఎలా వెళ్తావు!" యాంత్రికంగా అతని వెనకాల నడిచింది. అతని పాతకారులో కూర్చున్నా, కారు ఎటు వెళ్తుందోనని ఒకటే భయం. కారు వెళ్ళి ఇంటిముందాగింది. హారన్ విని పాణి పరుగెత్తుకువచ్చాడు. అతనికి థాంక్స్ చెప్పి భర్తవంక అసహ్యంగా చూచి చరచరా పైకి వెళ్ళిపోయింది. సన్నగా రెడ్డి చీవాట్లు వినిపించాయి.

అతనువచ్చి లైటు ఆపినాక కుళ్ళి కుళ్ళి ఏడ్చింది పాపం.

## 10

"రోడ్డుమీద అలా జనాన్ని కళ్ళుపొడుచుకు చూడ-పోతేనేం!" భర్త మాటలకు రజని ఉలికిపడింది.

"ఆడవారు మరీ అంత బరి తెగించి పోగూడదు."

"మాట్లాడవేం? మీ చెల్లిలాగ వారి కార్లో, వీరి కార్లో తిరగటం పడటంలేదని కుళ్ళా!"

"నన్ను అంటే అన్నారు, దాన్నెందుకంటారు? వాళ్ళు వెళ్ళిపోయాక కూడా వారిగురించి మాటలు దేనికి?"



"అబ్బో కోపం. అడ్డమైన గడ్డి తిని సెంట్రల్ స్కూల్లో ఉద్యోగం సంపాదించటము గొప్పకాదు."

"నన్నంటారేం? అతను మీ స్నేహితుడేగా...."

"ఆఁ....ఆ స్నేహితుడే. ఎంతయినా మీ చెల్లి ఘటికురాలు." అతని మాటలకు రజని ఏం జవాబు చెప్పలేదు. అతను ఇలాంటి విషయములోనే సంకుచితస్వభావుడు. మిగతా విషయాలలో నయమే. ఈమధ్యే చక్రపాణికి సెంట్రల్ స్కూల్లో ఉద్యోగం దొరికింది, అతను బెంగుళూరు వెళ్ళిపోయాడు.

"ఏమిటి మాట్లాడవు. నేను అన్నమాటలకు కోపం వచ్చిందా? పోనిలే. ఎవరికోసమో మనము పోట్లాడటం దేనికి? అన్నం పూర్తిగా తినటంలేదు. పళ్ళు తీసుకుందామా? అన్నట్టు మరిచాను; అక్కయ్య ఉత్తరం రాసింది."

"ఏంవద్దు." అన్నది ఉదాసీనంగా. "వదినగారికి జవాబు వ్రాయండి."

"సారీ! రజనీ, నువ్వలా ముఖం మాడ్చుకోకు. ఈ సంతోషవార్త మీవాళ్ళకు రాయనా? అక్కయ్యను రమ్మంటాను, బావగారిని డాక్టరుకు చూపవచ్చు."

"మీ ఇష్టం."

"అబ్బ బెట్టు. సారీ అన్నాను కదోయ్" అతను పళ్ళూ, పూలూ కొన్నాడు. ఇరువురూ ఇంటికి తిరిగివచ్చారు. అక్కను చూడాలని కిషోర్ వచ్చాడు.

"బావున్నావా అక్కా?"

"నాకేం? నువ్వే అలా చిక్కిపోయావేమిట్రా? హాస్టల్లో అన్నం అదీ బావుంటుందో లేదో. ఇక్కడే ఉండరాదూ?" అన్నది ఆప్యాయంగా.

"అన్నానికేంలే అక్కా! ప్రపంచమంటే ఏమిటో ఇప్పుడిప్పుడే తెలుస్తుంది, రత్న చెప్పింది అక్షరాల నిజమే." అన్నాడు. కిషోర్ నడకలో, మాటలో మార్పు వచ్చింది. ఇదివరకులా చేతులుతిప్పటం లేదు. ఆ రాత్రి భోజనంచేసి అతను వెళ్ళిపోయాడు.

మర్నాడు ఎస్.ఎస్. రావుగారు వచ్చి, కూతుర్నిచూచి ఆనందపడిపోయారు. అల్లుడు చెప్పిన వార్త విని మరీ సంతోషించారు.

"అమ్మాయ్ చాలా చిక్కిందోయ్. ఒక నెలరోజులు తీసుకువెళ్ళి, ఆరోగ్యం కుదురుపడ్డాక తీసుకువస్తాను."

"నాకేం అభ్యంతరంలేదు. అయినా డాక్టర్లూ, పళ్ళూ అన్నీ యిక్కడే దొరుకుతాయి. అత్తగారినే నాల్గు రోజులు పంపకూడదూ?"

"తప్పుతుందా! తాతనవుతాననుకుంటే స్వయంపాకం తప్పదు. నవ్వారు. రజని ఎఱ్ఱబారినముఖం ప్రక్కకు తిప్పుకుంది. రావు స్వభావము చాలా చంచలము. ఎప్పుడు కోపం వస్తుందో, ఎప్పుడు సంతోషం వస్తుందో తెలియదు. రజనికి ఒకటే మార్గము కన్పించింది. సంసారం బయటపడరాదంటే, అతను ఆవేశంలో ఉన్నప్పుడు మవునమే శరణ్యము. నువ్వెంత, నువ్వెంత అనుకుంటే మరీ రెచ్చిపోతాడు.



"నేను నాల్గురోజులుండి వస్తానండీ అమ్మదగ్గర?"

"కాదని యెవరన్నారు. యెల్లకాలం అక్కడే ఉండిపో. భర్త అనేవాడొకడు కష్టపడతాడని తెలుసా!" కసురుకున్నాడు. రజని బిక్కవ చూచి వెళ్ళిపోయింది. సాయంత్రం ఇంటికి వచ్చి, రజని ఉదాసీనంగా ఉండటం చూచి కరిగిపోయాడు.

"పద రజనీ, నాకు బోరుగా ఉంది. మీనాన్నగారిదగ్గర నాల్గురోజులు ఉండి వద్దాము."

"వద్దులెండి. ఇప్పుడెందుకు?" అన్నది.

"కోపం వచ్చిందికదూ! తమాష కన్నానులే. బట్టలు సర్దు. రిక్షా పిలుస్తాను."

"అనగానే తయారవ్వాలి. యంత్రాలమా!" నవ్వుతూ విసుక్కున్నది.

"ఆడది యంత్రమేనోయ్" అతను వెళ్ళిపోయాడు. రజని ఆదరా బాదరాగా నాల్గుబట్టలు సూటుకేసులో కుక్కుకుంది. తాళాలు, తలుపులు సర్దేసరికి టాక్సీ వచ్చి ఆగింది.

"రిక్షా అని టాక్సీ తెచ్చారేం?"

"వెధవరిక్షాలో ఏం వెళ్తావులెద్దూ?" అతను మృదువుగా కసురుకున్నాడు. సామాన్లుపెట్టి తాళాలు వేశారు. ఇద్దరూ బస్టాండులో దిగారు. అక్కడ జి. పాల్ కన్పించాడు.

"ఏమోయ్! యెక్కడా కన్పించటంలేదేం?"

"ఇల్లు మార్చాను. హడావుడి. ఏంగురూ! యెలా ఉన్నావు?"

"అదేంకాదులే. జమీందారుగారి అమ్మాయిని చేసుకుంటాననే దర్పం."

"వాళ్ళ అమ్మాయిని చేసుకుంటానని యెవరన్నారోయ్?"

"లోకమంతా అనుకుంటేను. ఏసినిమాలో చూచినా మీరిద్దరేనట." అదోరకంగా నవ్వాడు రావు.

"ఏదో సరదాకి తిరిగినంతమాత్రాన పెళ్లాడేయటమేనా? నా పెళ్ళి సెటిల్ అయినసంగతి తెలియదా?"

"సరదా చట్టుబండలయినట్టేఉంది. ఆసంగతి ఆ అమ్మాయికి తెలుసా!"

"ఏమో! ఏమాత్రం తెలివిఉన్నా ఊహించగలదు. రాటన్ సరుకును ఎవడు భరిస్తాడోయ్. అత్త అవునలాడ, కోడలు కోమటివాడ పావనము చేసినట్టు, ఆ కుటుంబములో అన్నలూ, చెల్లెళ్లూ తిరుగుతారు." గోపాల్ మాటలకు రజనికి పీకలదాక కోపం వచ్చింది.

"ప్రేమకు రాటన్ మెటీరియల్ అయినా ఫరవాలేదా గోపాల్ గారూ?" ఆవేశంగా అడిగింది. తనున్న పరిస్థితి భర్త తనవంక తీక్షణంగా చూస్తున్నాడని మరిచిపోయింది.

"ప్రేమా!" పెద్దగా నవ్వాడు జి. పాల్. "అదంటే మనకు పడుతుందనుకున్నారేమిటి? ఏదో వ్యామోహం. సరదా. రాని స్త్రీలను అల్లరి పెట్టం, వచ్చినవారితో తిరుగుతాం."

"ఇలా స్త్రీల జీవితాలను నాశనంచేస్తే మీకు ఏం ఒరుగుతుంది?"



"అది అవతలివారికి తెలియాలిగా. స్త్రీకి తన పరిధి తెలియకపోయాక పురుషుడేం చేస్తాడు?"

"ఏంచేస్తాడు?" వెటకారంగా అంది. "మోసం; అంతేగా? యెందుకండీ చదివారు చదువులు!"

"మీరు అంతగా వాదిస్తున్నారు. జమీందారు పుత్రిక పత్తిత్తు ఏంకాదు. నాలాంటివారు బోలెడు బాయ్‌ఫ్రెండ్స్. చదువులు అవి ఎన్నుకోవటం అంత మంచిదికాదు."

"యెవరికి?" తీవ్రంగా అడిగింది రజని.

"బస్‌స్టాండు అన్న జ్ఞానమైనా లేకుండా ఏమిటా అరుపులు?" రావు తీవ్రస్వరము విని అదిరిపోయింది. గోపాల్ మెల్లగా తప్పుకున్నాడు. బస్సువస్తూనే వచ్చింది. బస్సులో యెక్కారు. రావు ముఖం తిప్పుకుని ఒకవైపు కూర్చున్నాడు. బస్సులో అభాసుయెందుకని ఊరుకుంది.

ఇల్లుచేరాక, అత్తమామలు అడిగిన ప్రశ్నలకు క్లుప్తంగా జవాబు ఇచ్చి తలనొప్పిసాకుతో గదిలో దూరాడు.

"అదేం తల్లీ! అలా ఉన్నావు?" తల్లిప్రశ్నకు రజని ఏమనిచెబుతుంది. ఆమెకు గదిలోకివెళ్ళి అతన్ని ప్రసన్నం చేసుకోవాలి. లేకపోతే ఒకటికి రెండో తిప్పు తోడవుతుంది. ఇటు చాలానాళ్ళకు కన్పించిన తల్లి ఏమనుకుంటుందోనని భయం. "వివాహ జీవితము సమస్యల తోరణం అని తెలిస్తే దాని జోలికే వెళ్లే దాన్ని కాదు." అని విసుక్కుంది. ఆవలించటము మొదలు పెట్టింది.

"పడుకో పో. ఒట్టిమనిషివికూడా కాదాయె." ధనమ్మ

అన్నది. బ్రతుకుజీవుడా అని గదిలోకివచ్చి గడియపెట్టింది. అప్పటికే మొగధీరుడు యుద్ధానికి సిద్ధంగా కూర్చున్నాడు.

"ఏం అప్పుడేవచ్చావు? మీనాన్న స్నేహితులు యెవరూ రాలా?" వెటకారంగా అడిగాడు.

"అంతలా విసుక్కుంటారేం? నేను ఏంచేశానని?"

"తిన్నగా అడుగుతున్నావా? బస్సుస్టాండు అయింది కాని లేకపోతే నాచేతిలో చచ్చేదానివి" అన్నాడు.

"అత నలా మాట్లాడటం బాపుందా?"

"ఈ ప్రపంచములో అసభ్యంగా మాట్లాడినవా రందరితో పోట్లాడుతావా? అయినా శివరామ్ చెల్లెలు ఏమైతే నీకెందుకు?"

"సాటి స్త్రీకనక. అదికాక రత్న ఆడబడుచు."

"ఇంకా నయము, స్నేహితురాలన్నావుకాదు. మూర్ఖులను, నైతికవిలువలు లేనివారిని సపోర్టు చేసేవారంతా ఆ జాతికి చెందినవారేనని అర్థం. తెల్సిందా?"

"మీరు చదువుకున్నారు. అంత సంకుచితంగా యెలా ఆలోచిస్తారు?"

"ఏమన్నావ్! డర్టీ రాస్కెల్ .... నేను సంకుచితుడినా!" ఆమెచెంప చెళ్ళుమంది. రజని కిక్కురుమనలేదు. చెంప తడుముకుంది.

"వెళ్ళు. యెక్కడయినాచావు. నాకు ఇలా నోరు పారేసుకునేవారంటే పరమ అసహ్యము."

"మీపాదాలు పట్టుకుంటాను. కాస్త నెమ్మదిగా మాట్లాడండి." చేతులు జోడించింది. అతను అర్ధగంటవరకు ఏవేవో తిట్లుతిడుతూనేవున్నాడు. రజని ఆలోచిస్తూవుంది. స్త్రీ జీవితము యెంత సున్నితమైనది. ఏదేశములోనైనా స్త్రీని ఆటవస్తువుగానే చూస్తున్నారు. విడాకులవల్ల స్త్రీకి సుఖం ఉందా? లేదు. 'అన్నాకెరినినా' చదివింది యెన్నో జీవిత చరిత్రలు చదివింది. ఏదీ స్త్రీసమస్యకు పరిష్కారం చూపలేదు. తను పిరికిది. రావుతో విడిపోయి బ్రతికేధైర్యం లేదు. ఆర్థికంగా కాదు. మనోనిబ్బరంలేదు. తెల్లవార్లు ఆలోచిస్తూనేవుంది. బంగారు బాల్యము. కలల్లో గడిచిన కన్యాజీవితము కళ్ళముందు మెరుపులా మెరిసి మాయము అయ్యాయి. మొగాడితో మాట్లాడిన స్త్రీలను నిర్దాక్షిణ్యంగా నిందించేది. అదే తనకు అనుభవమైతే యెంత చేదుగావుంది. హే భగవాన్! నాకిచ్చిన ఆడజన్మ చాలు. నాద్వారా మరో అభాగ్యురాలిని ఈ ప్రపంచములో పడవేయకు" అని చేతులుజోడించింది. తన జీవితవిధానము మార్చుకోవాలని నిర్ణయానికి వచ్చింది. గడియారమువంక చూచింది. అయిదు. నెమ్మదిగా లేచి భర్తదగ్గరకు వెళ్ళింది. అతను గాఢనిద్రలో ఉన్నాడు. ఒక నిట్టూర్పు విడిచింది. తట్టి లేపింది.

"ఏం?" అన్నాడు. నిదురమత్తులో రాత్రి జరిగిపోయింది మరిచినట్టున్నాడు.

"ఇక నుండి యెప్పుడూ మీకు బాధకల్గించేలా మాట్లాడను; క్షమించండి."

"పరవాలేదులే." నెమ్మదిగా ఆమె వెన్ను నిమిరాడు.

మర్నాడు తెలిసిన మొగవారొచ్చినా గదిలోంచి

బయటికి రాలేదు. దూరపుబంధువుల అబ్బాయి 'అక్కా, అక్కా' అంటు తిరిగేవాడు. అతనొచ్చినా బయటకు రాలేదు.

"వాడు నీతో మాట్లాడాలని నిల్చున్నాడే." ధనమ్మ పిలిచింది.

"వాడికి నాతో యేంమాటలు? వెళ్ళమను. నిద్రొస్తుంది." గోడవైపుతిరిగి పడుకుంది. తల్లి వెళ్ళిపోయింది.

"పెద్ద ఆఫీసరుభార్య అయితే యింకెంత గీరపోయేదో...." వెటకారంగా అతను అనటం విన్పించింది.

"ఛ. ఊర్కో. గీర, గర్వం యెందుకుంటాయిరా. మొదటసారి గర్భవతిగా ఉన్నప్పుడు ఒకొక్కరికి ఒక్కో బలహీనత పట్టుకుంటుందిరా."

"అయితే త్వరలో మేనల్లుడో, మేనకోడలో వస్తుందన్నమాట." నవ్వి అతను వెళ్ళిపోయాడు. రావులో ఇంకో బలహీనత చూచింది. ఇంకొకరి సమక్షంలో తననే పొగడాలనుకుంటాడు. "భర్త గుణగణాలు భార్య, పిల్లల గుణగణాలు తల్లిదండ్రులు పొగడాలి. నల్గురికి యెలా తెలుస్తుంది" అంటాడు. అదికూడా నేర్చుకుంది. 'తందాన' అంటే 'తాన' అనటం.

చక్రపాణి అంతస్తు పెరిగిపోయింది. ఈసారి హైద్రాబాదుకు వచ్చి రాయల్ హోటల్లో బసచేశాడు.

# 11

"చూడు సాధనా! నేనిలా కష్టపడుతూంది నా వక్కడి కోసమా! మనిద్దరికోసం. నీ సుఖంకోసము. జాగ్రత్తగా విను. శివరామ్ మరో అరగంటలో నాకోసం వస్తాడు. మృదువుగా; తీయగా మాట్లాడు. బొల్లారం దగ్గర పొలముఅమ్ముతున్నారట. మేం కొంటామను. భావగారేకదా.... ఈ ధర కివ్వండి....అని చెప్పేయి. ఆ పొలము శివరాం వాటాలోనిది. అతను కాదనటానికి వీల్లేదు. ఆ పొలం కొరికిందా! సంవత్సరానికి పదిహేను వేలవరకూ లాభం వుంటుందసుమా."

"లక్ష రూపాయలు అనేవారు....మన కందుబాటులో ఉందా?"

"ఓ....మైడియర్! అందుబాటులో ఉంటే నీసహాయం యెందుకు? లక్ష అంటాడు. లక్షన్నర అంటాడు. అతనికేం తేరగావచ్చిన డబ్బు లనుకుంటాడు. నువ్వు మాటలలోకి దింపి, పాతిక ముప్పైకి బేరం సెటిల్ చెయ్యి. కొంత భూవసతి, హైద్రాబాద్ లో మంచిబంగళా, కారు, నీకు అందరూ అసూయపడేటన్ని నగ లుండాలని నా కోర్కె."

"చాలా! మరింకేం లేవూ?"

"యెందుకు లేవూ! ఇవన్నీ తీరితే ప్రపంచయాత్ర చేసుకోవాలనివుంది. వాదనంత యెందుకు సాధనా! ప్రపంచములో డబ్బుతోనే గౌరవము పెరుగుతుంది. గాడిద గుర్రం అవుతుంది.